




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 21 | సంచిక : 357 వెల : 4 బుధవారం 04 డిసెంబర్ 2024 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


# ఎన్‌కౌంటర్ పరిణామాలు, పంచనామాపై సమగ్ర రిపోర్ట్ ఇవ్వండి



◆తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం ◆ ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ

**హైదరాబాద్,డిసెంబర్3 :** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఏటూరునా గారం ఎన్‌కౌంటర్ వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు నక్సల్స్ మరణించిన విషయం తెలిసిందే. అయితే తన భర్త మల్లయ్య మృతదేహానికి పంచనామా సరిగా జరగలేదని, డెడ్‌బాడీపై కాలిన గాయాలు ఉన్నాయంటూ కే.ఐలమ్మ దాఖలు

మిగతా 2లో...

## నేర నియంత్రణ చట్టాలు
# బలమైన ముందడుగు

◆ బ్రిటిష్ భావజాలం నుంచి మనం బయటపడాలి
◆ భారతీయులను లొంగదీసుకునేందుకు ఆనాటి చట్టాలు
◆ చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ




**చండీఘడ్,డిసెంబర్3:** రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. బ్రిటిష్ వలస విధానం నుంచి మనం బయటపడాల్సి ఉందన్నారు. చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్య్రం వచ్చిన 70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాగ్రత్తగా అధ్యయం చేసి వీటిని రూపొందించారన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఆంగ్లేయులు వెళ్లిపోయాక వారి చట్టాల నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. అసలు భారత్‌పై పట్టుబిగించేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడి వారు ఆ చట్టాలను చేశారు. కానీ, స్వాతంత్య్రం వచ్చాక కూడా దురదృష్టవశాత్తు ఆ పాత చట్టాల చుట్టూ పాలకులు తిరిగారు. కానీ, ఇప్పుడు దేశం ఆ వలసపాలకుల మనస్తత్వం నుంచి బయటపడింది' అని పేర్కొన్నారు. 'చండీగఢ్‌కు వస్తే.. నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ఉంటుంది. ఈ నగరం శక్తిస్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడింది. ఆమె సత్యం, న్యాయాన్ని

మిగతా 2లో...

## బీఆర్ఎస్ గురుకుల బాటలో తీవ్ర ఉద్రిక్తత

### ఏనుగుల రాకేష్‌రెడ్డి సహా 50మంది అరెస్టు

**హైదరాబాద్,డిసెంబర్3 :** బీఆర్ఎస్ చేపట్టిన గురుకుల బాట కార్యక్రమం వరంగల్‌లో ఉద్రిక్తతకు దారి తీసింది. హాస్టళ్లలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకునేందుకు బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి, ఆయన అనుచరులు దాదాపు 50 మంది హనుమకొండ జిల్లా పరిధి మడికొండలోని గురుకులానికి వెళ్లారు. హాస్టల్ లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదంటూ స్థానిక పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. మడికొండ సీఐ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డిని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నం చేశారు. దీంతో గులాబీ పార్టీ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేయగా, ఇరువర్గాల మధ్య కొద్దిసేపు మాటల యుద్ధం నడించింది. అప్పటికే పోలీసులు బలగాలు అక్కడ మోహరించడం, బీఆర్ఎస్ నేతలకు, వారికి మధ్య తోపులాట జరగడంతో కొద్దిసేపు అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పరిస్థితి చేయి దాటే అవకాశం ఉంటడంతో రాకేష్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన దాదాపు 50 మంది కార్యకర్తలను మడికొండ పోలీసులు

మిగతా 2లో...




## కొత్తగా మూడు చట్టాలను జాతికి అంకితం చేసి ప్రధాని మోదీ

**చండీఘడ్,డిసెంబర్ 3 :** నూతనంగా తీసుకువచ్చిన మూడు నేర చట్టాలను ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. మంగళవారం చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియమ్ చట్టాలను జూలై ఒకటో తేదీ నుంచి అమలు చేస్తున్న విషయం తెలిసిందే. బ్రిటీష్ కాలం నాటి ఇండియన్ పీనల్ కోడ్, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ అండ్ ద ఇండియన్ ఎవిడెన్స్ యాక్టు చట్టాలను ఇటీవల కేంద్ర సర్కారు రద్దు చేసింది. కొత్త మూడు న్యాయ చట్టాలను వంద శాతం అమలు చేసిన నగరంగా చండీఘడ్ నిలిచింది. ఈ నేపథ్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ విలు వలు, ప్రాముఖ్యతకు లోటు రాకుండా భారతీయ న్యాయ సంహిత రూపొందించినట్లు ప్రధాని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆశయాల దిశగా అడుగులు వేసేందుకు కొత్త క్రిమినల్ చట్టాలను ఉపయోగపడుతాయన్నారు. కొత్త చట్టాలతో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందన్నారు.

డిజిటల్ ఆధారాలు, టెక్నాలజీ ఏకీకరణతో.. ఉగ్రవాదంపై పోరాడేందుకు సులువు అవుతుందని, ఉగ్రవాదులు ఉగ్ర సంస్థలు తప్పించుకోలేని రీతిలో కొత్త చట్టాలు పకడ్బందీగా ఉన్నట్లు ప్రధాని తెలిపారు. గతంలో ఉన్న క్రిమినల్ చట్టాలు భారతీయుల్ని శిక్షిం చాలన్న ఉద్దేశంతో ఉన్నాయని, వాళ్లను బానిసలుగా చూసే విధంగా చట్టాలను ఉన్నట్లు చెప్పారు. బానిసల కోసం చట్టాలను మనం ఎందుకు అమలు చేయాలని ప్రధాని ప్రశ్నించారు.

మిగతా 2లో...

## హైదరాబాద్ గ్లోబల్ సిటీగా
# మారుస్తాం

◆ హైదరాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా
◆ రైజింగ్ ఉత్సవాలలో సీఎం రేవంత్ రెడ్డి
◆ హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో రైజింగ్ ఉత్సవాల నిర్వహణ




**హైదరాబాద్,డిసెంబర్3 :** హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ




రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద గల హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హైదరాబాద్ రైజింగ్ ఉత్సవాలను మంగళ వారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రైజింగ్ ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా మూసీ సుందరీ కరణ పేరుతో నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి విషయంలో తాము వెనుకడుగు వేయబోమన్నారు. హైదరాబాద్ నగరం అంటేనే దేశంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు గల నగరంగా పేరుగాంచిందన్నారు. ఈ నగరం ఎందరో యువకులకు ఉపాధినిస్తుందని, ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు ఎందరో నాయకులు,

మిగతా 2లో...

### లక్ష కేసులు పెట్టినా సరే
## ప్రజా కోర్టులో నీకు శిక్ష తప్పదు : హరీశ్‌రావు



**హైదరాబాద్, డిసెంబర్ 3 :** సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్వస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీ మీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావని మండిపడ్డారు.

మిగతా 2లో...

## ఢిల్లీకి రావాలంటేనే విసుగు కలుగుతోంది!

◆ కాలుష్యం కారణంగా ఇన్‌ఫెక్షన్ సోకుతుంది
◆ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,డిసెంబర్3:** దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్య స్థాయి తీవ్రంగా పెరుగుతుండటంతో ఇక్కడకు రావాలంటేనే విసుగు కలుగుతోందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. తనకు ఢిల్లీలో నివసించడం ఏమాత్రం ఇష్టం ఉండదన్నారు. కాలుష్యం కారణంగా ఇన్‌ఫెక్షన్ సోకుతుండటంతో

మిగతా 2లో...

### పంచాయతీరాజ్ చట్టసవరణపై
## ప్రభుత్వం కసరత్తు

◆ రిజర్వేషన్ల కాలపరిమితిలో మార్పుకు సన్నద్ధం
◆ కలెక్టర్, ఉప సర్పంచ్ అధికారాలకు కోతవిధించే అవకాశం
◆త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నగరా




**హైదరాబాద్,డిసెంబర్3 :** తెలంగాణలో త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నగరా మోగనుంది. అయితే అది బీసీ కులగణన తర్వాతే. అందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో 12,992 పంచాయతీలు ఉన్నాయి. సర్పంచ్ కాల పరిమితి ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ పాలనలో పంచాయతీలు నడుస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంచుతామని కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల హామీ ఇవ్వడంతో అందుకు తగ్గట్టుగా ఇప్పుడు బీసీ కుల గణన జరుగుతోంది. ఈ సర్వే తర్వాత బీసీ జనాభా దామాష పద్దతిన పంచాయతీలు బీసీలకు రిజర్వే చేయనున్నారు. అయితే ఇందు కోసం పంచాయతీ రాజ్ బిల్లులో మార్పులు చేయాల్సి ఉంది. అందుకు తగ్గట్టుగా వచ్చే శాసనసభ సమావేశాల్లో పంచాయతీ రాజ్ బిల్లులో సవరణలు చేయనున్నారు. కేవలం బీసీ రిజర్వేషన్ల కోసమే కాకుండా మరి కొన్ని మార్పులు ఉండే అవకాశం ఉందని పంచాయతీ రాజ శాఖ అధికారులు చెబుతున్నారు.

మిగతా 2లో...

### భవనాల లే ఔట్ల
## అనుమతులు మరింత సరళం

◆ బిల్డ్ నౌ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం
◆ రియల్ రంగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానం
◆ నిబంధనలు సరళతరం చేయాలన్న లక్ష్యం
◆ ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



2లో

### ఈనెల 5న ఇందిరమ్మ
## ఇళ్ల పంపిణీ

◆ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం
◆ రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్ల మంజూరు
◆ ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్ల కేటాయింపు
◆ ఈనెల 6నుంచి గ్రామాల్లో అధికారులు పర్యటన
◆ లబ్ధిదారులను గుర్తించనున్న అధికారులు
◆ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన



2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

(మొదటి పేజీ తరువాయి)

# హైదరాబాద్ గ్లోబల్ సిటీగా

ఐటీ కంపెనీలను హైదరాబాద్ కు తీసుకువచ్చి నగరం అభివృద్ధికి దోహద పడ్డారన్నారు. పిజెఆర్ వల్లే గోదావరి జలాలు నగరానికి వచ్చాయని తెలిపారు. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలకు పోటీనిచ్చే సత్తా ఉన్న నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సీఎం తెలిపారు. ఎన్నో కంపెనీలు ఇక్కడ ఉన్నాయని, ప్రభుత్వానికి 65 శాతం ఆదాయం ఇక్కడి నుండే వస్తుందన్నారు. తెలంగాణ మణిహారంగా రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం సాగిస్తున్నామని, 7 వేల కోట్లతో హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి హోదాలో గల సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి, కేంద్రంతో మాట్లాడి ఒక్క రూ.10 వేల కోట్లు తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళన పేరిట తాము నిర్వాసితులకు అండగా నిలబడుతుంటే, అక్కడికి వెళ్లి నిద్రలు చేయడం మాని కేంద్రం నుండి నిధులు తీసుకురావాల్సిన భాధ్యత కిషన్ రెడ్డిపై ఉందన్నారు.

# లక్ష కేసులు పెట్టినా సరే

నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడమని విమర్శిం చారు. రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేసినవు అని అన్నందుకు యాదగిరి గుట్ట పోలీసు స్టేషన్‌లో తనపై తప్పుడు కేసు పెట్టించాడని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఇచ్చిన హామీలను ఎగవేస్తున్న నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డి అని అన్నందుకు బేగం బజార్ పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించినవని అన్నారు. సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టుకు సైబర్ క్రైం పోలీసు స్టేషన్ లో నా మీద సంబంధం లేని కేసు పెట్టించినవని విమర్శించారు. పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే కోడిగుడ్డుమీద ఈకలు పీకి, తలాతోక లేని కేసొకటి మానకొండూరులో అక్రమ కేసు పెట్టించినవని అన్నారు. నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని తెలిపారు.నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగనని తెలిపారు.

# ఢిల్లీకి రావాలంటేనే విసుగు కలుగుతోంది!

తనకు ఢిల్లీకి రావాలనిపించడం లేదన్నారు. ఢిల్లీలో కాలుష్యం బాగా ఉందన్నారు.తాను ఢిల్లీకి వచ్చే ప్రతిసారీ కాలుష్యం భయంతో వెళ్లాలా? వద్దా? అని ఆలోచిస్తుంటానన్నారు. శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడమే కాలుష్య నివారణకు ఉత్తమ మార్గమన్నారు. మన దేశం ప్రస్తుతం రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటోందన్నారు. లక్షల కోట్ల విలువైన దిగుమతుల నేపథ్యంలో ఈ ప్రభావం మన ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, జీవావరణంపై పడుతోందన్నారు. ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహించడం ద్వారా శిలాజ ఇంధనాల దిగుమతులను తగ్గించుకోవచ్చని వ్యాఖ్యానించారు.

# నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు

నిలబెట్టారు. ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి. వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం. ప్రజల కోసం మన రాజ్యంగా ఏమి ఆదర్శాలను ఊహించుకున్నామో వాటిని పూర్తి చేయడానికి ఇవొక కీలక ప్రయత్నం. ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను. ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నానని అన్నారు. దేశంలోని సరికొత్త న్యాయసంహిత చట్టాలు సమగ్రమైనవి.

# ఈనెల 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం - రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్ల మంజూరు**

**ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్ల కేటాయింపు**

**ఈనెల 6నుంచి గ్రామాల్లో అధికారులు పర్యటన - లబ్ధిదారులను గుర్తించనున్న అధికారులు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన**

**హైదరాబాద్,డిసెంబర్3:** తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం చుట్టబోతున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో మంగళవారం (డిసెంబర్ 03) వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్?తో కలిసి ఆయన విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా రూ.3 కోట్ల 62 లక్షల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 6వ తేదీ నుంచి గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, లబ్ధిదారులను గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్?ఎస్? ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుంపటిగా మార్చిందని మండిపడ్డారు. ప్రతి నెల రూ.6 వేల 500 వందల కోట్లు అసలు, వడ్డీ కలిపి చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.రేషన్? కార్డు లేని వారికి ప్రభుత్వం ఇటీవల గుడ్? న్యూస్? చెప్పింది. రేషన్ ?కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్? కార్యాలయంలో గత నెలల జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్? శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. కాగా గతంలో రేషన్ ?కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్? కార్యాలయంలో సోమవారం జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్? శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మొదటి విడతలో పేదలు, నిరుపేదల విభాగాలుగా పరిశీలించి ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించామని తెలిపారు. రెండో విడత నుంచి మాత్రం రేషన్?కార్డే ప్రామాణికంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. త్వరలోనే రేషన్?కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో వృద్ధాప్య, దివ్యాంగులు, వితంతువులు తదితర పింఛనుకు అర్హులను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు. అర్హులైన వారు ఎంతమంది ఉన్నా పింఛను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అదే సమయంలో అనర్హులైన వారికి ఒక్కరికి పింఛన్ ఇచ్చినా ఇబ్బంది పడాల్సి వస్తుందని మంత్రి హెచ్చరించారు. ఈ క్రమంలోనే రేషన్? కార్డు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. రెండో విడత నుంచి ఆ అవకాశం ఉండదన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# పంచాయతీరాజ్ చట్టసవరణపై

బీఆర్ఎస్ సర్కార్ హాయంలో అంటే 2018లో పంచాయతీ రాజ్ బిల్లు తీసుకువచ్చింది. అందులో పదేళ్ల కోమారు అంటే రెండు టర్మ్‌ల తర్వాతే రిజర్వేషన్ల మార్పుపై నిర్ణయం తీసుకునేలా చట్టంలో పేర్కొంది. అంతకు మునుపు ప్రతీ ఐదేళ్లకు రిజర్వేషన్లు మార్పు ఉండేది. కాని కేసీఆర్ హాయంలో దాన్ని పదేళ్లకు చేసింది. ప్రతీ ఐదేళ్లకు రిజర్వేషన్ల మార్పు వల్ల ఎన్నికలు ఆలస్యం అవుతున్నాయని, అభివృద్ధి కుంటుపడుతుందని అప్పటి ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ సర్కార్ దీన్ని ఐదేళ్లకు కుదించేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు బిల్లులో మార్పులు తెచ్చేందుకు పంచాయతీ రాజ్ శాఖ సిద్ధమవుతోంది. ప్రస్తుత పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచ్‌లను సస్పెండ్ చేసే అధికారం కలెక్టర్లకు ఉంది. అయితే సర్పంచ్‌లు ప్రజల చేత ఎన్నుకోబడిన వారు. వారిని తొలగించే అధికారం కలెక్టర్లకు కట్టబెట్టడంపై విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా సర్పంచ్‌లు దీన్ని వ్యతిరేకించారు. ప్రజా ప్రతినిధులు ఈ అధికారాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు రేవంత్ సర్కార్ సానుకూలంగా స్పందించింది. వచ్చే బిల్లులో ఈ మేరకు కలెక్టర్ అధికారాలకు కోత పడనుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉప సర్పంచ్‌లకు చెక్ పవర్ కట్టబెట్టింది. దీంతో పంచాయతీలో సర్పంచ్ ఏ పని చేయాలన్నా ఉప సర్పంచి సంతకం పెడితేనే నిధులు విడుదల అయ్యే పరిస్థితి. దీంతో చాలా పంచాయతీల్లో సర్పంచ్ ఓ పార్టీ వ్యక్తి అయితే, ఉప సర్పంచ్ మరో పార్టీ వ్యక్తి ఎన్నికవడం జరిగింది. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ ఆ పంచాయతీ అభివృద్ధి కుంటుపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే అప్పటి ప్రభుత్వం ఉపసర్పంచ్‌కు చెక్ పవర్ ఇవ్వడం ద్వారా సర్పంచ్ అవినీతికి పాల్పడకుండా ఉంటారన్న ఉద్దేశాన్ని వెలిబుచ్చింది. అయితే దీనిపై సర్పంచ్లు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. సర్పంచ్‌తో సమానంగా ఉప సర్పంచ్‌కు చెక్ పవర్ ఇస్తే తమ పదవికి విలువ ఏంటని పార్టీ వేదికలపైన ప్రశ్నించిన సందర్భాలున్నాయి. వచ్చే బిల్లులో ఉప సర్పంచ్లకు చెక్ పవర్ రద్దు చేసే దిశగా పంచాయతీ రాజ్ బిల్లులో మార్పులున్నాయి. ఉప సర్పంచ్‌కు బదులు పంచాయతీ కార్యదర్శికి ఆ అధికారం ఇచ్చే అవకాశం ఉంది.పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండాలి. ఇద్దరు కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉంటే వారు పోటీకి అనర్హులు. అయితే మున్సిపల్ చట్టం ప్రకారం మున్సిపాలిటీల్లో కార్పోరేటర్లకు, మున్సిపల్ ఛైర్మన్లకు ఇలాంటి నిబంధన లేదు. అదే రీతిలో కార్పోరేషన్లలో కార్పోరేటర్లకు, మేయర్ ఎన్నికకు ఈ నిబంధన లేదు. కేవలం పంచాయతీ రాజ్ చట్టంలోనే పేర్కొనడంపై విమర్శలు వచ్చాయి. దీన్ని మార్చాలన్న డిమాండ్ ఉంది. ఈ దఫా అసెంబ్లీసమావేశాల్లో ఈ దిశగా మార్పు ఉండే అవకాశం ఉంది. సర్పంచ్‌లకు ముగ్గురు పిల్లలు ఉంటే పోటీ చేయరాదన్న నిబంధన తొలగించి పోటీకి వెసులుబాటు కల్పించవచ్చు.ప్రతీ మండలంలో జనాభాను బట్టి ఎంపీటీసీ స్థానాలు ఉంటాయి. ప్రతీ ఐదు వేలమందికి ఓ ఎంపీటీసీ ఉండే అవకాశం ఉంది. అయితే మారిన జనాభా నిష్పత్తిని బట్టి ఎంపీటీసీల సంఖ్య పెరగలేదు. తెలంగాణలో అత్యధిక సంఖ్యలో ఉన్న మండలాలు ఉన్నాయి. ఐదు కన్నా తక్కువ మంది ఎంపీటీసీలున్న మండలాలు ఉన్నాయి. అత్యధికంగా ముత్యంపేట (22 ఎంపీటీసీలు), పెద్దపల్లి (21 ఎంపీటీసీలు) నాగర్ కర్నూల్ (20 ఎంపీటీసీలు), భద్రాచలం (20 ఎంపీటీసీలు) ఉన్నారు. అతి తక్కువగా నాగంగాపురం (4 ఎంపీటీసీలు) వంగర (4 ఎంపీటీసీలు), పస్రి (5 ఎంపీటీసీలు), తాడేపల్లి (5 ఎంపీటీసీలు),అదిలాబాద్ (5 ఎంపీటీసీలు) పాద్మానగర్ (5 ఎంపీటీసీలు) ఉన్నారు. అయితే ప్రతీ మండలానికి కనీసం ఐదుగురు ఎంపీటీసీలు ఉండేలా పంచాయత్ రాజ్ చట్టంలో మార్పులు తీసుకురానున్నారు.

# ఎన్‌కౌంటర్ పరిణామాలు,

చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. పిటిషనర్, ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి ఆదేశాలు వచ్చే వరకు మల్లయ్య మృతదేహాన్ని భద్రపరచాలని పోలీసులను ఆదేశించింది. ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన పరిణామాలు, పంచనామాపై సమగ్ర నివేదిక సమర్పించాలన్న న్యాయస్థానం ఆదేశించింది. మిగతా మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించాలని హైకోర్టు స్పష్టం చేసింది. అయితే మావోయిస్టుల మృతదేహాలను భద్రపరిస్తే శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని ప్రభుత్వ తరపు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. మృతదేహాలకు నిబంధనల ప్రకారమే పోస్టుమార్టం నిర్వహించామన్నారు. జాతీయ మానవ హక్కుల కమిషన్, హైకోర్టు ఆదేశాల అనుసారమే పంచనామా ప్రక్రియ పూర్తి చేశామని, 8 మంది వైద్య నిపుణులతో ఈ ప్రక్రియ పూర్తి చేశామని హైకోర్టుకు గవర్నమెంట్ ప్లీడర్ తెలిపారు. దీంతో పోస్టుమార్గం సమగ్ర నివేదికను సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేస్తున్నట్టు పేర్కొంది.కాగా ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలకు సోమవారమే పోస్టుమార్టం జరిగింది. వరంగల్ కాకతీయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ విభాగాధిపతి ప్రొఫెసర్ సీహెచ్.లక్ష్మణ్‌రావు, ప్రొఫెసర్ ఖాజామొయినుద్దీన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సురేందర్, నవీన్, పీజీ వైద్యులు మాధురి, మౌనిక, జితేందర్, నవీన్, జూనియర్ వైద్యులు ప్రియాంక, ఫరేఖ, లావణ్య, తరుణ్, ప్రశాంత్ కలిసి శవపంచనామా నిర్వహించారు. ఏటూరునాగారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.సురేష్ కుమార్ కూడా అక్కడే ఉన్నారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు పోస్టుమార్టం జరిగింది. కాగా మావోయిస్టులపై విష ప్రయోగం జరిగిందని పౌరహక్కుల సంఘం ఆరోపణ చేస్తోంది.ం

# బీఆర్ఎస్ గురుకుల బాటలో తీవ్ర ఉద్రిక్తత

అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. దాదాపు గంట పాటు అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడగా.. అరెస్ట్ అయిన బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వం, పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకులాలు బాగయ్యేంత వరకూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంబడిస్తూనే ఉంటామని.. బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి స్పష్టం చేశారు. మడికొండ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించిన నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అరకొర వసతులతో నిర్వహిస్తున్న గురుకులాల్లోని సమస్యలను తెలుసుకునేందుకు 'గురుకుల బాట' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వివరించారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు వచ్చిన తమను పోలీసులు అడ్డుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తామేమీ సంఘ విద్రోహ శక్తులం కాదన్నారు. అరకొర వసతులతో అవస్థలు పడుతున్న విద్యార్థులకు సహాయం చేయడానికే వచ్చామని, అంతే తప్ప రాజకీయాలు చేయడానికి రాలేదని రాకేష్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కూడా పాఠశాలల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని, ఎన్నడూ ఇంత నిర్బంధం చూడలేదన్నారు.దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా గడిచిన పది నెలల కాలంలోనే మొత్తంగా 49 మంది విద్యార్థులు మరణించారని.. రాకేష్ రెడ్డి ఆరోపించారు.

# భవనాల లే ఔట్ల అనుమతులు మరింత సరళం

- **బిల్డ్ నౌ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం**
- **రియల్ రంగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానం**
- **నిబంధనలు సరళతరం చేయాలన్న లక్ష్యం**
- **ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**



**హైదరాబాద్,డిసెంబర్3:** భవనాలు, లే అవుట్ల అనుమతులకు 'బిల్డ్ నౌ' పేరుతో కొత్త ఆన్‌లైన్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. 'బిల్డ్ నౌ' పేరుతో ఏర్పాటు చేసిన యాప్‌తో పాటు, విధానాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించారు. సచివాలయంలో బిల్డ్ నౌ అనే యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. పట్టణాభివృద్ధిలో గతంలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం మంది జనాభా పట్టణ, నగర ప్రాంతాల్లో ఉంటున్నందున ఈ శాఖ ప్రాధాన్యతపై దృష్టి పెట్టి.. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కోక్కటిగా నెరవేరుస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నాం. స్థిరాస్తి రంగంలో ఇప్పటికీ హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది. హైదరాబాద్ ప్రజలే గృహ రుణాలు అధికంగా తీసుకుంటున్నారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం నూతన సమగ్ర భవనాలు , లేఅవుట్ల ఆమోదానికి సంబంధించిన వ్యవస్థ బిల్డ్ నౌ అన్నారు. ఇది అత్యాధునిక ప్రజాపాలన దిశగా ఒక విప్లవాత్మక అడుగు. భారతదేశంలోనే వేగవంతమైన డ్రాయింగ్ స్క్రూట్నీ వ్యవస్థ ఇది నిదర్శనమని అన్నారు. ఈ నూతన వ్యవస్థ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. అనుమతులు, డ్రాయింగ్ స్క్రూట్నీ ప్రాసెసింగ్ సమయాన్ని వారాల నుంచి నిమిషాలకు తగ్గిస్తుంది. పనితీరులో ఇది ఒక బెంచ్ మార్క్ గా నిలుస్తుందని మంత్రి తెలిపారు. ఈ అత్యాధునిక వ్యవస్థ భవన నిబంధనలు , అనుమతులకు సంబంధించి ప్రజల అవసరాలను వేగంగా తీర్చడంతో పాటు విశ్వసనీయంగా , స్నేహపూర్వకంగా ఉంటుంది. ప్రజలు , నిర్మాణదారుల కోసం శక్తివంతమైన, అధునాతన వ్యవస్థగా అభివీర్ధించారు. బహుళ అంతస్తుల భవనాలను కూడా 5 నిమిషాల్లో ప్రాసెస్ చేయగల వేగంతమైన స్క్రూట్నీ ఇంటిన్ ఇది. ప్రజలు పలు విభాగాలకు వెళ్లడం , వివిధ పోర్టల్స్ మారే అవసరం లేకుండా అనుమతి ప్రక్రియ అంతా ఒకే చోట పూర్తి చేయగల ఏకీకృత సింగిల్ విండో ఇంటర్ పీస్ ఇదని మంత్రి వివరించారు. ప్రజలు తమ భవనాలను నిర్మాణానికి ముంది వాస్తవికంగా అగ్మెంటెడ్ రియాలిటీ 3డీ విజువలైజేషన్ ద్వారా చూడొచ్చు. భవన నిబంధనలపై తక్షణం, కచ్చితమైన మార్గదర్శకాలను ఈ ఏఐ ఆధారిత పవర్డ్ అసిస్టెంట్ అందిస్తుంది. ప్రతి దరఖాస్తును ధృవీకరించి ట్రాక్ చేసేందుకు నమ్మకాన్ని బ్లాక్ చైన్ టెక్నాలజీ అవాకశం కల్పిస్తుంది. డేటా ఆధారిత పాలనను చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి నివేదికను ప్రజల ముందు పెడుతున్నామన్నారు. రికార్డు స్థాయిలో పట్టణాభివృద్ధి జరిగిందని, హైదరాబాద్ పర్ క్యాపిటల ఇన్‌కమ్19.3 చొప్పున పెరుగుతుందన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ ఇప్పటికి మొదటి స్థానంలో ఉందని, ఉబటూ గత 15 సంవత్సరాలుగా తెలంగాణ వార్షిక అభివృద్ధి రేట్ పెరిగిందన్నారు. చాలా మంది కి ఉపాధి కల్పన.. ప్రతీ ఇంట్లో ఆదాయం పెరిగిందని, తమ మధ్య సిద్ధాంత పరంగా రాజకీయ విధానాలు వేరుగా ఉన్నప్పటికీ ప్రగతిశీల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. గృహ సముదాయాల అమ్మకాల్లో కూడా హైదరాబాద్ ముందంజలో ఉందని, హోమ్ లోన్స్ అంశంలో కూడా హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని, 45 వేల ఉద్యోగాలు ఐటీలో ఇచ్చాము. ప్రస్తుతం 9.7 లక్షల మంది ఐటి ఉద్యోగులు హైదరాబాద్ లో పని చేస్తున్నారన్నారు.అంతేకాకుండా..'అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐటి సెంటర్లు హైదరాబాద్ లో ఉన్నాయి. రాబోయే మూడేళ్ళ లో 34 మిలియన్ స్క్వార్ ఫీట్ నుంచి 37 మిలియన్ల స్కైర్ ఫీట్ ఆఫీస్ స్పెస్ కావాలని అడుగుతున్నారు. 1.37 వేల రెసిడెన్షియల్ యూనిట్లు కావాలని కోరుతున్నారు. 23 శాతం బిల్డింగ్ పర్మిషన్స్ అధికంగా ఇచ్చాము. హైదరాబాద్ నగరం ప్రపంచంలోని ఐదు నగరాల్లో ఒకటిగా నిలిచింది. హైదరాబాద్ మహా నగరాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉంది. సరళీకృత మార్పులు తేవాలని భావిస్తున్నాము. పౌర సేవలను సరళీకృతం చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు.

# ఇతిహాసపు చీకటి కోణాన్ని చెరిపేద్దాం

బాల్య వివాహాలు పాతకాలం నాటి మాట. కానీ ఆ అనాచారం నేటికీ కొనసాగుతోంది. స్త్రీ శక్తి ఏమిటో ప్రపంచానికి తెలిసిన ఈ రోజుల్లోనూ బాల్య వివాహాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఐదుగురు మహిళల్లో ఒకరికి 18 ఏళ్ల లోపే వివాహం జరుగుతున్నట్లు 'ది లాన్సెట్ జర్నల్' వెల్లడించింది. అంతేకాదు కోవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా చదువులు చతికిల బడ్డాయి. పేదరికం పెరిగిపోయింది. ఫలితంగా వచ్చే దశాబ్ద కాలంలో కోటి మంది బాలికలువివాహ చట్రంలో ఇరుక్కుపోనున్నారు. ఏటా 1.2 కోట్ల మంది బాల్యంలోనే వివాహ వ్యవస్థలోకి నెట్టబడతా రని లాన్సెట్ చెబుతోంది. బాల్య వివాహాలు ఆడపిల్లల ఆరోగ్యానికి, జీవితానికి ముప్పు. లేత శరీరాలు.. తెలియని వయసు, పరిపక్వతలేని మనసు, అమ్మపై ఆధారపడే వయస్సులో అమ్మగా మార డం ఆ చిన్నారి ఎదుగుదలకు ఆటంకం.ఃబాల్య వివాహాలు నిరోధించడానికి రాజారామ్ మోహన్‌రారు, కందుకూరి వీరేశలింగం వంటివారు కృషి చేసినా ఈ మూఢాచారం నేటికీ కొనసాగటం దురదృష్ట కరం. తల్లి గర్భం నుంచే సమాజంతో నిత్యం పోరాటం చేయాల్సిన పరిస్థితి బాలికలది. సాధ్య మైనంత త్వరగా ఆడపిల్లకు పెళ్లి చేసి వదిలించుకోవాలన్న పురుషాధిక్య భావజాలం ఆడపిల్ల అందమైన కలలను, భవితను, జీవితాన్ని చిదిమేస్తోంది. చదువు, ఆటపాటలతో ఎదగాల్సిన బాలి కలు చిన్న వయసులో పెళ్లి వల్ల శారీరకంగా, మానసికంగా బలహీనులవుతారు. శారీరక, మాన సిక పరిపక్వత లేని వయసులో గర్భం ధరించడం వల్ల మాతాశిశు మరణాలు పెరుగుతు న్నాయి. ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల చిన్నతనం నుంచే వారి హక్కులు ఉల్లంఘించబడుతూ, ఆర్థిక పరాధీనతను పెంచుతున్నాయి. 'బాల్య వివాహాలు బానిసత్వం యొక్క ఒక రూపం. దానిని రద్దు చేయాలి' అన్నారు నెల్సన్ మండేలా. బాల్య వివాహాలు సామాజిక దురాచారం. వీటిని అరికట్టడం వలన మాతా శిశు మరణాల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. దేశవ్యాప్తంగా బాల్య వివాహాలు అత్యధికంగా జరుగుతున్న ఏడు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. దేశంలో దాదాపు 300 జిల్లాల్లో జాతీయ సగటుతో పోలిస్తే బాల్య వివాహాల రేటు ఎక్కువగా వుందని తాజాగా ప్రభుత్వ నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత దేశంలో మొట్టమొదటిగా 1929లో బాల్య వివాహాలు నిషేధించబడ్డాయి. ఆ తర్వాత క్రమంగా పరిస్థితి మరింత మెరుగుపడుతూ వచ్చింది. అయినా నేటికీ బాల్య వివాహాలు జరుగుతూనే వున్నాయి. 8 ఏళ్లలోపు బాలికలు, 21 ఏళ్ల లోపు బాలురకు వివాహాలు చేస్తే, తల్లిదండ్రులతోపాటు వివాహం చేసిన వారికి కూడా రెండేళ్లపాటు జైలుశిక్ష విధిస్తారని చట్టం చెబుతోంది. బాలలకు చట్టంలో సమానత్వం వుందని, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా చైతన్యం రావాలని తాజాగా కేంద్ర ప్రభుత్వం 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' కార్యక్రమం చేపట్టింది. 2030 నాటికి బాల్య వివాహ రహిత భారతదేశమే లక్ష్యంగా ముందుకెళ్లాలని ప్రభుత్వం చెబుతోంది. మరోవైపున దేశవ్యాప్తంగా బాల్యవివాహాలు నిరాఘాటంగా జరుగుతున్నాయి.

మనిషి కథ ఆరంభమైన చోటనే అంతం కాకూడదు, అది సంతాపంగా మారకూడదు. ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు. బాల్య వివాహ వ్యవస్థను రూపుమాపేది, వారి జీవితాన్ని వెలుగు దివ్వెగా మార్చేది, పురుషాధిక్యతను ప్రశ్నించేది చదువు మాత్రమే. ఇది నిషిద్ధ స్వప్నం కాదు. ఈ పురుషాధిపత్య సంకెళ్లను ఛేదించి, తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకునే సాధికారయత్నం. ఇతిహాసపు చీకటి కోణాన్ని చెరిపేసి ఆడబిడ్డను బతకనివ్వాలి.. ఎదగనివ్వాలి..చదవనివ్వాలి? ఎగరనివ్వాలి.

## తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి కి నివాళులర్పించిన ప్రజాసంఘాల నాయకులు



**వికారాబాద్ డిసెంబర్ 4 :** పరిగి పట్టణంలో తెలంగాణ అమరుడు శ్రీకాంతా చారి 15వ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులతో నివాళులర్పించిన ప్రజా సంఘాల నాయకులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వారి ప్రాణాలను అర్పించి అమరవీరుల ఆశయ సాధనకు ప్రభుత్వాలు కృషి చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా టీజేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్,ప్రజాసంఘాలు ఉపాధ్యాయ సంఘం నాయకులు రవికుమార్, మహేంద్ర బహదూర్, రమేష్ యాదవ్, గోపాల్, లక్ష్మణ్, నరేందర్ రెడ్డి, వెంకటేష్, నవీన్ కుమార్, రాజశేఖర్, సన్నీ, గణేష్, నవీన్, జాన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించేందుకు వెళుతున్న - బిఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న - పోలీసులు



**వికారాబాద్ డిసెంబర్ 4 :** పరిగి రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి ఆదేశాల మేరకు పరిగి పట్టణంలోని మైనార్టీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలను సందర్శించేందుకు పరిగి బిఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కల్తీతో కూడిన భోజనాలు పెట్టడంతో విద్యార్థులు అనారోగ్యాలకు ప్రాణాలను

ఈ నేపథ్యంలోనే పాఠశాలలను పరిశీలించేందుకు వెళుతున్న వారిని అడ్డుకోవడానికి పోలీసులకు ఆదేశాలు జారీ చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ఓ పక్క కల్తీ భోజనం తిని విద్యార్థులు అస్వస్థత గురై ఆస్పత్రి పాలైతే అది బీఆర్ఎస్ కుట్ర అంటూ ముఖ్యమంత్రి అనడం విడ్డూరంగా ఉందన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో గురుకులాలు ఎలా ఉన్నాయి ఒక సంవత్సరం కూడా పూర్తికాని కాంగ్రెస్ పాలనలో ఎలా ధీనస్థితికి మారాయో యావత్ తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని. వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్,గురుకుల బాట జిల్లా ఇన్చార్జ్ బిఆర్ ఎస్ వి నాయకులు జంగయ్య,కౌన్సిలర్లు జాక్ రవికుమార్,తాహెర్ అలీ,మునీర్,లక్ష్మీదేవి పల్లి మాజీ సర్పంచ్ వెంకటేష్,రవి రెడ్డి హరి,పరిగి బిఆర్ ఎస్ వి నాయకులు సాయి తేజ,అరుణ్,పృథ్వీ రాజు కృష్ణ,ఆసీఫ్ దీపక్ అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**అనంతగిరి డిసెంబర్ 3:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా అనంతగిరి గొంద్రియల భవిత కేంద్రముల ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు తహసిల్దార్ హిమ బిందు చేతుల మీదుగా మంగళవారం బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుష్మ ఎంఈఓ శ్రీనివాసరావు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సలీమా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ ఐ ఈ ఆర్ పి లు మమత ఓంకార మ్మ సీఆర్పీలు వెంకటరమణ హైమావతి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖద పాఠశాలలో స్పెషల్ టీం....



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 03,** రాష్ట్రంలో కలకలం రేపుతున్న వార్త వివిధ సంక్షేమ శాఖలోని రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురై కొంత మంది అస్తవ్యస్తకు గురయ్యారు. మరి కొంతమంది విద్యార్థులు మృతి చెందారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలోని పాఠశాలలో సమస్యలకు కారణాలు ఏమిటి అని స్పెషల్ టిం ను నియమించడం జరిగింది. అందులో భాగంగా గిరిజన సంక్షేమ శాఖలో స్పెషల్ టీం రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి బృందం ను నియమించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐటీడీఏ భద్రాచలం పరిధిలోని అశ్వాపురం మండలం, గొందిగూడెం గ్రామం, ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాల గొందిగూడెంను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి బృందం. మరియు అదే పాఠశాల పే సెంటర్ పరిధిలోని జీపీఎస్ బి.ఎస్ గుంపు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర విద్యాశాఖ కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఐఏఎస్ గారితో పాటు ఐటీడీఏ డిడి(టిబ్ల్యూ) శ్రీమతి మణెమ్మ గారు. ఏటీడీఓ భద్రాచలం అశోక్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్. చందు గారు ఉన్నారు.

# చోరీ కేసులో ఇద్దరి అరెస్ట్

**- రూ. 3 లక్షలు నగదు, 48 గ్రాములు బంగార ఆభరణాలు స్వాధీనం - వివరాలు వెల్లడించిన రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్**





**ఆలమూరు :** మండలం చొప్పెల్ల గ్రామానికి చెందిన విశ్వనాధుల వీరభద్రరావు ఇంట్లో నవంబర్ 26వ తేదీన రూ. 3 లక్షల నగదు, 48 గ్రాముల బంగారు ఆభరణాలు (నెక్లెస్) గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించుకుని పోయారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆలమూరు ఎస్ఐ ఎం అశోక్ కేసు నమోదు చేశారు. ఈ కేసు పై ప్రత్యేక దృష్టి పెట్టిన రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ ప్రత్యేక పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.

ఈ కేసులో వీరభద్ర రావు సమీప బంధువులపై సీఐ విద్యాసాగర్ అనుమానం వ్యక్తం చేస్తూ వారిదైన శైలిలో దర్యాప్తు చెయ్యగా చొప్పెల్ల వద్ద అనుమానస్పదంగా తిరుగుచున్న కడియం మండలం రాజవోలు గ్రామానికి చెందిన తమ్మ వినోద్ కుమార్, అదే గ్రామానికి చెందిన ఏలూరు పవన్ కుమార్ లను నిలదీయడంతో ఈ నేరం తామే చేసినట్లు అంగీకరించగా వారిని అరెస్టు చేసి వారు దొంగలించిన రూ.3 లక్షల నగదు, 48 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీన పరుచుకున్నట్లు సిఐ విద్యాసాగర్ తెలిపారు.

అతి తక్కువ కాలంలో ఈ కేసును చేదించిన రావులపాలెం సిఐ విద్యాసాగర్, ఆలమూరు ఎస్ఐ ఎం అశోక్, ఇన్చార్జ్ ఎస్సై ఎస్ రాము, సిబ్బంది ఎస్ బ్లేస్సన్, పి గంగాధర్, బి నెహ్రూ, బి శ్రీనివాసు, సిహెచ్ దుర్గాప్రసాద్ లను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి కృష్ణారావు, కొత్తపేట డిఎస్పి వై గోవిందరావు అభినందించారు.

## ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేసి అడవి బిడ్డలకు విద్య అందించండి - ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల :** నంద్యాల జిల్లా నల్లమల అరణ్యంలోని శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాలలో ఉన్న చెంచు గూడెంలలో గిరిజన చిన్నారులకు ( అడవి బిడ్డలకు ) ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేసి వారి చదువులను ప్రోత్సహించాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జ్యూయల్ ఆరంను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. మంగళవారం ఢిల్లీలోని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి కార్యాలయంలో కేంద్ర గిరిజన శాఖ మంత్రిని నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాలలో "ఏకలవ్య పాఠశాల"లను ఏర్పాటు చేయాలని కోరుతూ ఆయనకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. "ఏకలవ్యా పాఠశాలలు గిరిజన ప్రాంతాల్లో ఉన్న పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రవేశపెట్టారని, గిరిజన బిడ్డల విద్య, జీవన నైపుణ్యాల అభివృద్ధిపై ఏకలవ్య పాఠశాలలు దృష్టి సారిస్తాయన్నారు.

# బృంగి ఇంటర్నేషనల్ స్కూల్ బస్సులో మంటలు.. తప్పిన ప్రమాదం

**కాలం చెల్లిన బస్సులతోనే తరచూ ప్రమాదాలు రవాణా శాఖ అధికారులు స్పందించి కాలం చెల్లిన స్కూల్ బస్సుల పై చర్యలు తీసుకోవాలి**













**వికారాబాద్ డిసెంబర్ 4 :** విద్యార్థులతో వెళుతున్న ప్రైవేట్ స్కూల్ బస్సులో మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన డ్రైవర్ స్థానికులు బస్సు డోరులో నుండి కిటికీల నుండి చిన్నారులను కిందికి దింపి ప్రమాదం నుండి తప్పించిన ఘటన వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో చోటు చేసుకుంది. పరిగి మండలం రుకుంపల్లి గేట్ సమీపంలో ఏర్పాటుచేసిన బృంగి ఇంటర్నేషనల్ పాఠశాలకు చెందిన ఫిట్నెస్ లేని బస్సు లో ఎల్ కె జి, యూకేజీ, ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్,లకు చెందిన సుమారు 50 మంది చిన్నారులను పాఠశాల నుండి వారి ఇళ్లకు చేర్చే సమయంలో సరిగ్గా కోర్టు సమీపంలోకి రాగానే ఒక్కసారిగా బస్సులో పెద్ద మొత్తాంగా మంటలతో కూడిన పొగ ఎగిసిపడడంతో అప్రమత్తమై డ్రైవరు బస్సు ఓ పక్కకు తీసుకొని ఆఫ్ చేయడంతో గమనించిన స్థానికులు బస్సు లోపలికి వెళ్లి కిటికీలో నుండి డోర్ లో నుండి చిన్నారులను బయటికి పంపించడంతో పెను ప్రమాదం తప్పింది.విద్యార్థులు బృంగి ఇంటర్నేషనల్ పాఠశాలలో చదువుతున్న వారిని గమ్యానికి చేర్చేందుకు మాత్రం మరొక పాఠశాలల బస్సులను వినియోగించుకోవడం ఏంటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**- బోరున విలపించిన - చిన్నారులు**

ఈ ఘటన చోటు చేసుకోవడంతో భయాందోళనకు గురైన చిన్నారి విద్యార్థులు బోరున విలపించారు. ఇది గమనించిన స్థానిక యువకులు విద్యార్థుల దగ్గర ఉన్న డైరీలో వారి తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు తీసుకొని వారికి సమాచారం ఇవ్వడంతో అందుబాటులో ఉన్న కొందరు తల్లిదండ్రులు వారి పిల్లలను తీసుకు వెళ్లడం జరిగింది. మరొక బస్సు రప్పించి మిగిలిన విద్యార్థులను వారి ఇంటికి చేర్చారు.

**- కాలం చెల్లిన బస్సులతో విద్యార్థులను గమ్యం చేర్చేది ఎలా**

సంబంధిత అధికారుల తనిఖీల లోపంతోనే ప్రైవేట్ స్కూల్ బస్సుల్లో తరచు ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి అంటున్న విద్యార్థిని తల్లిదండ్రులు స్థానిక ప్రజలు,పరిగి పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ విద్యార్థులను గమ్యానికి చేర్చేందుకు కండిషన్ ఉన్న బస్సులను మాత్రం ఏర్పాటు చేయడం లేదు పూర్తిగా కాలం చెల్లిన బస్సులతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. తనిఖీలు చేయవలసిన రవాణా శాఖ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రైవేట్ పాఠశాలల బస్సులో పై దృష్టి సారించి కాలం చెల్లిన బస్సులను సీజ్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థిని తల్లిదండ్రులు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకి బాటలు వెయ్యాలి...

**రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి రిటైర్డ్ ఐఏఎస్.**



**భద్రాద్రి కొత్తగూడెం: డిసెంబర్ 03,** ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలను సాధించే విధంగాబాటలు వెయ్యాలి అని అన్నారు. మంగళవారం రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి అశ్వాపురం మండలం గొందిగూడెం గిరిజన సంక్షేమ బాలురపాఠశాల, వసతి గృహం, మణుగూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల మరియు అశోక్ నగర్ ఎంపీపీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలు భాగంగా ఆయన పాఠశాలల్లో విద్యార్థులకు చేపట్టిన వసతి సదుపాయాలు, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, ల్యాబ్లు, వంటరాష్ట్రంలో శాలలు మరియు స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. గొందిగూడెం గ్రామంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో మరుగు దొడ్లలో ట్యాప్ లు లీకేజీను గుర్తించి రిపేరు చేయించాల్సిందిగా ఆదేశించారు. వంటశాలలో మధ్యాహ్న భోజన పథకం మరియు వసతి గృహంలో విద్యార్థులకు ఒకే చోట వేరువేరు పదార్థాలు వండటం గమనించిన ఆయన ఒకే చోట వేరు వేరు వడ్డించడం సరికాదని అందరికీ ఒకే రకమైన భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. వంటశాలలో యంత్ర పరికరాలు పనిచేయకపోవడం, కట్టెల పొయ్యి మీదవండటం ఆయన గుర్తించి వెంటనే వంట పరికరాలని రిపేరు చేయించాల్సిందిగా ఆదేశించారు. మణుగూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో వంటశాల మరియు తరగతి గదులను పరిశీలించి ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏ విధంగా బోధిస్తున్నారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎనిమిదో తరగతి తెలుగు మీడియం గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రంలో వివిధ పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్ జరిగి విద్యార్థులు అనారోగ్యం పాలు అవ్వడాన్ని తెలంగాణ విద్యా కమిషన్ సీరియస్ గా తీసుకుందని, అదేవిధంగా రాష్ట్రంలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచడం లో భాగంగానే రాష్ట్రంలో విద్యార్థులకు సమగ్ర విద్యను అందించుటకు గాను నూతన విద్యా విధానం అమలు చేయడానికి తీసుకోవలసిన చర్యల గురించి రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి అందరి అభిప్రాయాలు సేకరిస్తున్నామని, ఇది విద్యార్థుల భవిష్యత్తు కోసం ఏదో ఒక నిర్ణయం తీసుకోకుండా ప్రపంచవ్యాప్తంగా, ప్రవేట్ పాఠశాలల్లో, కార్పొరేట్ విద్యాసంస్థల అనుసరిస్తున్న విధానాన్ని పరిగణలోనికి తీసుకొని దీని ద్వారా రానున్న రోజుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వం యొక్కలక్ష్యం అని అన్నారు. ఈ తనిఖీలలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి దాసరి అనసూయ, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిరా, మహిళా శిశు సంక్షేమ అధికారి లెనినా, కేబీవీపీ అధికారిని అన్నామలై మరియు ఎంఈఓ స్వర్ణ జ్యోతి, హెడ్మాస్టర్ యన్. చందు, జి.నాగ శ్రీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఏక్‌నాథ్ షిండేకి డిప్యూటీ సీఎం పదవి.. డిసెంబర్ 5న ప్రమాణ స్వీకారం..!



**హైదరాబాద్ :**మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటు కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీసే ఖాయంగా తెలిసింది. ప్రస్తుతం ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్న ఏక్‌నాథ్ షిండే డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టబో తున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. డిసెంబర్ 5న ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని సదరు వర్గాలు స్పష్టం చేశాయి. అయితే, కేబినెట్ కూర్పు ఇంకా పూర్తి కాని కారణంగా.. ఆ రోజు సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంలు మాత్రమే ప్రమాణం చేస్తారని సదరు వర్గాలు తెలిపాయి. సీఎంగా ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌ల ప్రమాణ స్వీకారం ఉంటుందని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది. కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. కూటమిలోని బీజేపీకి 132 సీట్లు, షిండే సేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో అత్యధిక సీట్లు సాధించిన బీజేపీనే ఈసారి సీఎం పదవి చేపట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీసే మహా తదుపరి ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. అయితే, ఇందుకు షిండే వర్గం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఈ కారణంగానే మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటులో జాప్యం జరుగుతున్నట్లు కనిపిస్తోంది.

## వాయిదాలు కొనసాగితే వారాంతాల్లోనూ సమావేశాలు ఉంటాయ్.. ఎంపీలను హెచ్చరించిన స్పీకర్



**హైదరాబాద్ :**పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమై ఆరు రోజులవుతున్నా.. ఎలాంటి చర్చలూ జరగడం లేదు. ఉభయసభల్లో నిత్యం వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఎలాంటి చర్చలూ జరగకు ండానే ఉభయ సభలు వాయిదాలు పడుతూ వస్తున్నాయి. అయితే, మంగళవారం మాత్రం సభా కార్యక్రమాలు సజావుగా సాగుతున్నాయి. విపక్ష ఎంపీలు ఆందోళన చేస్తున్నప్పటికీ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సభ్యులకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కీలక హెచ్చరికలు చేశారు. వాయిదాల కారణంగా సభా కార్యకలాపాలకు మరింత అంతరాయం కలిగితే.. వారాంతాల్లోనూ సభను సమావేశపర్చాల్సి ఉంటుందని హెచ్చరించారు. కాగా, పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లోనూ ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య ఏర్పడిన ప్రతిష్టంభనకు తెరపడింది. భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించి 75 సంవత్సరాలు అవుతున్న తరుణంలో లోక్‌సభలో, రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ జరిపేందుకు ప్రభుత్వం, ప్రతిపక్షాలు సోమవారం ఓ అంగీకారానికి వచ్చాయి. డిసెంబర్ 13, 14 తేదీల్లో దిగువ సభలో, డిసెంబర్ 16, 17 తేదీల్లో ఎగువ సభలో రాజ్యాంగంపై చర్చ ఉంటుంది.

## ఫోమ్ ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం..



**హైదరాబాద్ :**దేశ రాజధాని ఢిల్లీలోని ఓ ఫోమ్ ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈశాన్య ఢిల్లీలోని కరవాల్ నగర్ ఏరియాలో ఈ ప్రమాదం జరిగింది. ఫ్యాక్టరీ నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. స్థానికులు సమాచారం మేరకు ఘటనా ప్రాంతానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పుతున్నారు. అగ్నిప్రమాదం జరిగిందన్న సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకుని ఫైరింజన్‌ల సాయంతో మంటలు ఆర ్ప త మంటలు ఇంకా పూర్తిగా అదుపులోకి రాలేదని అగ్నిమాపక సిబ్బంది చెప్పారు. ఘటనపై కేసు నమోదు చేసి దరా ్యప్తు చేపట్టామని, ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

## రైతు వద్ద రూ. 20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తహసీల్దార్



**అమరావతి :** ఓ రైతు వద్ద లంచం తీసుకున్న తహసీల్దార్‌ను ఏసీబీ అదికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నెల్లూరు జిల్లా ముతుకూరు తహసీల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన రైతు పొలం వివరాల కోసం తహసీల్దార్‌ను సంప్రదించాడు. అయితే తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి రూ. 20 వేల లంచం డిమాండ్ చేశాడు. బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయగా అది, కారులు వ్యూహం ప్రకారం తహసీల్ కార్యాలయంపై దాడి చేశారు. రైతు నుంచి రూ. 20 వేలు తీసుకుంటుండగా అక్కడే మాటువేసిన అధికారులు తహసీల్దార్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టు కు న్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తహసీల్దార్‌ను అరెస్ట్ చేసి కోర్టుకు పంపారు.

## హాజరుకాని డిఫెన్స్ లాయర్.. కృష్ణదాస్ బెయిల్ విచారణ వాయిదా



**ఢాకా:** బంగ్లాదేశ్‌లో అరెస్టు అయిన చిన్మయి కృష్ణదాస్ బ్రహ్మచారి బెయిల్ పిటీషన్ వాయిదా పడింది. ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు డిఫెన్స్ లాయర్ ఎవరు ముందుకు రాలేదు. దీంతో చిట్టగాంగ్ కోర్టు ఆయన బెయిల్ పిటీషన్‌పై విచారణను వచ్చే ఏడాది జనవరి రెండో తేదీకి వాయిదా వేసింది. కోర్టు రూమ్‌కు ఉదయం 11 గంటలకు డిఫెన్స్ లాయర్ హాజరు కాలేదని, దీంతో బెయిల్‌ను వాయిదా వేస్తున్నట్లు చిట్టగాంగ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి సైఫుల్ ఇస్లామ్ ఆదేశాలు ఇచ్చారు. కృష్ణదాస్ తరపున వాదించేందుకు సిద్ధమైన లాయర్‌ను ఇస్లామిస్టులు చితకబాదినట్లు ఇస్కాన్ ఓ ప్రకనటలో తెలిపింది. ఆ లాయర్ ప్రస్తుతం ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఉన్నట్లు పేర్కొన్నది. బెయిల్ విచారణకు హాజరు అవుతారన్న నేపథ్యంలో సుమారు 70 మంది హిందూ లాయర్లపై కేసులు పెట్టినట్లు బంగ్లాదేశ్ సమ్మిళిత సనాతని జాగ్రన్ జోట్ తెలిపింది. కృష్ణదాస్‌ను డిఫెండ్ చేస్తున్న లాయర్లపై దాడి జరుగుతున్నట్లు ఆ సంస్థ ఆరోపించింది. డిఫెన్స్ లాయర్ ఎవరూ హాజరుకాలేదని చిట్టగాంగ్ మెట్రోపాలిటన్ పోలీసు అదనపు డిప్యూటీ కమీషనర్ మోఫిజుర్ రెహ్మాన్ మీడియాకు వెల్లడించారు. బెయిల్ విచారణ సందర్భంగా కోర్టు ఆవరణలో సెక్యూర్టీని పెంచారు. కోర్టు సమీప ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలు పెట్రోలింగ్ నిర్వహించాయి.

# బెండకాయలను తరచూ తింటే ఇన్ని లాభాలా..? ఆశ్చర్యపోతారు..!



**హైదరాబాద్ :**బెండకాయలు అంటే సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టంగా ఉంటుంది. బెండకాయలను అనేక రకాలుగా వండు కుని తింటుంటారు. బెండకాయలతో ఫ్రై లేదా పులుసు పెట్టుకో వచ్చు. వీటిని టమాటాలతోనూ కలిపి వండుకోవచ్చు. అలాగే సాంబార్‌లోనూ వీటిని వేస్తుంటారు. బెండకాయలతో చేసే మసాలా కర్రీ ఎంతో టేస్టీగా ఉంటుంది. ఇలా చాలా మంది బెండకాయలను తరచూ తింటుంటారు. అయితే ఆరోగ్య పరంగా చెప్పాలంటే బెండకాయ మనకు ఎన్నో లాభాలను అందిస్తుంది. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం బెండకాయను తినడం వల్ల ప్రోటీన్లు, ఫ్యాటీ యాసిడ్లు, అనేక రకాల విటమిన్లతోపాటు ఫైబర్, మినరల్స్ కూడా మనకు లభిస్తాయి. అధిక బరువు తగ్గేందుకు..మీరు ఆరోగ్యవంతమైన ఆహారాలను తీసుకోవాలని చూస్తున్నట్లయితే మీకు బెండకాయ మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. ఇది బరువును కంట్రోల్ చేస్తుంది. దీన్ని రోజూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. మీరు అధిక బరువును తగ్గాలని చూస్తున్న ట్లయితే బెండకాయను తింటే ఆ ప్రయోజనాన్ని పొందవచ్చు .ఎందుకంటే 100 గ్రాముల బెండకాయల ద్వారా సుమారుగా 33 క్యాలరీల శక్తి లభిస్తుంది. బెండకాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా చేస్తుంది. దీంతో అధికంగా ఆహారం తీసుకోరు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. బెండకాయ విత్తనాలు.. 2021లో సైంటిస్టులు చేపట్టిన అధ్యయనం ప్రకారం బెండకాయను తినడం వల్ల బరువు తగ్గడంతోపాటు రక్తంలో చక్కెర స్థాయిలు కూడా తగ్గుతాయని తేల్చారు. అందువల్ల షుగర్ ఉన్నవారికి బెండకాయలు వరమనే చెప్పవచ్చు. వీటిని తినడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. బెండకాయలలోని విత్తనాలను తీసి ఎండబెట్టి వాటిని కాఫీకి ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు. పూర్వకాలంలో బెండకాయ విత్తనాలతో తయారు చేసిన కాఫీని తాగేవారు. ఈ కాఫీలో కెఫీన్ ఉండదు. కనుక ఇది మనకు ఆరోగ్య ప్రయో జనాలను అందిస్తుంది. ఈ కాఫీని తాగితే బెండకాయలను తినడం వల్ల కలిగే లాభాలను పొందవచ్చు. బెండకాయలు ముందుగా ఆఫ్రికాలో పండించబడ్డాయి. అనేక వేల ఏళ్ల కిందట అక్కడ వీటిని సాగు చేశారు. తరువాత ఖండాలు దాటి బెండకాయలు ఇతర దేశాలకు వ్యాప్తి చెందాయి. వీటిని ప్రపంచ వ్యాప్తంగా అనేక రకాల వంటకాల్లో ఉపయోగిస్తారు. ఆసియాతోపాటు అమెరి కాలోనూ విరివిగా బెండకాయలను ఉపయోగిస్తుంటారు. వేడి వాతావరణంలో బెండకాయలు ఎక్కువగా కాస్తాయి. భారత్‌లో అత్యధికంగా బెండకాయలను పండిస్తున్నారు. ఎముకల ఆరోగ్యానికి..బెండకాయల్లో విటమిన్లు సి, కె, మెగ్నీషియం, ఫోలేట్ సమృద్ధిగా ఉంటాయి. బెండకాయల్లో ఉండే విటమిన్ సి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. ఈ కాయల్లోని విటమిన్ కె ఆరోగ్యకరమైన ఎముకలకు సహాయం చేస్తుంది. ఎముకలను ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుతుంది. అలాగే గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం అవకుండా చూసుకోవచ్చు. బెండకాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ముఖ్యంగా వీటిల్లోని పాలిఫినాల్స్ ఆక్సీకరణ ఒత్తిడిని, వాపులను తగ్గిస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు.

# హైడ్రాకు రూ.50 కోట్ల నిధులు మంజూరు.. తెలంగాణ సర్కారు ఉత్తర్వులు

**హైదరాబాద్ :**హైడ్రాకు రూ.50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. నిధులు మంజూరు చేస్తూ.. తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైడ్రా ఆఫీసు నిర్వహణ, వాహనాల కొనుగోలు.. కూల్చివేతల చెల్లింపుల కోసం రూ.50 కోట్లు మంజూరు చేసినట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. హైడ్రాకు నిధుల కేటాయింపుపై అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రా దూకుడు..బడంగ్‌పేట కార్పొరేషన్‌లో పార్కులను ఆక్రమించిన అక్రమార్కులపై హైడ్రా కొరడా ఝులిపించింది. అల్మాస్‌గూడ 5వ డివిజన్‌లోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో పార్కు స్థలాన్ని కబ్జా చేసి ఒకరు కంటైనర్ ఏర్పాటు చేశారు. ఈ విషయంపై కాలనీ వాసులు రెండ్రోజుల కిందట మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి తెచ్చారు. అంతకు ముందు కమిషనర్, హైడ్రా, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో.. హైడ్రా, పోలీస్, మున్సిపల్ ఉన్నతాధికారులతో లక్ష్మారెడ్డి మాట్లాడారు. భూకబ్జాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో మంగళవారం తెల్లవారుజామున హైడ్రా, మీర్‌పేట్ పోలీసులు సంయుక్తంగా పార్కు స్థలంలో ఏర్పాటు చేసిన కంటైనర్‌ను ధ్వంసం చేశారు. చిన్నారులు ఆడుకునే వస్తువులను ఏర్పాటు చేశారు. కబ్జాకు గురైన పార్కు స్థలాలపై ఫిర్యాదులు అందాయని.. త్వరలో వాటిపైనా చర్యలు తీసుకుంటామని హైడ్రా ఇన్స్‌పెక్టర్ స్పష్టం చేశారు. పాలాభిషేకం..హైడ్రా కమిషనర్ రంగనాథ్ చిత్రపటానికి శ్రీ వెంకటేశ్వర కాలనీ వాసులు పాలాభిషేకం చేశారు. బడంగ్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో కబ్జాకు గురైన పార్కును హైడ్రా కాపాడిందని కాలనీ వాసులు చెబుతున్నారు. హైడ్రాకు ఫిర్యాదు చేసిన 2 రోజుల్లోనే తమకు న్యాయం జరిగిందంటూ.. పాలాభిషేకం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, హైడ్రా చీఫ్ రంగనాథ్‌కు కృతజ్ఞతలు చెప్పారు.



# ములుగు ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ.. పోలీసులకు కీలక ఆదేశాలు



**హైదరాబాద్ :**ములుగు ఎన్‌కౌంటర్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగి ంది. సమగ్ర నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. మల్ల య్య మృతదేహాన్ని భద్రపరచాలని పోలీసులను ఆదేశించింది. రీ పోస్ట్‌మార్టం నిర్వహించేలా.. ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. దీంతో నిబంధనల మేరకే నడుచుకున్నామని పోలీసులు తెలిపారు. మృతిచెందిన ఇతర మావోయిస్టుల కుటుంబ సభ్యులకు.. అభ్యంతంలేకపోతే మృతదేహాలు వారికి అప్పగించాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ ఈ నెల 5కు వాయిదా వేసింది. అనుమా నాలున్నా యి..'ఏటూరునాగారంలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై మాకు అనుమానాలు ఉన్నాయి. ఫేక్ ఎన్‌కౌంటర్లు ఎప్పటికైనా తప్పే.. గతంలో కేసీఆర్ కూడా ఎన్‌కౌంటర్లకు ఒప్పుకోలేదు. మా ఆదివాసీలను ఎక్కువగా చంపుతున్నారని.. దీనిపైన మాకు అనుమానాలు ఉన్నాయని దానిపై కోర్టులో పిటిషన్ వేశామని.. ఆదివాసి హక్కుల సంఘాలకు సంబంధించిన మిత్రులు మాకు రిప్రజెంటేషన్ ఇచ్చారు. ఎట్టి పరిస్థిలో ఎన్‌కౌంటర్ ఫేక్ అయితే మాత్రం తప్పకుండా అధికారులపై చర్యలు తీసుకోవాలి. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటికీ 14 ఎన్‌కౌంటర్లు జరిగాయి. వాటిపై ఎవరికి అనుమానాలు ఉన్నా విచారణ చేయాల్సిన అవసరం ఉంది' అని మాజీమంత్రి జగదీష్ రెడ్డి వ్యాఖ్యానిం చారు. ములుగు జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉలిక్కిపడింది. ఏకంగా ఏడుగురు మావోయిస్టులు పోలీస్ బలగాల చేతిలో హతమయ్యారు. ఆదివారం తెల్లవారకముందే.. పచ్చని అడవుల్లో తుపాకీ తూటా లు గర్జించాయి. మావోయిస్టుల శరీరాన్ని చీల్చుకుంటూ వెళ్లా యి. ఏటూరునాగారం మండలం చల్పాక పంచాయతీ పోల కమ్మ వాగు అటవీ ప్రాంతం పుల్లెల తోగు వద్ద ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. శనివారం సాయంత్రం 6 గంటలకు గ్రేహౌండ్స్ పోలీసులు కూంబింగ్ కోసం పోలకమ్మ అటవీ ప్రాంతంలోకి వెళ్లారు. ఆదివారం తెల్లవారు జామున 5:30 గంటల నుంచి 6:18 గంటల మధ్య పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఉదయం 7:10 గంటలకు ఎన్‌కౌంటర్ జరిగిన విషయం బయటకు వచ్చింది. ఉదయం 10:33 గంటలకు ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఎన్‌కౌంటర్ జరిగిన స్థలానికి వెళ్లారు. మధ్యాహ్నం 2:10 గంటలకు ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి ఎస్పీ బయటకు వచ్చి మీడియాతో మాట్లా డారు. రాత్రి 11:35 గంటలకు మావోయిస్టుల మృతదేహాలను ఏటూరునాగారంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శని వారం రాత్రి వరకు ప్రత్యేక పోలీసు బలగాలు సుమారు 300 మంది అటవీ ప్రాంతంలోకి వెళ్లినట్లుగా అక్కడి ప్రజలు చెబు తున్నారు. పీఎల్‌జీఏ వారోత్సవాలకు ముందే మావోయిస్టు పార్టీకి తీవ్ర ఎదురుదెబ్బ తగిలింది. ఈనెల 8వ తేదీ వరకు ప్రకటన విడుదల చేసింది.

# పాన్‌షాప్ వద్ద వివాదం, గట్టిగా అరవొద్దన్నందుకు కొట్టి చంపేశాడు





**హైదరాబాద్ :**హైదరాబాద్ నేరెడ్‌మెట్ పిఎస్ పరిధిలో పాన్ దుకాణం వద్ద జరిగిన చిన్నపాటి ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోయాడు. పాన్ కొనుగోలు చేసేందుకు వచ్చిన వ్యక్తి దుకాణం యజమానిని పాన్ ఇవ్వాలంటూ గట్టిగా కేకలు వేయడంతో అక్కడే ఉన్న మరో వ్యక్తి వారించాడు. గట్టిగా అరవొద్దు అనడంతో ఆగ్రమానికి గురైన నిందితుడు అతనిపై పిడిగుద్దులు కురిపించాడు. బాధితుడు ముక్కు నుంచి రక్తస్రావమై అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివాయకనగర్ చౌరస్తా వద్ద సోమవారం రాత్రి ఈ ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం యాదవ నగర్‌లో ఉండే బండారి రాము సెంట్రింగ్ పనులు చేస్తుంటాడు. అతనికి భార్య అనిత, ఆరేళ్ల కుమారుడు ఉన్నాడు. రాము సోమవారం సాయంత్రం వినాయకనగర్ లోని వైన్ షాపు తాగాడు.

# కిన్నెరసాని ప్రకృతి అందాలు.. అందుబాటులోకి మరిన్ని సొబగులు

**హైదరాబాద్ :**పర్యాటకులను అమితంగా ఆకట్టుకునే ప్రదేశం కిన్నెరసాని. ఇక్కడికి వచ్చే టూరిస్టులను మరింత ఆకర్షించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యంగా జిల్లా కలెక్టర్ పర్యాటకులతో మాట్లాడి.. అభిప్రాయాలు సేకరించారు. అధికారులతో సమీక్షించి కార్యాచరణ ప్రారంభించారు. ప్రకృతి అందాలకు మరిన్ని సొబగులు జోడిస్తున్నారు.కిన్నెరసాని ద్వీపంలో కాటేజీ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఇటీవలే హైదరాబాద్ నుంచి వచ్చిన ఓ సంస్థ బృందం దీనిపై పరిశీలన జరిపింది. వెదురుతో కాటేజీ నిర్మించడానికి అవకాశం ఉన్నట్లు తేల్చింది. వీటిని నిర్మిస్తే పర్యాటకుల చిరకాల కోరిక నెరవేరినట్లే. ఆనంద ద్వీపం దగ్గరకు వెళ్లాలని పర్యాటకులు ఉత్సాహపడతారు. కాటేజీలు నిర్మిస్తే అక్కడి అందాలను వీక్షించడానికి మార్గం సుగమం అవుతుంది.కిన్నెరసాని పర్యాటక కేంద్రం ప్రధాన ద్వారానికి కొత్త కళ తెచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. టోల్‌గేట్ సమీపంలో



వెదురుతో రెండు వంతెనలు నిర్మించాలని ప్రతిపాదించారు. ఇది కూడా త్వరలో అందుబాటులోకి వచ్చే అవకాశముంది. కిన్నెరసాని సమీపంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అనువుగా కళా వేదిక నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించారు. వెదురు కళాకృతులతో వేదిక ప్రాంతాన్ని తీర్చిదిద్దనున్నారు.కిన్నెరసాని పర్యాటక కేంద్రంలోని షెడ్‌ను క్యాంటీన్‌గా మార్చాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు. దీని నిర్వహణ బాధ్యతలను మహిళలకు అప్పగించాలని భావిస్తున్నారు. ఇక్కడా వెదురుతో తయారు చేసిన బల్లలకే ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించారు. కిన్నెరసాని కాలువకు రెండుపక్కలా రెయిలింగ్ ఏర్పాటు చేయనున్నారు. పర్యాటకులు కూర్చునేందుకు వీలుగా బల్లలను వేయనున్నారు. ఇక్కడ నీటి ప్రవాహంపై విహరించేందుకు నాటు పుట్టీలు ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నారు.ఈ పనులు జరిగితే పర్యాటకులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినట్టు అవుతుంది. తద్వారా టూరిస్టుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ కిన్నెరసానిపై ఫోకస్ పెట్టారు. ఇక్కడ పనులు త్వరగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైన నిధులు, అనుమతులు తొందరగా మంజూరు చూపిస్తున్నారు.

# వరంగల్‌లో కారులో రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి డెడ్‌బాడీ.. కాళ్లు, చేతులు కట్టేసి కిరాతకం



**హైదరాబాద్ :**వరంగల్‌లో కారులో డెడ్‌బాడీ కాలకలం రేపింది. సోమవారం రాత్రి సొంత కారులోనే బ్యాంకు ఉద్యోగి హత్యకు గురయ్యాడు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో అటుగా వెళ్లిన కొందరు స్థానికులు కారులో డెడ్ బాడీని గుర్తించి మట్వాడా పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా కారులో డెడ్ బాడీ లభ్యమైన విషయం వరంగల్ నగరంలో కలకలం రేపుతుం డగా.. ఆయన కాళ్లు, చేతులు కట్టేసి హతమార్చిన తీరు గగుర్పాటును కలిగిస్తోంది. కాగా విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. కాగా మృతుడు బ్యాంక్ ఉద్యోగి కావడంతో ఎవరైనా సుపారీ ఇచ్చి మర్డర్ చేయించి అంటారా అనే అనుమానాలు వ్యక్తం అవుత ున్నాయి.తెల్లవారుజామునే హత్య..?రాజామోహన్ ను కాళ్లు, చేతులను కట్టేసి గుర్తు తెలియని దుండగులు హత్య చేశారు. తాళ్లు, ఇనుప గొలుసులతో బంధించి మరీ కిరాతకంగా హతమార్చారు. రాజా మోహన్ తలపై మూడు చోట్లా, గొంతు సమీపంలో కూడా కత్తి గాట్లు ఉన్నట్లు స్థానికులు చెబు తున్నారు. కాగా రాజా మోహన్‌ను తన కారులోనే హత్య చేసి, మంగళవారం తెల్లవారుజామున 3.49 గంటల ప్రాంతంలో ఆ కారును రంగంపేటలో పార్క్ చేసి ఓ వ్యక్తి వెళ్లిపోయాడు. ఈ దృశ్యాలన్నీ పక్కనే ఉన్న సీసీ కెమెరా ఫుటేజీలో రికార్డు కాగా.. పోలీసులు ఆ రికార్డును స్వాధీనం చేసుకున్నారు. అందులో ఓ వ్యక్తి బ్లాక్ స్వెట్టర్ ధరించి కారు వద్ద నుంచి వెళ్తున్నట్టు గుర్తించారు. అతడే హత్య చేసి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు సీసీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు జరుపుతున్నారు.దర్యాప్తు చేపట్టిన పోలీసులుకారులో డెడ్ బాడీ ఉన్న విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, మట్వాడా సీఐ గోపి, ఇతర పోలీస్ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలాన్ని పరిశీలించి స్థానికుల ద్వారా వివరాలు సేకరించారు. ఏపీ 36 క్యూ 1546 అనే నెంబర్ గల శాంట్రో కారులో ఉన్న డెడ్ బాడీ ఉన్నట్టు గుర్తించి, మృతుడిని హనుమకొండ శ్రీనగర్ కాలనీకి చెందిన వెలిగేటి రాజా మోహన్ గా నిర్ధారణకు వచ్చారు.రాజా మోహన్ బ్యాంక్ ఉద్యోగి పని చేస్తుండగా.. హత్య ఎవరు చేసి ఉంటారనే విషయం దర్యాప్తు జరుపుతున్నారు. తెల్లవారుజామున 3.49 గంటల సమయంలో కారు పార్కింగ్ చేసినట్టుగా గుర్తించిన పోలీసులు ఆ సమయంలో అక్కడ రాకపోకలు సాగించిన వారిని గుర్తించే పనిలో పడ్డారు. ఆయన హత్య విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. వారి నుంచి కూడా వివరాలు రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు.

# సొంత కార్లు అద్దెకు ఇస్తున్నారా! ఈ విషయాలు మరువకండి.. లాభాలకు ఆశపడితే నిండా మునిగిపోతారు

**హైదరాబాద్ :** అదనపు ఆదాయం కోసం ఇంటి వద్ద ఖాళీగా ఉన్న ఖరీదైన కార్లను కిరాయికి ఇచ్చే ధోరణి ఇటీవల కాలంలో పెరుగుతోంది. ఇలా చేయడం వల్ల ఆదాయం రావడంతో పాటు ఏదో ఒక సమయంలో లాభం గూబల్లోకి రావడం కూడా ఖాయం%ౌఖరీదైన కార్లను అద్దెకు తీసుకుని వాటిని విక్రయించడం, ఇతర ప్రాంతాల్లో అద్దెకు తిప్పడం వంటి మోసాలు ఇటీవల కాలంలో ఎక్కువైంది. సిద్ధిపేటకు చెందిన ఓ యువకుడు ఇలాగే అద్దెకు ఇచ్చి వాటిని విడిపించుకోలేక కడపలో చావు దెబ్బలు తిన్నాడు. వైసీపీ ఎంపీ అనుచరులమంటూ నిందితుల ముఠా కార్ల యజమానిని కిడ్నాప్ చేసి చిత్ర హింసలకు గురి చేసింది. చివరకు రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని కర్ణాటకలో తిరుగుతున్న కార్లను విడిపించి బాధితుడికి అప్పగించాల్సి వచ్చింది. తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి ముఠాలు పదుల సంఖ్యలో ఉన్నాయి,.సొంత కార్లకు అద్దె ఆశ చూపి టోకరా వేస్తున్న ఘటనలు తరచూ వెలుగు చూస్తున్నాయి. హైదరాబాద్‌లో ఓ మహిళ రెండున్నర కోట్ల విలువ చేసే 21 కార్లను మాయం చేసింది. గచ్చిబౌలి టెలికాంనగర్‌లో నివాసంఉండే జూపూడి ఉష డబ్బు కోసం రెంటల్ కార్ ఏజెన్సీ నాటకం ఆడింది.షేక్‌పేట నాలాకు చెందిన డ్రైవర్ తుడుముల మల్లేష్‌తో కలిసి నగరంలో పలువురి వద్ద కార్లను అద్దెకు తీసుకున్నారు. వాటిని కర్ణాటక రాష్ట్రానికి చెందిన సాగర్ పాటిల్, అనిల్ కుమార్‌లకు రూ. 2 లక్షల నుంచి రూ.3 లక్షలు తీసుకుని విక్రయించే వారు. యజమానులు కార్ల గురించి అడిగితే ఉష, మల్లేష్ మాయమాటలు చెప్పేవారు. వారిచేతిలో మోస పోయామని



గ్రహించిన కార్ల యజ మానులు నవంబర్ 10న రాయదుర్గం పోలీసు లను ఆశ్రయించారు.నిందితులకు ఓనర్లకు అద్దె చెల్లిస్తామని అగ్రిమెంట్ చేసుకుని వేరే వారికి కార్లను ఇచ్చేస్తున్నారు. సెల్ఫ్ డ్రైవ్ కు కార్లను ఇస్తే నెలనెలా అద్దె చెల్లిస్తామంటూ తీసుకుని వాటిని లీజుకు ఇచ్చేస్తున్నారు. అసలు యజమానులకు మొదట్లో కొంత చెల్లించినా తర్వాత పత్తా లేకుండా పోయేవారు. క్రమంగా అసలు ఓనర్లకు అద్దె చెల్లించకుండా ఇబ్బందులు పెడుతూ వస్తున్నారు.ఈ కేసులో జూపూడి ఉష, తుడుముల మల్లేష్, సాగర్ పాటిల్, అనిల్ జమానేలను రాయదుర్గం పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు కర్ణాటక ప్రాంతంలో అద్దెకు ఇచ్చి అక్కడ తిప్పుతూ వారి నుండి నెలనెలా అద్దె వసూళ్లు చేస్తున్నారు. కార్ల అసలు ఓనర్లకు తమ కారు ఎక్కడ ఉందనే విషయం తెలియదు. నిందితుల వద్ద నుండి కార్లను స్వాధీనం చేసుకున్నారు ఈ కార్లలో మహీంద్రా థార్, మారుతీ సుజుకి ఎర్టిగా, టయోటా ఇన్నోవా, స్విఫ్ట్, హ్యుందాయ్ గ్రాండ్ ఇతర వాహనాలు ఉన్నాయి.రెంటల్స్‌తో నష్టాలెన్నో రెంటల్ కార్లలో అద్దెకు ఇచ్చే కార్లలో వాహనం ప్రయాణించే దూరంపై నియంత్రణ లేకపోవడంతో అవి త్వరగా పాడైపోతాయి.సాధారణంగా రోజుకు రూ.1500 నుంచి రూ.2వేల అద్దెకు కార్లు ఇస్తున్నారు. ఈ క్రమంలో రోజుకు రూ.300 నుంచి 400 కిలోమీటర్లకు మించి దూరం ప్రయాణిస్తే కార్ల జీవిత కాలం తగ్గిపోతుంది.లాంగ్ డ్రైవ్ కార్లలో ఒక్కోసారి సగటున రోజుకు వెయ్యి కిలోమీటర్ల దూరం ప్రయాణించే వారు కూడా ఉంటారు.ఒకటి రెండు రోజుల్లో వేల కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తే ఇంజన్ సామర్థ్యం తగ్గిపోవడంతో దాని జీవిత కాలం, వారంటీలు త్వరగా పూర్తవుతాయి.రెంటల్ కార్లుగా వినియోగించేందుకు అద్దెకు తీసుకునే వారు వాహనాలు మరమ్మతులకు గురైతే బాగు చేయించేందుకు నిరాకరిస్తున్న ఉదంతాలు ఎక్కువగా ఉంటున్నాయి.వారు చెల్లించే అద్దెతో పోలిస్తే వాహనం రిపేర్లకు అయ్యే ఖర్చు భారీగా ఉంటోంది. చాలా సందర్భాల్లో లాంగ్ డ్రైవ్ అద్దెలకు ఇస్తున్న వాహనాలు కొనుగోలు చేసిన ఏడాదిలోపే గ్యారేజీకి వెళుతున్నాయి.కార్లను అద్దెకు ఇచ్చేటపుడు వాటిని లీజుకు తీసుకున్న వారు ఎలాంటి ఆంక్షలు విధించడం లేదు. ఇలా అద్దెలకు తీసుకున్న కార్లలో గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన ఉదంతాలు కూడా ఉన్నాయి. పోలీస్ కేసుల్లో చిక్కుకున్న వాహనాలను అయా సంస్థలు పట్టించుకోవడం లేదు.కొత్త వాహనాలను అద్దెకు ఇవ్వాలనుకుంటే సొంత డ్రైవర్లతో గుర్తుంచుకోవాలి.

# 11 నుంచి సదరం శిబిరాలు.. దళారులను ఆశ్రయించి మోసపోవద్దంటున్న అధికారులు



**హైదరాబాద్ :**దివ్యాంగులకు సదరం ధ్రువీకరణ పత్రాల మంజూరు కోసం.. ఈనెల 11 నుంచి సదరం శిబిరాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు వరంగల్ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కౌస ల్యాదేవి ప్రకటన విడుదల చేశారు. 11న మానసిక వికలాంగులకు, 13న మూగ, చెవిటి విభాగానికి చెందిన వారికి సదరం క్యాంపు నిర్వహించనున్నారు.ఆర్థో విభాగానికి చెందిన వారికి 18, 19, 20 తేదీల్లో ఎంజీఎం ఆసుపత్రిలో సదరం క్యాంపులు జరుగుతాయి. కంటి పరీక్షల కోసం వరంగల్ ప్రభుత్వ కంటి ఆసుపత్రిలో క్యాంపు నిర్వహిం చనున్నారు. దీన్ని 16, 17 తేదీల్లో నిర్వహించనున్నారు. ఈ శిబిరాలకు హాజరు కావాలనుకునే వారు ముందుగా మీసేవలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని అధికారులు సూచి ంచారు.సదరం శిబిరాలకు వచ్చేవారు తమ ఎక్స్‌రే రిపోర్టులు, వైద్య ధ్రువపత్రాలు, ఆధార్ కార్డులను తప్పనిసరిగా తీసుకురావాలని.. గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కౌసల్యాదేవి సూచించారు. సదరం ధ్రువీకరణ పత్రాల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని స్పష్టం చేశారు. ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎ ్ వా చి ం చ ా ం ్ ఎ . పింఛన్ ఆగిపోయింది..హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన పేర్ల సంజయ్.. పుట్టు మూగ, దివ్యాంగుడు. ఇతనికి నాలుగేళ్లుగా వికలాంగుల పింఛను ఆగిపోయింది. చచ్చుబడిన కాళ్లతో నడవలేని స్థితిలో కళ్లెదుటే కనిపిస్తున్నా.. జీవిత కాల దివ్యాంగ ధ్రువీకరణ పత్రం మంజూరు చేయడానికి అధికారులు కనికరం చూపడం లేదు. అయిదేళ్లకోసారి సదరం ధ్రువీకరణ పత్రం రెన్యూవల్ చేసుకొని వస్తేనే పింఛను పునరుద్ధరిస్తామని అధికారులు చెబుతున్నారు. జీవితకాల ధ్రువీకరణ పత్రం కోసం తిరుగుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదని అతని తల్లి ఆవేదన వ్యక్తం చేస్తోంది.దివ్యాంగుల విన్నపం.. పైడిపల్లిలో దివ్యాంగుల కోసం నిర్మించిన ఇళ్లలోకి వెళ్లేందుకు అనుమతించాలని.. ప్రతినిధులు కోరారు.

# అయోధ్య రామాలయ ప్రాంగణంలో కొనసాగుతున్న పెండింగ్ వర్క్స్.. ఫొటోలు రిలీజ్ చేసిన ట్రస్ట్



**హైదరాబాద్ :**ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో గల రామ మందిరం సముదాయంలో పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న సూర్య మందిరం, గణేష్ మందిరం, శివ మందిరం, దుర్గా మందిరం, అన్నపూర్ణ మందిర్, హనుమాన్ మందిర్‌ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ మేరకు నిర్మాణాలకు సంబంధించిన చిత్రాలను ఆలయ ట్రస్ట్ తాజాగా విడుదల చేసింది.కాగా, ఆలయ నిర్మాణాన్ని 2025 జూన్‌కు పూర్తి చేయాలని ముందుగా నిర్ణయించారు. కానీ, పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలు సెప్టెంబర్ 2025 వరకు పూర్తి కానున్నట్లు కన్‌స్ట్రక్షన్ కమిటీ చైర్మెన్ న్రుపేంద్ర మిశ్రా ఇప్పటికే వెల్లడించిన విషయం తెలిసిందే. వర్కర్ల కొరత, బండల పని పూర్తి కాని నేపథ్యంలో.. ఆలయ శిఖర నిర్మాణంలో ఆలస్యం అవుతున్నట్లు చెప్పారు. సుమారు 200 మంది కార్మికులు షార్టేజ్ ఉన్నట్లు ఆయన తెలిపారు.కాగా, ఈ ఏడాది జనవరి 22న రామాలయంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ జరిగిన ఏడాది కావొస్తోంది. ఈ నేపథ్యంలో ప్రాణ ప్రతిష్ఠ వార్షికోత్సవాన్ని జరుపుకోవాలని ట్రస్ట్ నిర్ణయించింది. అయితే, పౌష్ శుక్ల ద్వాదశి కారణంగా జనవరి 22న కాకుండా 11న ప్రాణ ప్రతిష్ఠ వార్షికోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించింది.

# నిన్న తృణమూల్, ఇవాళ సమాజ్‌వాదీ పార్టీ.. కాంగ్రెస్ నిరసనకు దూరం



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమిలో చీలకలు వచ్చినట్లు తెలుస్తోంది. అదానీ అంశంలో జేపీసీ వేయాలని కోరుతూ ఇవాళ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఆవరణలో ధర్నా చేపట్టింది. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంకా గాంధీతో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు భారీ ప్రదర్శన చేపట్టారు. అయితే ఆ నిరసన ప్రదర్శనలో కాంగ్రెస్ మిత్రపక్షాలు మిస్సయ్యాయి. సోమవారం జరిగిన ఇండియా కూటమి మీటింగ్‌కు తృణమూల్ కాంగ్రెస్ పార్టీ దూరం అయ్యింది.

అయితే ఇవాళ కాంగ్రెస్ చేపట్టిన నిరసనకు సమాజ్‌వాదీ పార్టీ గైర్హాజరైంది.కాంగ్రెస్ పార్టీ ఏకపక్ష ఎజెండాతో ముందుకు వెళ్తున్నట్లు తమ నిరసనలతో స్పష్టం అవుతున్నది. మిత్రపక్షాల డిమాండ్ గురించి కాంగ్రెస్ పట్టించుకోవడం లేదు. పార్లమెంట్‌లో ఇండియా కూటమి నేతలు ఆరు అంశాలపై ప్రశ్నలు వేయాలనుకున్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, నిధుల కోత, మణిపూర్ సంక్షోభం లాంటి అం శాలపై కూడా చర్చ జరగాలని ఇండియా కూటమి పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం కేవలం అదానీ అంశాన్నే ప్రస్తావిస్తున్నది. దీంతో ఖర్గే నిర్వహించిన మీటింగ్‌కు టీఎంసీ, ఎస్పీ దూరంగా ఉన్నాయి.లోక్‌సభలో బీజేపీ, కాంగ్రెస్ తర్వాత అతిపెద్ద మూడవ పార్టీ అయిన ఎస్పీ .. ఇవాళ జరిగిన నిరసన ప్రదర్శనలో పాల్గొనలేకపోవడం చర్చనీయాంశంగా మారింది.

# బైక్‌పై నుంచి దూసుకెళ్లిన టిప్పర్.. ట్యాంక్ పేలడంతో చెలరేగిన మంటలు..



**తూప్రాన్:** మెదక్ జిల్లా తూప్రాన్‌లో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద బైక్‌ను ఓ టిప్పర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైకర్ తీవ్రంగా గాయపడ్డారు. దశరథ్ అనే వ్యక్తి బైక్‌పై మున్సిపల్ ఆఫీస్ వైపు వెళ్తున్నారు. అతని వెనకాలే ఓ టిప్పర్ వస్తున్నది. నర్సాపూర్ చౌరస్తా వద్ద టిప్పర్ ఎడమవైపు టర్న్ తీసుకుంటున్నది.అయితే అదేసమయంలో స్ట్రెయిట్‌గా వెళ్తున్న బైక్‌ను గమనించకుండా టిప్పర్ డ్రైవర్ ఎడమవైపు మళ్లారు. దీంతో ద్విచక్ర వాహనంపైనుంచి లారీ వెళ్లిపోయింది. ఈ క్రమంలో బైక్ ట్యాంకర్ పేలడంతో మంటలు చెలరేగాయి. అప్పటికే గాయపడిన దశరథ్‌కు మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు మంటలు ఆర్పివేసి.. అతడిని దవాఖానకు తరలించారు. ఇదంతా సమీపంలో ఉన్న సీసీటీవీ కెమెరాలో రికార్డయింది. ఈ యాక్సిడెంట్ ఎప్పుడు జరిగిందో తెలియనప్పటకీ.. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది.

# తిరుమలలో టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం



**తిరుమల:** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వేంకటేశ్వర స్వామి భక్తులు దర్శనానికి ఏడుకొండల చెంతకు చేరుకుంటున్నారు. భక్తుల రాకతో మూడు కంపార్టుమెంట్లు నిండిపోగా టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు.నిన్న స్వామివారిని 58,607 మంది భక్తులు దర్శించుకోగా 19,841 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.61 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు.గజ వాహనంపై పద్మావతి అమ్మవారి దర్శనంతిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి పద్మావతి అమ్మవారు గజ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. వాహనసేవల్లో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, చంద్రగిరి ఎంఎల్‌ఏ పులివర్తి నాని, బోర్డు సభ్యులు సుచిత్ర, భక్తులు పాల్గొన్నారు.

# ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం.. కీలక నిర్ణయాలకు ఆమోదం



**అమరావతి :** ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం జరిగిన కేబినెట్ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షత వహించారు. దాదాపు మూడు గంటలపాటు జరిగిన సమావేశంలో మంత్రివర్గం కీలక నిర్ణయాలకు ఆమోదం పలికింది. ముఖ్యంగా సమీకృత పర్యాటక 2024-29 కి ఆమోదం తెలిపింది.స్పోర్ట్స్ పాలసీలో మార్పులకు ఆమోదం తెలిపింది. సీఆర్‌డీఏ ఆమోదించిన 23 అంశాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆయుర్వేద, హోమియోపతి ప్రాక్టీషనర్ రిజిస్ట్రేషన్ చట్ట తెలిపింది.

న్యూస్-9
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపుల్లో స్కామ్.. 8 మంది అరెస్టు



**బెంగుళూరు:** కర్నాటక ఎగ్జామినేషన్స్ అథారిటీకి చెందిన 8 మంది సిబ్బందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపుల్లో స్కామ్‌కు పాల్పడినట్లు తేలింది. పోలీసుల కథనం ప్రకారం.. కేఈఏకు చెందిన అధికారులు నవంబర్ 13వ తేదీన మల్లేశ్వరం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చారు. అడ్మిషన్ల సమయంలో కొందరు సీట్లు బ్లాక్ చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. 2024-2025 సంవత్సరానికి చెందిన అండర్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కోర్సుల సీట్లను బ్లాక్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు.అయితే మూడు ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు చెందిన మేనేజ్మెంట్‌ను పోలీసులు ప్రశ్నించారు. తమ దగ్గర ఉన్న ఆధారాల ప్రకారం పోలీసులు ఆ విచారణ చేపట్టారు. ఆ తర్వాత 8 మందిని అరెస్టు చేశామని, దీంట్లో ఒక కేఈఏ ఉద్యోగి కూడా ఉన్నట్లు పోలీసులు చెప్పారు. కొందరు బ్రోకర్లు, ఇంజినీరింగ్ కాలేజీ సిబ్బంది కూడా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.
నిందితుల్ని కోర్టు ముందు హాజరుపరిచారు. ఆ తర్వాత వారిని 10 రోజుల పాటు కస్టడీలోకి తీసుకున్నారు. కేఈఏ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. భారతీయ న్యాయ సంహిత చట్టం కింద చీటింగ్, మోసం, ఐటీ యాక్టు నమోదు చేశారు. కాలేజీల్లో చేరాలన్న ఉద్దేశం లేని విద్యార్థులను సీట్లను బ్లాక్ చేసుకునేందుకు వాడుకున్నట్లు విచారణలో తేలింది.

# బీఆర్ఎస్ గురుకుల బాటను అడ్డుకున్న పోలీసులు.. రాకేశ్ రెడ్డి సహా కార్పొరేటర్లు అరెస్ట్



**హనుమకొండ:** హనుమకొండ జిల్లాలోని మడికొండలో బీఆర్ఎస్ గురుకుల బాటఉ( దిక్తతకు దారితీసింది. పార్టీ నాయకుడు రాకేశ్ రెడ్డి, కార్పొరేటర్లు రాధిక రెడ్డి, రవి నాయక్ ఆధ్వర్యంలో మడికొండలోని సోషల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలకు వెళ్లిన బీఆర్ఎస్ లీడర్లను పోలీసులు అడ్డు కున్నారు. అనుమతి లేదంటూ పాఠశాలలోకి వెళ్లకుండా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, పార్టీ కార్యకర్తలకు మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకున్నది. రాకేశ్ రెడ్డి సహా 50 మంది కార్యకర్తలను బలవంతంగా వాహనాల్లో ఎక్కించుకుని మడికొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ.. గురుకులాలు బాగయ్యే వరకు కాంగ్రెస్ సర్కార్‌పై పోరాటం కొనసాగుతుందన్నారు. సమస్యలకుప రిష్కారం చూపకుండా ప్రభుత్వం నిర్బంధాలకు పాల్పడటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.హనుమకొండ జిల్లాలోని మడికొండలో సోషల్ వెల్ఫేర్ ఆశ్రమ గురుకుల పాఠశాలలో బిఆర్ఎస్ గురుకుల బాటలో ఉద్రిక్తతబిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, కార్పొరేటర్లు రాధిక రెడ్డి, రవి నాయక్ ల ఆధ్వర్యంలో గురుకుల బాట సందర్శన నిమిత్తం ఆశ్రమ పాఠశాలకు వెళ్లిన వెళ్లిన టిఆర్ఎస్ నాయకులను

# ఘోర రోడ్డు ప్రమాదం.. ఐదుగురు వైద్య విద్యార్థులు మృతి




**హైదరాబాద్ :**కేరళ రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఐదుగురు మెడికల్ విద్యార్థులు ప్రాణాలు కోల్పో యారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయా ్యరు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అలప్పుజ జిల్లాలో సోమవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసు కుంది. వందనం మెడికల్ కళాశాలలో ఎం బీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న ఏడుగురు విద్యార్థులు గురువాయుర్ నుంచి కాయంకులంకు కారులో బయల్దేరారు. మార్గం మధ్యలో వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కేఎస్ఆర్టీసీ బస్సును బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు ఎంబీబీఎస్ విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మిగతా నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఇద్దరు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. మిగతా ఇద్దరిని అలప్పుజ జిల్లా మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులను మహమ్మద్, ముహాసిన్, ఇబ్రహీం, దేవానంద్, శ్రీదీప్‌లుగా గుర్తించారు. ఈ ప్రమాదంలో బస్సులోని నలుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# గోల్డెన్ టెంపుల్ వద్ద సేవాదార్ డ్యూటీ చేసిన సుఖ్‌బీర్ బాదల్



**న్యూఢిల్లీ:** శిరోమణి అకాలీ దళ్ నేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్ మంగళవారం అమృత్‌సర్‌లోని గోల్డెన్ టెంపుల్ గేటు వద్ద సేవాదార్ డ్యూటీ నిర్వహించారు. మతపరమైన శిక్షకు సంబంధించిన ఫలకను మెడలో వేసుకున్న ఆయన.. మరికొంత మంది నేతలతో కలిసి డ్యూటీ చేశారు. శ్రీ అకాల్ తక్త్ సాహిబ్ కింద ఆయనకు ఆ శిక్షను ఖరారు చేశారు. సాద్ నేత సుఖ్‌దేవ్ సింగ్ దిండ్సా కూడా మెడలో ఫలకను, చేతిలో బల్లాన్ని పట్టుకుని.. గేటు వద్ద సెంట్రీ విధులు నిర్వహించారు. సేవ చేయాలన్న ఆదేశం ఇచ్చారని, ఇది దేవుడు ఇచ్చిన ఆదేశంగా భావిస్తానని, అకాల్ తక్త్‌లో భాగంగా ఇది జరిగిందని, గేటు వద్ద కూర్చుంటానని, లంగర్‌లో కూడా సేవ చేయనున్నట్లు సుఖ్‌బీర్ బాదల్ తెలిపారు.సుఖ్‌బీర్ మతపరమైన ఉల్లంఘనలకు పాల్పడినట్లు సిక్కు పెద్దలు ఇటీవల తీర్మానించారు. టంకయ్యగా ఆయనకు ముద్ర వేశారు. దీంతో శిక్షలో భాగంగా ఇవాళ సుఖ్‌బీర్ సేవలో పాల్గొన్నారు. శిరోమణి అకాలీదళ్ నేత బిక్రమ్ సింగ్ మాజితియా .. గోల్డెన్ టెంపుల్‌లోని లంగర్‌లో పాత్రలను శుభ్రం చేశారు. గిన్నెలు శుభ్రం చేయడంతో పాటు షూ కూడా శుభ్రం చేయాలని మాజితియాకు శిక్ష వేశారు

# అదానీ అంశం.. లోక్‌సభలో విపక్ష ఇండియా కూటమి ఎంపీల ఆందోళన



**హైదరాబాద్ :**పార్లమెంటు శీతాకాల సమావేశాలు మంగళవారం ఉదయం తిరిగి ప్రారంభమయ్యాయి. ఇవాళ కూడా విపక్షాలు ఆందోళనకు దిగారు. గౌతమ్ అదానీ వ్యవహారంపైచర్చకు ఇండియా కూటమి ఎంపీలు లోక్‌సభలో ఆందోళన చేప ట్టారు.ఉదయం సమావేశాలు ప్రారంభానికి ము ందు పార్లమెంట్ ఆవరణకు చేరుకున్న ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన ఎంపీలు.

# మహబూబాబాద్‌లో దారుణం.. భార్యను హతమార్చి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నం, నిందితుడి అరెస్ట్

**హైదరాబాద్ :**మహబూబాబాద్‌లో దారుణం జరిగింది. భార్యపై అనుమానంతో ఉరేసి హత్య చేసిన భర్త ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించాడు. మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య తెలిపిన వివరాల ప్రకారం.. కేసముద్రం స్టేషన్‌కు చెందిన బత్తుల వీరన్నకు ఇదే మండలం బోడ మంచ్యా తండా పంచాయతీకి చెందిన అనూష(30)తో 2011లో వివాహం జరిగింది. వారికి కుమారుడు రాజేష్ ఉన్నాడు. అతను ప్రస్తుతం ఆరో తరగతి చదువుతున్నాడు. ఇంతవరకు బాగానే ఉండగా మొదటి నుంచి వారి దాంపత్య జీవితం సవ్యంగానే సాగింది. కానీ కొంతకాలంగా వీరన్న తన భార్య అనూష పై అనుమానం పెంచుకున్నాడు.ఉరి వేసి.. బావి దూలానికి వేలాడదీసి..వీరన్న పెంచుకున్న అనుమానంతో ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. తల్లిదండ్రులు గొడవ పడుతుంటే తట్టుకోలేకపోయిన కుమారుడు రాజేష్ నాలుగు రోజుల కిందట తన అమ్మమ్మ ఊరైన బోడ మంచ్యా తండాకు వెళ్లాడు. ఈ క్రమంలో శనివారం అర్ధ రాత్రి వీరన్న తన భార్య అనూషకు మధ్య మళ్లీ గొడవ జరగగా.. తీవ్ర కోపానికి గురైన వీరన్న





అనూష కు ఉరి వేసి హత్య చేశాడు. అనంతరం హత్య కేసు తన మీదకు రాకుండా అనూష సూసైడ్ చేసుకున్నట్టుగా క్రియేట్ చేసేందుకు ప్రయత్నం చేశాడు. తన ప్లాన్ లో భాగంగా అనూష డెడ్ బాడీని తమ ఇంటి వెనక ఉన్న బావి దూలానికి వేలాడదీశాడు. ఆమే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించాడు. ఆ తరువాత అక్కడి నుంచి పరారయ్యాడు. అరెస్టు చేసిన పోలీసులుఅనూష మరణించిన విషయం తెలుసుకున్న ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. అనూష మృత దేహాన్ని చూసి బోరున విలపించారు. అనూషను భర్తే హత్య చేశాడంటూ ఆరోపించగా.. ఘటన సమాచారం అందుకున్న మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, ఎస్సై మురళీధర్ రాజు తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృత దేహాన్ని బావి దూలం నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. వీరన్న అనుమానంతోనే భార్యకు ఉరి వేసి చంపిన అనంతరం ఉరేసుకుని చనిపోయిందన్నట్టుగా చిత్రీకరించినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. అనంతరం మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరిపారు. ఈ క్రమంలో సోమవారం స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో వీరన్న ఉన్నట్టు సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే అక్కడికి వెళ్లి వీరన్నను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను విచారణ జరపగా.. అసలు విషయాన్ని ఒప్పుకున్నాడు. దీంతో పోలీసులు అతడిని రిమాండ్ కు తరలించారు.

# ఇదీ మల్టీ బ్యాగర్ స్టాక్ అంటే..బీ రూ. 2 నుంచి రూ. 60 కి..



**హైదరాబాద్ :**మల్టీ బ్యాగర్ స్టాక్స్ చాలా రేర్ గా కనిపిస్తాయి. అత్యంత తక్కువ సమయంలో అత్యధిక రిటర్న్స్ అందించిన స్టాక్స్ నే మల్టీ బ్యాగర్ స్టాక్స్ అంటారు. అలాంటి ఒక మల్టీ బ్యాగర్ వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్. ఈ స్టాక్ ధర నాలుగేళ్లలో 3,057 శాతం పెరిగి రూ.60 కి చేరుకుంది.గత నాలుగేళ్లలో వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ దలాల్ స్ట్రీట్ లో తన షేరు ధరలో గణనీయమైన పెరుగుదలను చూసింది. తక్కువ సమయంలో విపరీతంగా వృద్ధి చెందిన స్టాక్ గా నిలిచింది. ఇటీవలి చరిత్రలో ఈ కంపెనీ అతిపెద్ద సంపద సృష్టికర్తలలో ఒకటిగా స్థిరపడింది.నాలుగేళ్ల క్రితం రూ.1.91 మాత్రమేనాలుగేళ్ల క్రితం కేవలం రూ.1.91 వద్ద ట్రేడైన వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ కంపెనీ షేరు ధర క్రమంగా పెరుగుతూ వచ్చింది. ఈ నాలుగేళ్లలో ఈ కంపెనీ షేరు ధర 3,057 శాతం పెరిగి, ఇప్పుడు రూ.60 కి చేరుకుంది. ఈ అసాధారణ పనితీరు వెనుక కంపెనీ సాధించిన అద్భుత ఫలితాలున్నాయి. ప్రతి క్యాలెండర్ సంవత్సరం ముగింపులో సాధించిన అద్భుతమైన రాబడులు ఉన్నాయి. 2023 లో 219 శాతం, 2022లో 45%, 2021లో 330%, 2020 లో 18 శాతం వృద్ధి సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే 18 శాతం లాభపడిన ఈ స్టాక్ వరుసగా ఐదో ఏడాది సానుకూల రాబడుల బాటలో పయనిస్తోంది. ఈ ఏడాది రికార్డు స్థాయిలో రూ.77.50కు చేరుకోవడం గమనార్హం.డేటా అనలిటిక్స్, కన్స్యూమర్ క్రెడిట్ రిపోర్టింగ్ఈ వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ కంపెనీ డేటా అనలిటిక్స్, కన్స్యూమర్ క్రెడిట్ రిపోర్టింగ్ స్పెషలైజేషన్ కలిగిన ప్రముఖ బహుళజాతి సంస్థతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఈ డిసెంబర్ 2న ప్రకటించింది. కస్టమర్ ఎంగేజ్ మెంట్ సొల్యూషన్స్ లో వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ యొక్క విస్తృత నైపుణ్యాన్ని భాగస్వాముల యొక్క ఓమ్నిచానల్ కస్టమర్ అనుభవాన్ని పెంపొందించడానికి ఈ సహకారం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఖాతాదారులకు సేవల నాణ్యతను పెంచేందుకు రూపొందించిన అధునాతన ఓమ్నీ ఛానల్ కాంటాక్ట్ సెంటర్ సేవలను అమలు చేస్తామని కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్ లో పేర్కొంది. బీపీవో, కేపీవో, ఐటీ సేవలు, టెక్నాలజీ అండ్ ట్రాన్స్ఫర్మేషన్, అనలిటిక్స్ విభాగాల్లో సేవలు అందిస్తున్న ఫుల్ స్టాక్ సొల్యూషన్స్ ప్రొవైడర్. ఐటీ క్యూబ్ సొల్యూషన్స్ కొనుగోలుతో అమెరికా పాటు ఇంగ్లండ్, నెదర్లాండ్స్, జర్మనీ, కువైట్, ఒమన్, యూఏఈ, ఖతార్, ఇండియా, సింగపూర్, ఆస్ట్రేలియాల్లో తన ఉనికిని బలోపేతం చేసుకుంది. బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, రిటైల్, ఈ-కామర్స్, కన్స్యూమర్ డ్యూరబుల్స్ అండ్ ఎఫ్ఎంసీజీ, ట్రావెల్ అండ్ హాస్పిటాలిటీ, ఇన్సూరెన్స్ అండ్ హెల్త్కేర్ రంగాల్లో పెరుగుతున్న కస్టమర్లకు ఈ కంపెనీ సేవలు అందిస్తోంది.క్యూ2 లో మంచి ఫలితాలుసెప్టెంబర్ 2024 ముగిసిన త్రైమాసికంలో కంపెనీ బలమైన గణాంకాలను నమోదు చేసింది. సంస్థ ఆదాయం 2025 ఆర్థిక సంవత్సరం క్యూ2 లో రూ .62.48 కోట్లకు పెరిగింది. ఇది 2024 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో సాధించిన రూ .39.88 కోట్లతో పోలిస్తే 56.68 శాతం పెరిగింది. ఇబిటా కూడా 25.22 శాతం పెరిగి రూ.14.83 కోట్ల నుంచి రూ.18.57 కోట్లకు పెరిగింది. అదే సమయంలో, పిఎటి బలమైన వృద్ధిని ప్రదర్శించింది. ఇది 2024 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో రూ .5.93 కోట్ల నుండి 41.32 శాతం పెరిగి రూ .8.38 కోట్లకు చేరుకుంది. ఐరోపా మరియు యుఎస్ లలో విజయవంతమైన కొత్త క్లయింట్ల రాక ఈ వృద్ధికి కారణమని చెప్పవచ్చు, ఇది బహుళ పరిశ్రమ వర్టికల్స్ లో విస్తరించి ఉంది.సూచన: ఈ వ్యాసంలోని అభిప్రాయాలు, సిఫార్సులు వ్యక్తిగత విశ్లేషకులవి. ఇవి హెచ్ టీ తెలుగు అభిప్రాయాలకు ప్రాతినిధ్యం వహించవు. ఏదైనా పెట్టుబడి నిర్ణయాలు తీసుకునే ఇస్తున్నాము.

# దూసుకెళ్లిన స్టాక్ మార్కెట్‌బీ ఇన్వెస్టర్లకు ఒక్కరోజే రూ. 4 లక్షల కోట్ల లాభంబీ ఈ స్టాక్స్ టాప్ గెయినర్స్

**హైదరాబాద్ :**హెచ్ డీఎఫ్ సీ బ్యాంక్, పెర్సిస్టెంట్ సిస్టమ్స్, ఇన్ఫో ఎడ్జ్ సహా 251 షేర్లు డిసెంబర్ 3 మంగళవారం బీఎస్ ఈలో ఇంట్రాడే ట్రేడింగ్ లో సరికొత్త ఏడాది గరిష్టాన్ని తాకాయి. డిక్సన్ టెక్నాలజీస్, ఒబెరాయ్ రియల్టీ, పీబీ ఫిన్టెక్ (పాలసీబజార్), క్యాప్లిన్ పాయింట్ లేబొరేటరీస్, ఈక్లెర్క్స్ సర్వీసెస్, అఫెల్ (ఇండియా), దీపక్ ఫెర్టిలైజర్స్ అండ్ పెట్రోకెమికల్స్, క్రైన్స్ టెక్నాలజీ ఇండియా షేర్లు బీఎస్ఈలో 52 వారాల గరిష్టానికి చేరుకున్నాయి.అన్ని సెగ్మెంట్లలోనూ లాభాలే..భారత స్టాక్ మార్కెట్లో మంగళవారం అన్ని సెగ్మెంట్లలో ఆరోగ్యకరమైన కొనుగోళ్లు జరిగాయి. సెన్సెక్స్ 598 పాయింట్లు లేదా 0.74 శాతం పెరిగి 80,845.75 వద్ద ముగిసింది. నిఫ్టీ 181 పాయింట్లు లాభపడి 24,457.15 వద్ద ముగిసింది. సెన్సెక్స్ సూచీలో అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, ఎస్బీఐ షేర్లు టాప్ గెయినర్స్ గా ముగియగా, భారతీ ఎయిర్టెల్ ఐటీసీ, సన్ ఫార్మా షేర్లు టాప్ లూజర్స్ గా ముగిశాయి. ఇండెక్స్ కంట్రిబ్యూషన్ పరంగా చూస్తే హెచ్డీఎఫ్సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, లార్సెన్ అండ్ టూబ్రో, ఎస్బీఐ, యాక్సిస్ బ్యాంక్, అదానీ పోర్ట్స్ షేర్లు ముందు వరుసలో నిలిచాయి.మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్బీఎస్ఈ మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 0.92 శాతం, 1.03



శాతం పెరిగాయి. బీఎస్ఈలో లిస్టయిన కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ గత సెషన్లో దాదాపు రూ.449.7 లక్షల కోట్ల నుంచి దాదాపు రూ.453.5 లక్షల కోట్లకు పెరిగింది. గత మూడు సెషన్ల లాభాల్లో సెన్సెక్స్ నిఫ్టీ 50 చెరో 2 శాతానికి పైగా పెరిగాయి. ఇన్వెస్టర్లు మూడు సెషన్ల లాభాల్లో రూ.10 లక్షల కోట్లకు పైగా ఆర్జించారు. అంతర్జాతీయ సానుకూల సెంటిమెంట్ మధ్య బెంచ్ మార్క్ సూచీలు ర్యాలీని కొనసాగించాయి.ఆర్బీఐ వడ్డీ రేట్లపై దృష్టిప్రస్తుతం ఇన్వెస్టర్ల తక్షణ దృష్టి ఆర్బీఐ వడ్డీరేట్ల మార్గదర్శకాలు, లిక్విడిటీ మేనేజ్మెంట్ పై ఉంటుందని భావిస్తున్నారు. వడ్డీరేట్ల సున్నితత్వం కారణంగా బ్యాంకింగ్ స్టాక్స్ అత్యధిక లాభాలను చవిచూడగా, పెరిగిన దిగుమతి సుంకాలు, చైనా నుంచి అనుకూలమైన తయారీ డేటా కారణంగా మెటల్ స్టాక్స్ లాభపడ్డాయని మార్కెట్ నిపుణులు తెలిపారు. నిఫ్టీ 50 24,350 నిరోధ స్థాయి పైన ముగిసింది, ఇది సానుకూల పరిణామం. ఇది రోజువారీ చార్టులలో బుల్లిష్ క్యాండిల్ ను ఏర్పరుస్తుంది. ఇంట్రాడే ఛార్టులలో అధిక దిగువ నిర్మాణం కనిపిస్తుంది. ఇది ప్రస్తుత స్థాయిల నుండి మరింత అప్ ట్రెండ్ కు మద్దతు ఇస్తుంది.డే ట్రేడర్లకు సూచనలు"డే ట్రేడర్లకు 24,350, 24,250 కీలక సపోర్ట్ జోన్లుగా ఉంటాయి. సూచీ ఈ స్థాయిలకు ఎగువన ట్రేడవుతున్నంత కాలం బులిష్ సెంటిమెంట్ మార్కెట్ 24,600-24,625కు పెరగవచ్చు. 24,350 దిగువకు పడిపోతే ట్రేడర్లు తమ లాంగ్ పొజిషన్ల నుంచి వైదొలగడానికి మొగ్గుచూపవచ్చు" అని కోటక్ సెక్యూరిటీస్ ఈక్విటీ రీసెర్చ్ హెడ్ శ్రీకాంత్ చౌహాన్ తెలిపారు. సూచన: పై అభిప్రాయాలు, సిఫార్సులు వ్యక్తిగత విశ్లేషకులు, నిపుణులు, బ్రోకరేజీ సంస్థలవి, హెచ్ టీ తెలుగు వి కాదు. ఏదైనా పెట్టుబడి నిర్ణయాలు తీసుకునే ముందు సర్టిఫైడ్ నిపుణుల ను సంప్రదించాలని మేము పెట్టుబడిదారులకు సలహా ఇస్తున్నాము

# స్నాప్ డ్రాగన్ 8 ఎలీట్ చిప్ తో బెస్ట్ పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ 'ఐక్యూ 13' లాంచ్

**హైదరాబాద్ :**ఐక్యూ తన ఫ్లాగ్ షిప్ స్మార్ట్ ఫోన్ ఐక్యూ 13 ను మంగళవారం, డిసెంబర్ 3వ తేదీన భారత్ లో లాంచ్ చేసింది. రియల్ మీ జీటీ 7 ప్రో తర్వాత క్వాల్ కాం స్నాప్ డ్రాగన్ 8 ఎలీట్ ప్రాసెసర్ పై పనిచేసే రెండో ఫోన్ ఈ ఐక్యూ 13.ఐక్యూ 13 ధరఐక్యూ 13 12/16 జీబీ ర్యామ్, 256/512 జీబీ యూఎఫ్ఎస్ 4.1 స్టోరేజ్ వేరియంట్లలో లభిస్తుంది. లెజెండ్ (వైట్), నార్డో గ్రే అనే రెండు కలర్ వేరియంట్లలో ఈ ఫోన్ అందుబాటులో ఉంది.12 జీబీ/256 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధరను రూ.54,999గానూ, 16 జీబీ/512 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధరను రూ.59,999గానూ నిర్ణయించారు. ఎస్బీఐ, హెచ్డీఎఫ్సీ కార్డులపై రూ.3,000 ఇన్స్టంట్ డిస్కౌంట్ పొందవచ్చు. ఐక్యూ 13 స్పెసిఫికేషన్లు8.13 ఎంఎం మందం, 213 గ్రాముల బరువుతో ఐక్యూ 13 స్మార్ట్ ఫోన్ వస్తుంది. కెమెరా ఐలాండ్ అంచుల చుట్టూ ఆర్జిబి హాలో లైట్ ఉంది. దీనిని ఛార్జింగ్,




నోటిఫికేషన్లు, కాల్స్, సంగీతం వినడంతో సహా వివిధ సందర్భాలకు పర్సనలైజ్ చేసుకోవచ్చు. ఈ స్మార్ట్ ఫోన్ 6.82-అంగుళాల 8 టి ఎల్టిపిఓ 2.0 అమోలెడ్ డిస్ప్లే ఉంది. ఇంతకు ముందు చెప్పినట్లుగా, ఐక్యూ 13 లేటెస్ట్ క్వాల్కామ్ స్నాప్డ్రాగన్ 8 ఎలీట్ ఎస్ఓసితో పనిచేస్తుంది. ఇది అడ్రినో 830 జిపియుతో జతచేయబడి ఉంది. 144 ఎఫ్ పీఎస్ గేమ్ ఫ్రేమ్ ఇంటర్ పోలేషన్, 2కే సూపర్ రిజల్యూషన్ కలిగిన ఈ ఫ్లాగ్ షిప్ డివైజ్ ను ఐక్యూ తన సొంత సూపర్ కంప్యూటర్ చిప్ క్యూ2 చిప్ సెట్ తో రూపొందించింది.50 ఎంపీ ట్రిపుల్ కెమెరాఆప్టిక్స్ విషయానికొస్తే, ఐక్యూ 13లో 50 మెగాపిక్సెల్ సోనీ ఐఎంఎక్స్ 921 ప్రైమరీ సెన్సార్, 50 మెగాపిక్సెల్ అల్ట్రా వైడ్ యాంగిల్ లెన్స్, 50 మెగాపిక్సెల్ సోనీ ఐఎంఎక్స్ 816 టెలిఫోటో లెన్స్ తో ట్రిపుల్ కెమెరా సెటప్ ఉంది. ముందువైపు సెల్ఫీలు, వీడియో కాలింగ్ అవసరాలను తీర్చే 32 మెగాపిక్సెల్ కెమెరా ఉంది. ఐక్యూ 13లో 6,000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది.ఇది 120 వాట్ ఫాస్ట్ ఛార్జర్ తో కేవలం 30 నిమిషాల్లో 1-100 శాతం వరకు వెళ్తుంది. ఆండ్రాయిడ్ 15 ఆధారిత లేటెస్ట్ అందిస్తోంది.

# మద్నూర్ లో ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం స్థల పరిశీలన



మద్నూర్: డిసెంబర్ 03, కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజ కవర్గానికి మంజూరైన నూతన ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణం కోసం మద్నూర్ మండలంలో మంగళవారం రోజున పంచా యతీరాజ్ డిప్యూటీ ఈఈ మధు బాబు, రెవెన్యూ అధికారులు కలిసి స్థలాన్ని పరిశీలించారు. స్థల పరిశీలన అనంతరం పై స్థాయి అధికారులకు నివేదిక పంపుతామని తెలిపారు. ఆయనతో పాటు ఎంపీడీవో, తహశీల్దార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దరాస్ వార్ సాయిలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిహెచ్.హన్మండ్లు, కొండ గంగాధర్,మాజీ మండల అధ్యక్షులు వట్నాలు వార్ రమేష్, సంతోష్ మేస్త్రి,మహేష్,సురేష్,నాయకులు తదితరులు, ఉన్నారు.


# బెజ్జూర్ పిహెచ్సి ముందు ఆశాల ధర్నా



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా. బెజ్జూర్ : బెజ్జూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలు పెండింగ్ బిల్లులు చెల్లించాలని ధర్నా నిర్వహించారు.లేప్రసి, పల్స్ పోలియో పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. రేపు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వ హించనున్నట్లు తెలిపారు. రెండు రోజులు విధులు నిర్వహించకుండా నిరసన చేస్తున్నట్లు వెల్లడించారు.

# ఎమ్మెల్సీ దండే విట్టల తో కలిసి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన సిర్పూర్(టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు

సిర్పూర్ టౌన్, డిసెంబర్ 3, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని మండల పరిష త్ కార్యాలయంలో తహసీ ల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ/ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్ర మానికి సిర్పూర్(టి) ఎమ్మె ల్యే పాల్వాయి హరీష్ రావు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ దండే విట్టల్ లతో కలిసి 91మంది లబ్ధిదారుల కు కళ్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కులను పం పిణీ చేసిన సిర్పూర్(టి) శాసనసభ్యులు పాల్వాయి హరీష్ రావు మాట్లా డుతూ!ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా కల్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామని,ప్రజలందరు దీన్ని సద్వినియోగం చేసు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్,ఎంపీడీఓ సత్య నారాయణ,వివిధ రాజ కీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వైఫల్యాలపై బీజేపీ ఛార్జ్ షీట్ విడుదల, పత్రిక సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

వరంగల్: డిసెంబర్ 3, వరంగల్ రత్న హోటల్ లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి సూచన మేరకు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వైఫల్యాలపై బీజేపీ ఛార్జ్ షీట్ విడుదల మరియు పత్రిక సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మరియు అతిథులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6



గ్యారెంటీలు 66 మోసాలతో పాలన చేస్తుందని, తెలంగాణలో ప్రజలు మార్పు కోసం వేటు వేసి అధికారాన్ని అందిస్తే 420 హామీల పేరిట మోసం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయ్యింది కానీ తెలంగాణ ఎలాంటి అభివృద్ధిని నోచుకోలేదు అని తెలియచేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వైఫల్యాలపై బీజేపీ ఛార్జ్ షీట్ ను విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ , మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ , వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు , జిల్లా సభ్యత్వ ప్రాముఖ్ కుసుమ సతీష్ , నర్సంపేట నియోజకవర్గం కంటెస్టెడ్ పుల్లారావు , జిల్లా చార్జ్ షీట్ ఇన్చార్జి రత్నం సతీష్ షా , కో-ఇన్చార్జి జలగం రంజిత్ , జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ , మల్లాడి తిరుపతిరెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా శ్రీనివాస్ , జిల్లా పదాధికారులు, జిల్లా మోర్చా అధ్యక్షులు, బీజేపీ నాయకులు, మేధావులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే వివరాలను నమోదు చేయిస్తున్న సిర్పూర్ (టి) ఎంపీడీవో, పి.సత్యనా రాయణ



సిర్పూర్ : డిసెంబర్ 3, : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండల అభివృద్ధి అధికారి పి.సత్య నారాయణ ఆధ్వర్యంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలు నమోదు మండల కేంద్రం లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల కాగజ్నగర్ పై ఎస్సీ బాలికల వసతి గృహ భవనం లోని ఎన్యూమానిటర్లు మండల పంచా యతీకార్యదర్శులతో కలిసి కుటుంబ సమగ్ర సర్వే వివరాలు కంప్యూడికరిస్తున్న ఎంపీడీవో పి.సత్యనారాయణ మాట్లాడుతూ సమయం లేకపోవడం వల్ల ఆన్లైన్ నమోదు చేస్తున్న వివరాలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకతతో,జవాబు దారిత నంతో అధికారులతో ఆన్లైన్ చేయిస్తున్నామని అన్నారు. మండల కేంద్రంలోని కుటుంబ సమగ్ర సర్వే పూర్తి వివరాలు రెండు మూడు రోజులలో కంప్యూటరికరణ పూర్తవుతుందని అధి కారు లం తా ఆన్లైన్లో బిజీబిజీగా ఉన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీల కార్యద ర్శులు ఉపాధ్యాయులు మండల పరిషత్,గ్రామ పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొటున్నారు.

## ఆశ్రమ పాఠశాల హెచ్ఎం ను సస్పెండ్ చేయాలి...

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ పిఓ మధుకర్ కి వినతి పత్రం



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: డిసెంబర్03: : కౌటాల మండలం మొగడ్ దగడ్ ఆశ్రమ పాఠశాల హెచ్ఎం ను సస్పెండ్ చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ పిఓ మధుకర్ కి వినతి పత్రం అందజేశారు. అదనపు కలెక్టర్ పాఠశాల తనిఖీలో కుళ్లిపోయిన కోడిగుడ్లు, పాడైన ఆలుగడ్డలు, దర్శనం ఇవ్వడంతో పాటు విద్యార్థులకు పప్పుకు బదులుగా నీళ్ల సాంబారు పెట్టడం జరిగిందని, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి వారిని వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కి 30వ తేదీన వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, నేటికి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, వెంటనే ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుడిసెల కార్తీక్, గేడెంటికానంద్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినాకర్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగఫలం తెలంగాణ రాష్ట్రం

ఓదెల : డిసెంబర్ 3 :పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూర్ లో తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన



త్యాగధనులు ఎందరో అని మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడైన కాసోజు శ్రీకాంతచారి మరణం యావత్ దేశాన్ని ఆలోచింపజేసింది అని అన్నారు. తెలంగాణ ఉద్యమం అనగానే మొదట గుర్తుకొచ్చేది అమరుల త్యాగం అని ప్రపంచ చరిత్రలో ఎక్కడా జరుగని విధంగా తెలంగాణ ప్రాంత విముక్తి కోసం , ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటం చేసిన చరిత్ర ఈ తెలంగాణ గడ్డ అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి అన్ని విధాల ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శంకర్ , రాజు , కందుల సదాశివ్ , సామ రాజేందర్ , కొమురయ్య , బండారి చంద్రయ్య , కందుల అశోక్ పటేల్ , శంకరయ్య , మోహన్ రెడ్డి , మధ్యల సంజీవ్ , కర్ర శ్రీనివాస్ రెడ్డి , మారం రమేష్ , సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ మహా యజ్ఞంలో పాల్గొన్న ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి



గుర్రంపోడు: డిసెంబర్ 03, :నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం తేనెపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామిమహా యజ్ఞం ఒడిత్య నాగరాజు గురుస్వామి, తేనెపల్లి గ్రామ స్వాములు, గ్రామస్తుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందుర్ జై వీర్ రెడ్డి పాల్గొని అంజనేయ స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి యజ్ఞాన్ని జయరాం గురుస్వామితో కలిసి ప్రారంభించారు. అనంతరం మాజీ ఎంపీపీ, చనమల మాధవి జగదీశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రజిత ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి లు,మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మండల నాయకులు, మండల యువ నాయకులు, మండల ఎస్సీ సెల్ నాయకులు, ఎస్ టి సెల్ నాయకులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా అంగోతు వీరాసింగ్ నియామకం



చెన్నారావుపేట,3 డిసెంబర్

వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలానికి చెందిన అంగోతు వీరాసింగ్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి గార్ల ఆదేశాల మేరకు నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు నందగిరి రజనీకాంత్(అడ్వకేట్) అందజేశారు.మండలంలోని ధర్మతండాకు చెందినటువంటి మంగ్యనాయక్-ద్యాలమ్మ కుమారుడు వీరాసింగ్ 20 మార్చ్ 1982లో జన్మించారు.2001లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా మరియు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.నూతన గ్రామపంచాయతీ ఏర్పాటలో భాగంగా ధర్మతండా తొలి సర్పంచిగా 2019లో ఎన్నికయ్యారు. 2009 నుండి తెలంగాణ మలిదశ పోరాటంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేశారు. ఉద్యమంలో అనేకసార్లు అరెస్టులు, బైండోవర్స్, లాటిదెబ్బలు తూటాలకు భయపడకుండా తెలంగాణ ఉద్యమంలో భాగంగా అనేక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా నియామకమైన వీరసింగ్ మాట్లాడుతూ: సోదర సమానులైన ఉద్యమకారుల కోసం పోరాడడానికి ఈ అవకాశాన్ని అందించిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ నందగిరి రజినీకాంత్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీకాంతాచారి కి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు



గుర్రంపోడు: డిసెంబర్:03 :తెలంగాణ మలిదశ ఉద్యమ అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా గుర్రంపూడ్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు ఆయనకు నివాళులు ర్పించారు కేసీఆర్ అరెస్టును ఉద్యమకారులపై ప్రభుత్వ అణచివేతను సహించలేక ఆత్మబలి దానం చేసుకున్న తెలంగాణ అమరుడు శ్రీకాంత్ చారి ఆ దృశ్యాలు నేటికి తెలంగాణ ప్రజల గుండెల్లో జై తెలంగాణ నినాదాలు రగిలిస్తూనే ఉంటాయి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు మేకల వెంకట రెడ్డి,సిరాజ్,కామల్ల రాములు,ఆవుల కృష్ణ, మహేందర్,కొండ్రపల్లి గిరి ,సైదిరెడ్డి, యాదయ్య,వెలుగు శంకర్, మేడి లింగయ్య, బిక్షపతి, గణేష్,మల్లయ్య, లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతలకు పసుపు,కుంకుమ సమర్పణ



మన్యం పార్వతీపురం జిల్లా,సాలూరు, డిసెంబరు 3 సాలూరు పట్టణం లో కొలువై ఉన్న గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండుగ 2025 వ సంవత్సరం మే నెల 18,19,20 తేదీలలో జరిపించుటకు సాలూరు గ్రామ దేవతల అనువంశిక ధర్మకర్త అయిన టువంటి విక్రమచంద్ర సన్యాసి రాజు (యువరాజు), రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి , మాజీ ఎమ్మెల్యే అర్.పి.భంజ్ దేవ్ , గ్రామ పెద్దల సమక్షంలో గ్రామ దేవత పండుగ చేయుటకు నిర్ణయించడమైనది. శ్రీ శ్యామలాంబ తల్లి అమ్మవారి అక్కాచెల్లెళ్ళు అయినటువంటి శ్రీ దేశమ్మ తల్లికు, శ్రీ ముత్యాలమ్మ తల్లి కు, శ్రీ కొత్తమ్మ తల్లికు, శ్రీబంగారమ్మ తల్లి పసుపు, కుంకుమలు ఇచ్చి చూపుట మన పూర్వీకుల నుండి ఆచారంగా వస్తోంది. అందుకు అనుగుణంగా అనగా డిసెంబరు 3 వ తేది మంగళవారం ఉదయం 6గంటల 30 నిమిషాలకు పైన పేర్కొన్న అమ్మవార్లకు ముహూర్తం ప్రకారం ఆలయ అనువంశిక ధర్మకర్త యువరాజు పసుపు,కుంకుమలు ఇచ్చుట ప్రారంభించి సమర్పించడమైనది.ఈ కార్యక్రమంలో యువరాజు ,నిమ్మాది తిరుపతిరావు (చిట్టి), ఆక్యాన అప్పారావు,కొనిసి చిన్ని,మండల ఈశ్వరరావు, అల్లు అప్పయ్యమ్మ,వైకుంటపు గణేష్,డబ్బి కృష్ణ , కె. భీమారావు పాల్గొన్నారు.

# అన్నివేళలా ఆదుకుంటాం

## కాంగ్రెస్ పార్టీ నాయకులు





గార్ల: డిసెంబర్ 3 :గార్ల పట్టణంలోని బెస్త బజారుకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాముని శ్రీనివాస్ తండ్రి కీర్తిశేషులు కొమరయ్య కుటుంబానికి దిశదినకర్మకు సొసైటీ చైర్మన్ శ్రీ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆర్థిక సహాయం చేయగా,గార్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ హత్తిరామ్ నాయక్ 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్, షైక్ యాకూబ్ పాషా, కోల కుమార్, శీను, పాలేరు వెంకటేశ్వర్లు, ఇస్లావత్ రావోజి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గంగావత్ లక్ష్మణ్ నాయక్



గార్ల: డిసెంబర్ 3 :గార్ల మండలం పెద్ద కృష్ణాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గార్ల మండల సొసైటీ వైస్ చైర్మన్ గంగావత్ లక్ష్మణ్ నాయక్ ప్రారంభించరు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే వరి ధాన్యం అమ్మి గిట్టుబాటు ధర పొంది, ప్రభుత్వం బోనస్ గా ఇస్తున్న 500 రూపాయలు (ప్రతి కింటకు ) తీసుకోవాలని, దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ప్రతి వ్యక్తికి చెందే విధంగా చేయాలని, అకాల వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతుకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ మేఘన, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం... పలు కీలక అంశాల పై నిర్ణయాలు



**అమరావతి: డిసెంబర్ 03,** :సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీ ముగిసింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గిరిజన ప్రాంతాల్లో పీఎం ఆవాస్ యోజన గిరిజన గృహ పథకం అమలుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పీఎం ఆవాస్ యోజన 1.0 కింద గృహాల నిర్మాణానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గత ఐదేళ్లలో నిర్మాణం ప్రారంభం కాని ఇళ్లను రద్దు చేసే అంశంపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఇరిగేషన్ శాఖలో జీవో 62 అమలుపై కేబినెట్‌లో చర్చించారు. ఏపీ ఆయుర్వేద, హోమియోపతిక్ మెడికల్ ప్రాక్టిషనర్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఇంటిగ్రేటెడ్ టూరిజం పాలసీ 2024-29కు కేబినెట్ ఆమోదం తెలిపింది.2024-29 స్పోర్ట్స్ పాలసీలో మార్పు చేర్పులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఏపీ మారిటైమ్ పాలసీ ఆమోదం:ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గ్లోబల్ కేపబులిటీ సెంటర్స్ పాలసీ 4.0కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ టెక్స్‌టైల్స్ గార్మెంట్ పాలసీ, ఏపీ మారిటైమ్ పాలసీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ సీఆర్డీఏ అథారిటీ ఆమోదించిన 23 అంశాలకు మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిసెంబర్ 15న పొట్టిశ్రీరాములు వర్ధంతి ని ఆత్మార్పణ సంస్మరణ దినం గా నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది.

# హరీశ్‌రావుపై కేసు అప్రజాస్వామికం.. ఖండించిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి



**హైదరాబాద్** :మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుపై కేసులును పెట్టడాన్ని జనగామ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఖండించారు. బీఆర్ఎస్ నేతపై కేసు పెట్టడం అప్రజాస్వామి కమన్నారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ఏడాదికాలం పూర్తి అయినా క్రమంలో తెలంగాణ ప్రజలకు ఏం చేయలేకపోయాడని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలకు అండగా నిలుస్తున్న హరీశ్‌రావుపై కావాలనే కేసు నమోదు చేశారన్నారు. ఇలాంటి కక్షపూరిత చర్యలను ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు.కాంగ్రెస్ పరిపాలనలో అకృత్యాలు నిత్య కృత్యమయ్యాయని, రేవంత్ సర్కారు కేసులకు, బెదిరింపులకు బీఆర్ఎస్ నేతలెవరూ భయపడరన్నారు. పది, పదిహేనేళ్లు ప్రజాక్షేత్రంలో ఉంటూ పోరాడిన చరిత్ర బీఆర్ఎస్‌దని.. ప్రజలకు న్యాయం జరిగే వరకూ పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలన వైఫల్యాలను బట్టబయలు చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. హరీశ్‌రావు కాలిగోటికి సరిపోని వ్యక్తి.. సిద్దిపేటకు చెందిన చోటామోటా కాంగ్రెస్ నాయకుడితో ప్రభుత్వం అక్రమ కేసు పెట్టించిందన్నారు. కేసులు, పోరాటాలు బీఆర్ఎస్ నాయకులకు కొత్తకాదని, ఇలాంటి కక్షపూరిత చర్యలు మానుకోవాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు.

# శ్రీశైలం దేవస్థానం ఈవోగా ఎం శ్రీనివాసరావు.. ఉత్తర్వులు జారీ చేసిన సర్కారు



**శ్రీశైలం** : ప్రముఖ జ్యోతిర్లింగం, శక్తిపీఠ క్షేత్రమైన శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం ఈవోగా ఎం శ్రీనివాసరావు నియామకమయ్యారు. దేవాదాయశాఖలో డిప్యూటీ కలెక్టర్‌గా ఉన్న ఆయనను ప్రభుత్వం ఈవోగా నియమిస్తూ దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఏడాది పాటు డిప్యూటేషన్‌పై ఈవోగా కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. కొత్త ఈవో శుక్రవారం బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం శ్రీశైలం దేవస్థానం ఈవోగా చంద్రశేఖర్ ఆజాద్ కొనసాగుతున్నారు. ఆయన నవంబర్ 15న బదిలీ చేసింది. అంతకు ముందు ఆయన రాయలసీమ ఆర్‌జేసీగా పని చేస్తుండగా.. శ్రీశైలం దేవస్థానం ఈవోగా పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో ఆయన నవంబర్ 15న ఈవోగా బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు ఈవోగా పెద్దిరాజు కొనసాగారు. ఆయనను కూటమి ప్రభుత్వం బదిలీ చేసింది. అసిస్టెంట్ కమిషనర్‌గా ఉన్న చంద్రశేఖర్‌రెడ్డికి ఆలయ ఇన్‌చార్జి ఈవోగా నియమించిన విషయం తెలిసిందే.

# మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ పోలీసులు ఎందుకు పాల్గొన్నారు.. సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసిన సీపీఐ

**ములుగు** :ములుగు జిల్లా చల్పాక సమీపంలో మావోయిస్టులపై జరిగింది ముమ్మాటికీ బూటకపు ఎన్‌కౌంటరేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. ఆ ఎన్‌కౌంటర్‌పై ప్రభుత్వం వెంటనే జుడీషియల్ ఎంక్వైరీ వేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. ప్రశ్నించే వాళ్లకు బతికే స్వేచ్ఛ లేదా అని ప్రశ్నించారు.2026 నాటికి మావోయిస్టులను తుడిచిపెడతామని కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటించడంలోని అర్థం ఏమిటని? కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. ప్రశ్నించే వారికి స్వేచ్ఛ లేదా? వారిని బతకనివ్వరా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మావోయిస్టులు పరిమిత సంఖ్యలోనే ఉండవచ్చుని, కానీ వారితో పాటు కమ్యూనిస్టులందరి భావజాలం ప్రశ్నించడమేనని, ప్రశ్నించే వారందరినీ చంపేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. అసలు రాష్ట్రంలో జరుగుతున్న ఎన్‌కౌంటర్లు తెలంగాణ ప్రభుత్వానికి తెలిసి జరుగు తున్నాయా? తెలియక జరుగుతున్నాయా? అని ప్రశ్నించారు.ఛత్తీస్‌గఢ్ -తెలంగాణ సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ పోలీసులు ఎందుకు పాల్గొన్నారని కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. ఇందుకు ప్రభుత్వం బాధ్యత వహించి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



ఒకవేళ తెలియకుండా జరిగితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకుని జరుగుతున్న పరిణామాలపై సమీక్షించాలని సాంబశివరావు సూచించారు. దేశంలో మానవ హక్కుల పరిరక్షణలో అత్యున్నత న్యాయవ్యవస్థ భాగస్వామ్యం కావాలని, పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగిన సంఘటనలను న్యాయవ్యవస్థ సుమోటోను బాధ్యతగా తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. న్యాయవ్యవస్థ పట్టించుకోనట్లయితే దేశంలో మానవ హక్కులకు స్థానం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు

# పారదర్శకత జవా బుదారీతనం కోసమే సమాచార హక్కు చట్టం-2005

**తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ ను నియమించండి**

**సమాచార హక్కు చట్టం 2005,ఆక్టివిస్ట్ సొసైటీ జిల్లా అధ్యక్షులు జాదవ్ విజయ్ కుమార్**



**లింగాపూర్ డిసెంబర్ 3,** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ లో సమా చారహక్కు చట్టం-2005, ఆక్టివిస్ట్,సోసైటీ జిల్లా అధ్య క్షులు జాదవ్ విజయ్ కుమార్ మాట్లాడుతూ! పారదర్శకత జవాబు దారి తనం కోసమే సమాచార హక్కు చట్టం - 2005 భార తదేశంలో అమలులోకి వచ్చిందని అన్నారు. మంగళవారం లింగాపూర్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం చేసిన ప్రతి పనిని ప్రజలు తెలుసుకునేందుకు ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు అమలు విధానా న్ని,నిధుల ఖర్చుల వివ రాలు తెలుసుకునేందుకు పారదర్శకత జవాబుదారీ తనం కొరకు ప్రజలు ప్రశ్నిం చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వజ్ర ఆయుధమే సమాచార హక్కు చట్టం- 2005 అని అన్నారు,భారత ప్రభుత్వం పార్లమెంటు ద్వారా 12 అక్టోబర్ 2005 తేదీన సహా చట్టాన్ని దేశమంతట అమలులోకి తెచ్చిందని అన్నారు,2005 సంవత్స రం ముందు ప్రభుత్వ కా ర్యాలయం నుంచి ఏదైనా సమాచారం తీసుకోలేని ప రిస్థితి ప్రజలకు ఉండేదని న్నారు, ప్రజలు సమా చారం అడిగితే నీకెందుకు సమాచారం అనే ధోరణి ప్రభుత్వ కార్యాలయాలలో ఉండేదన్నారు, కానీ నేడు సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని నిర్ణీత గడువులోపు తీసు కునే అవకాశం కలదని అన్నారు,సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 6(1) దరఖాస్తు చేసుకుంటే, సెక్ష న్ 7(1)ప్రకారం30 రోజు లలో సమాచారం ఇవ్వా లని, వ్యక్తి ప్రాణానికి లేదా స్వేచ్ఛకు సంబంధించినది అయితే దరఖాస్తు అందిన 48 గంటల్లోపు సమాచా రం ఇవ్వాలని,కోరిన సమా చారం సెక్షన్ 4(4)ప్రకారం స్థానిక అధికారి భాషలో ఇవ్వాలని, నిర్ణీత గడువు లో సమాచారం ఇవ్వనట్ల యితే సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ చేసుకోవా లి, మొదటి అప్పీల్ నిర్ణీత గడువులో సమాచారం ఇవ్వనట్లయితే రెండవా అప్పీల్ సెక్షన్19(3) ప్రకా రం రాష్ట్ర సమాచార కమి షనర్ కు చేయవచ్చు అన్నారు,పారదర్శకత జవాబుదారితనమే లక్ష్యం గా వచ్చిన ఈ సహా చట్టం పకడ్బందీగా అమలు కావా లంటే ప్రతి ప్రభుత్వ కార్యా లయాల్లో సెక్షన్ 4(1)(బి ) ప్రకారం స్వచ్ఛందంగా 17 అంశాలు తెలిపాలని అన్నారు.ప్రభుత్వ యం త్రాంగం అధికారులు సహా చట్టంలోని సెక్షన్ (4) నీ అమలు చేస్తే పౌరులు సమాచారం కోసం దరఖా స్తులు చేయాల్సిన అవస రం ఉండదు,కొన్నిచోట్ల ఉన్నప్పటికీ అసంపూర్తిగా నే ఉన్నాయని దీనితో దరఖాస్తుదారులు ఎవరికి దరఖాస్తు చేయాలో అర్థం కావడం లేదన్నారు,పార దర్శకత ఎలా అమలు అవుతుందో ఇక్కడే అర్థ మవుతుందన్నారు,అధి కారులు చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం ప్రజలకు సహా చట్టంపై అవగాహన కని పించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలి కానీ నిర్ల క్ష్యం వహిస్తుందన్నారు, దరఖాస్తుదారులకు నిర్ణీత సమా చారం ఇవ్వడం లేద న్నారు,సమాచార దరఖా స్తు దారులు వివరాలను బహిర్గత చేస్తున్నారని అన్నారు, ప్రత్యక్షంగా పరోక్షంగా చట్టాన్ని నీరు గారించేందుకు ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు ప్రయత్నిస్తుందన్నారు, అట్టి అధికారులపై రాష్ట్ర సమాచార కమిషన్ నందు కమిషనర్లు కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకో వడంలో విఫలం అవుతుం న్నారని ,నామమా త్రంగానే విచారణ చేపట్టి చేతులు దులుపుకుంటున్నదన్నారని సమాచార హక్కు చట్టా న్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నా రు,మేధావులు,విద్యా వేత్త లు,సహా చట్టం కార్య కర్తలు చట్టాన్ని కాపాడుకుంటూ నే, చట్ట బలోపేతానికి ప్ర జలకు అవగాహన కల్పిం చేందుకు కృషి చేయాలన్నా రు, ప్రభుత్వ కార్యాలయా లలో పనులు చేపించుకు నేందుకు సమా చారాన్ని తీసుకునేందుకు సామాన్య ప్రజానీకం పక్షాన ఉన్న ఏకై క చట్టంసమాచార హక్కు చట్టం అని అన్నారు,

చట్టం బలోపేతంలో రాష్ట్ర సమాచార కమిషన్ కిలిక పాత్ర పోషిస్తుంది, ఒక మాటలో చెప్పాలంటే చట్టానికి రక్షణ కవచంల రాష్ట్ర సమాచార కమిషన్ ఉంటుందని అనడంలో సందేహం లేదు, రాష్ట్ర సమాచార కమిషన్ పూర్తిగా ఏర్పాటు సమాచార హక్కు చట్టం అమలు విధాన పరిస్థితి రాష్ట్రంలో ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు, తెలంగాణ రాష్ట్రంలో సమాచార కమిషన్ 2017 సెప్టెంబర్ లో ఏర్పడింది, ప్రధాన సమాచార కమిషనర్ గా డాక్టర్ రాజా సదరం, కమిషనర్ గా బుద్ధి మురళిని నియమించారు,2020 ఆగస్టులో ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ రాజసదరం పదవి విరమణ చేయగా, వారి స్థానంలో బుద్ధ మురళి ప్రధాన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 2022 సెప్టెంబర్ లో పలువురు రాష్ట్ర సమాచార కమిషనర్లను నియమించబడ్డారు కానీ వీరందరి పదవీకాలం 2023 ఫిబ్రవరిలో ముగియడం జరిగిందిఅప్పుడు నుండి నేటి వరకు రాష్ట్రంలో సమాచార కమిషనర్లను ఏర్పాటు చేయలేదు.రాష్ట్ర సమాచార కమిషనర్ ఏర్పాటు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని గతంలో సూచించడం జరిగింది. ప్రభుత్వం 2023 జూన్ లో కమిషనర్ ఏర్పాటు కొరకు నోటిఫికేషన్ ఇచ్చిన ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదు. తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్లు ను త్వరగా నియమించాలని కోరారు.ఈ కార్యక్రమం లో జాదవ్ ఈశ్వర్, బానోత్ కవిందర్, బానోత్ అంబాజీ పాలుగోన్నారు.

# ప్రజల హృదయాల్లో నిలిచిన నాయకుడు మాదాసి ఎర్ర సాంబయ్య

**నాగయ్య పల్లె అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివి**

**యువత ఎర్ర సాంబయ్యను ఆదర్శంగా తీసుకోవాలి**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**

**ఎర్ర సాంబయ్య కు సంబంధించిన ప్రజా నాయకుడు పుస్తకం ఆవిష్కరణ**



**హనుమకొండ : డిసెంబర్ 3,** :భౌతికంగా లేకపోయినా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా గూడుకట్టుకొని ఉన్న నిజమైన ప్రజానాయకుడు మాదాసి ఎర్ర సాంబయ్య అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ హనుమకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు. మంగళవారం హనుమకొండలో ప్రముఖ న్యాయవాది,అసైన్డ్ భూమి సమితి(ఏబిఏస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ తో కలిసి ఎర్ర సాంబయ్య జీవిత చరిత్రకు సంబంధించిన ప్రజానాయకుడు పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు మండలం నాగయ్య పల్లె గ్రామ మొదటి ఉప సర్పంచ్ గా, వార్డు మెంబర్ గా,విద్యా కమిటీ చైర్మన్ గా,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా, ఇందిరమ్మ కమిటీ చైర్మన్ గా, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా వివిధ హోదాల్లో పనిచేసి పేదలకు ఇల్లు కట్టించి, గ్రామంలో రోడ్లు వేయించి, త్రాగునీటి బావిని మంజూరు చేయించి, గ్రామ అభివృద్ధికి బాటలు వేశాడని,ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలోనే ఆయన కుమారుడు డిబీఏఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ పయనిస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేయడం అభినందనీయం అన్నారు. నేటి యువత మాదాసి ఎర్ర సాంబయ్యను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది అసైన్డ్ సమితి (ఏబిఏస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ దళిత బహుజన ఫ్రంట్ (డిబీఏఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ నాయకులు మహేష్ ప్రియాంక రజినీ తదితరులు పాల్గోన్నారు.

# సిర్పూర్(టి)ప్రత్యేక అవసరాల పిల్లల పాఠ శాలలో అంతర్జాతీయ దీవ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయు రాలు మానస

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి గోపాల్**



**సిర్పూర్ టౌన్ : డిసెంబర్ 3,** : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండల కేంద్రంలోని దివ్యాంగ పిల్లల ప్రత్యేక్య పాఠశాలలో దివ్యాంగ ప్రత్యేక అవసరా లు పిల్లలకు విద్యాబోధన చేస్తున్నటువంటి ఉపాధ్యా యురాలు మానస అధ్యక్ష తన జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినో త్సవ వేడుకల కార్యక్రమానికి మండల విద్యాధికారి వేణుగోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక అవసరాల పిల్లల విద్య బోధన చేస్తున్న ఉపాధ్యాయురాలు మానస మరియు దివ్యా ంగపిల్లలతో కలిసి కేకు కట్ చేసి స్వీట్లు పంచి, అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవ వేడుకలను ఘన ంగా నిర్వహించారు అనంతరం ఉపాధ్యాయురాలు మానస తోపాటు ప్రత్యేక అవసరాల పిల్లలకు ప్రపంచ దివ్యంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల విద్యాధికారి గోపాల్ మాట్లాడుతూ!మనలో ఉన్న లోపాలను చూసి బాధపడ వద్దని బాధను వదిలి ముందడుగు వేయాలని,మీ ప్రతిభను చూస్తే మీరు సకలం గులకు తక్కువేమి కాదని, మీలోని చిన్న లోపాలను చూసుకొని మానసికంగా కుంగి పోవద్దని,కాలు చేతులు లేకున్నా మీ ప్రతిభను బయటకు తీసుకు వచ్చారన్నారు..ఆత్మవిశ్వా సంతోనే అడుగులు వేయా లని, ఆకాశమే హద్దుగా ఎదిగే శక్తి మీసొంతం కావ చ్చుని, ఆత్మ న్యూనత అవసరం లేదని ఆత్మస్థైర్యం తో ముందుకు నడవాలని, అవయవ లోపాలను మన తప్పులుగా భావించి ఆవే దనకు లోను కాకూడదని అన్నారు. కష్టపడి అంగవై కల్యాన్ని జయించాలని, అప్పుడు మీ విజయాన్ని ప్రపంచమే గౌరవిస్తుందని, ఐక్యంగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవసరాల పిల్లల ఉపాధ్యా యురాలు మానస,అంగవై కల్య పిల్లలు,సమగ్ర శిక్ష ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఆరోగ్యం

## – జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్



**సంగారెడ్డి :** క్రీడలతో మానసిక ఆరోగ్యం లభిస్తుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం సంగారెడ్డిలో క్రీడా పోటీలు నిర్వహించారు. సీఎం కప్–2024 2కె రన్, వాలీబాల్ తోపాటు వ్యాయామం నిర్వహించారు. ఐబి నుండి అంబేద్కర్ స్టేడియం వరకు సాగిన 2కే రన్ ను జిల్లా అడిషనల్ కలెక్టర్ అధికారులతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు అధికారులు ఎంతో ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలలో సామూహిక ఉత్తేజాన్ని కలిగించే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఆరోగ్యంతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవడం ప్రస్తుత తరుణంలో అత్యంత అవసరం అని ఆయన తెలిపారు. యువతలో ఉత్తేజాన్ని పెంచే విధంగా ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలన్నారు. ప్రజల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు సిద్ధంగా ఉన్నామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ మనోజ్, సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి, జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి ఖాసీం బేగ్, టి జి ఈ జె ఏ సి చైర్మన్ ఏం డి జావీద్ ఆలీ, ఇతర అధికారులు, వివిధ యువజన సంఘాలు, విద్యార్థులు, ఉత్సాహంగా పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

## – హాజరైన టీజీఐసీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి :** వాసవి మా ఇల్లు సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో టీజీఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, వ్యవస్థాపకులు తోపాజి అనంత కిషన్ అధికారులతో కలిసి సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు 1100 మందికి పంపిణీ చేశారు. సంస్థకు వచ్చిన జాతీయ గుర్తింపు పత్రాన్ని వ్యవస్థాపకుడుకి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి మా ఇల్లు సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత సమయంలో విద్యార్థులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి జగదీష్, సంస్థ ప్రధాన కార్యదర్శి పుల్లూరి ప్రకాష్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్, వర్తక సంగం పట్టణ అధ్యక్షుడు పాండురంగం, కార్యదర్శి మదన్మోహన్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కూన సంతోష్ కుమార్, కౌన్సిలర్ నాగరాజు, టీయూడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

**సంగారెడ్డి :** పట్టణంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మంగళవారం సాయిమాణిక్ నగర్ లో ఆమెటి కృష్ణ (కిట్టు) నివాసంలో బ్రహ్మశ్రీ



గంగాధర శర్మ నిర్వహణ లో హరిహర పుత్ర శ్రీఅయ్యప్ప స్వామి మహా పడి పూజా మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో కాలనీ పరిసరాలు మారుమ్రోగింది. పడిపూజ కార్యక్రమంలో పట్టణంతోపాటు అయ్యప్ప మాల ధార భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అయ్యప్ప మాలధార భక్తుల భజనలు ఆటపాటలతో పూజా కార్యక్రమం నేత్రపర్వంగా సాగింది. ఆమెటి భాస్కర్, నవీన్ గురుస్వామి, రాధిక మెడికల్ రాజు గురుస్వామి, జయప్రకాశ్ గురుస్వామి, పాండు వర్మ గురుస్వామి, కిరణ్ స్వామి, గంగరాజు ,కాలనీ వాసులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన ఉద్యమకారుడు శ్రీకాంత చారి..

**ఆ మహనీయుడు బలి దానంతోనే ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమం..నీలం మధు ముదిరాజ్..**



**పటాన్ చెరు :** మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఆత్మబలిదానంతో ఊపిరులుది ఉద్యమం ఎగిసేలా చేసిన మహనీయుడు శ్రీకాంతాచారి అని మెదక్ పార్లమెంట్ కంటెస్టెంట్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం శ్రీకాంత్ చారి వర్ధంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సాగుతున్న సమయంలో ఉద్యమాన్ని అణచడానికి అప్పటి సమైక్యాంధ్ర పాలకులు పన్నాగాలు చేస్తున్న తరుణంలో తన ఆత్మబలిదానంతో ఉద్యమం నిలబడాలని పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని జై తెలంగాణ నినాదాలతో ఉద్యమకారుల్లో స్ఫూర్తినింపారని కొనియాడారు.

ఆనాడు ఆ మహనీయుడు ఆత్మబలిదానంతో తెలంగాణ సమాజమంతా ఉవ్వెత్తున ముందుకు కదలి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఉద్యమకారుల కుటుంబాలను రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తుందన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి – ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా దివ్యాంగులకు పరికరాల పంపిణీ





**పటాన్ చెరు :** దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం, ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్చెరు సర్కిల్ పరిధిలోని 3 డివిజన్లకు సంబంధించిన 225 మంది దివ్యాంగులకు 17 లక్షల 97 వేల రూపాయలతో కొనుగోలు చేసిన వినికిడి యంత్రాలు, వీల్ చైర్లు, చేతి కర్రలు, ట్రై సైకిళ్లను స్థానిక ప్రజాప్రతినితో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శారీరక లోపాలను అధిగమించి నేడు దివ్యాంగుల సైతం అన్ని రంగాల్లో దూసుకొని వెళ్తున్నారని తెలిపారు. ఆత్మవిశ్వాసానికి ప్రతీక దివ్యంగులని అన్నారు. నియోజకవర్గంలోని దివ్యాంగుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. గతంలో 400 మంది దివ్యాంగులకు నాలుగు కోట్ల రూపాయల సొంత నిధులతో ద్విచక్ర వాహనాలను అందించామని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, సిఐ వినాయక్ రెడ్డి, అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

# 80 శాతం పైగా జనరల్ కేటగిరీ ప్రొఫెసర్లే

**న్యూఢిల్లీ, డిసెంబర్3 :** ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి), ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం)ల అధ్యాపకులలో ఎస్సి, ఎస్టి వర్గాలకు చెందిన వారు చాలా తక్కువ శాతం ఉన్నారు. వీటిల్లో దాదాపు 80 శాతానికి పైగా జనరల్ కేటగిరీకి చెందిన అధ్యాపకులే బోధిస్తున్నారని ఆర్టిఐ (రైట్ టు ఇన్ఫర్మేషన్ – సమాచార హక్కు) ద్వారా వెల్లడైంది. రెండు ఐఐటిలు, మూడు ఐఐఎంల్లో అయితే జనరల్ కేటగిరీ వాటా 90శాతానికి మించిపోయింది. మరో ఆరు ఐఐటిల్లో, నాలుగు ఐఐఎంల్లో జనరల్ వాటా 80–90 శాతం మధ్య వుందని సమాచార హక్కు ద్వారా అందిన సమాచారం తెలియజేస్తోంది. ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఐఐటి, ఐఐఎంల సంస్థల నుంచి తీసుకున్న సమాచారం మేరకు ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఐఐటి, ఐఐఎంల తోపాటు ఇతర విద్యా సంస్థల్లో అధ్యాపకుల పోస్టుల కోసం కేంద్రం రిజర్వేషన్లను కల్పించింది. ఓబిసిలకు 27 శాతం, ఎస్సిలకు 15 శాతం, ఎస్టిలకు 7.5 శాతం మేర రిజర్వేషన్లు ఇచ్చారు. వెనుకబడిన తరగతుల వారికి కేంద్రం అవకాశాలు కల్పించినా ఆచరణలో అవి అమలు కావడం లేదు. ఇండోర్ ఐఐఎంలో 109 పోస్టుల్లో 106 పోస్టులు జనరల్ కేటగిరీలోని వారితోనే నడుస్తున్నాయి. ఈ ఐఐఎంలో ఎస్సి, ఎస్టిలకు చెందిన అధ్యాపకులే లేరని ఆర్టిఐ తెలిపింది. ఇక ఉదరుపూర్లో కూడా 90 శాతానికి పైగానే, ఐఐఎం లక్నోలో కూడా 95 శాతానికి పైగా జనరల్ కేటగిరీకి చెందినవారే అధ్యాపకులుగా ఉన్నారు. ఆరు ఐఐఎంలను పరిశీలించినట్లైతే ఒక్క ఎస్టి కేటగిరికి చెందిన అధ్యాపకులు కూడా లేరు. బెంగళూరు ఐఐఎంలో 85 శాతానికిపైగా జనరల్ కేటగిరీ అధ్యాపకులు ఉన్నారు. అందుకే రిజర్వేషన్లకు తగ్గట్టుగా అధ్యాపకుల్ని నియమించాలని అక్కడ నిరసనలు జరిగాయి. ఐటి ముంబయి, ఐఐటి ఖరగ్పూర్లలో 700కి పైగా అధ్యాపక పోస్టుల్లో 90 శాతం పదవుల్లో జనరల్ కేటగిరిగికి చెందిన వ్యక్తులే ఉన్నారు. మండీ, గాంధీనగర్, కాన్పూర్, గౌహతి, ఢిల్లీ ఐఐటిల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. 80–90 శాతం మేర జనరల్ కేటగిరీ వారే అధ్యాపకులుగా ఇక్కడ ఉన్నారు. మొత్తంగా 13 ఐఐఎంల్లో 82.8 శాతం మంది అధ్యాపకులు జనరల్ కేటగిరీ వారు వుండగా, కేవలం 5 శాతం ఎస్సి, ఒక శాతం ఎస్టి, 9.6 శాతం మంది ఓబిసి, ఆర్థికంగా బలహీనపడిన వర్గాలు (ఇబిసి), వికలాంగుల కోటాలకు చెందినవారు అధ్యాపకులుగా ఉన్నారు. 1 ఐఐటిలో 80 శాతం జనరల్ కేటగిరీ, 6 శాతం ఎస్సి, 1.6 శాతం ఎస్టి, 11.2 శాతం ఓబిసి, ఇబిసి, వికాలాంగుల కోటాలకు చెందిన అధ్యాపకులు ఉన్నారు. మొత్తంగా ఐఐటిల్లో గానీ, ఐఐఎంల్లో గానీ ఇంచుమించుగా ఇదే గణాంకాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఐఐటి, ఐఐఎంలన్నింటిలో ఇదే పరిస్థితి నెలకొందని కూడా చెప్పలేమని ఆర్టిఐ పేర్కొంది. పాట్నా ఐఐటి అధ్యాపకుల్లో 38 శాతం ఓబిసి, ఎస్సీలు 22 శాతం, ఎస్టిలు 13 శాతం, జనరల్ కేటగిరీ 12 శాతం మందే ఉన్నారు. భిలారు, ఇండోర్ ఐఐటిల్లో 50 శాతం మంది జనరల్ కేటగిరీ అధ్యాపకులు ఉన్నారు. జమ్మూలో 51 శాతం జనరల్ కేటగిరీ, 19 శాతం ఎస్సి, 5 శాతం ఎస్టి, 23 శాతం ఓబిసి, 2 శాతం ఇతర కేటగిరీలకు చెందిన వారు అధ్యాపకులుగా ఉన్నారు. ఏడు ఐఐఎంల్లో 256 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆర్టిఐ డేటా తెలిపింది.

# తుప్రాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**మెదక్, నవంబర్ 3:** బైక్‌ను టిప్పర్ ఢీకొట్టడంతో బైకర్ తీవ్రంగా గాయపడ్డారు. దశరథ్ అనే వ్యక్తి బైక్‌పై మున్సిపల్ ఆఫీస్ వైపు వెళ్తున్నారు. అతని వెనకాలే ఓ టిప్పర్ వస్తున్నది. నర్సాపూర్ చౌరస్తా వద్ద టిప్పర్ ఎడమవైపు టర్న్ తీసుకుంటున్నది. అయితే అదేసమయంలో స్ట్రెయిట్‌గా వెళ్తున్న బైక్‌ను గమనించకుండా టిప్పర్ డ్రైవర్ ఎడమవైపు మళ్లారు. దీంతో ద్విచక్ర వాహనంపైనుంచి లారీ వెళ్లిపోయింది. ఈ క్రమంలో బైక్ ట్యాంకర్ పేలడంతో మంటలు చెలరేగాయి. అప్పటికే గాయపడిన దశరథ్‌కు మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు మంటలు ఆర్పివేసి.. అతడిని దవాఖానకు తరలించారు. ఇదంతా సమీపంలో ఉన్న సీసీటీవీ కెమెరాలో రికార్డయింది.

# శ్రీకాంత్‌చారి అమరత్వం ఎంతో గొప్పది : కేటీఆర్

**హైదరాబాద్,నవంబర్ 3 :** శ్రీకాంతాచారి అమరత్వం గొప్పదని, ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కేసీఆర్ అరెస్టును చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతాచారి అగ్నికి అహుతి అయ్యి అమరుడయ్యారని చెప్పారు. ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిందన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఎక్స్ వేదికగా జోహార్లు అర్పించారు. 'శ్రీకాంతాచారి అమరత్వం గొప్పది.

## తెలంగాణ పోరాటంలో శ్రీకాంత్‌చారి సేవలు ఎనలేనివి : హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 3 :** తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నివాళులర్పించారు. అగ్నికి ఆహుతి అవుతూ 'జై తెలంగాణ' అంటూ దిక్కులు పెక్కటిల్లేలా నినదించిన పోరాట యోధుడు శ్రీకాంతా చారి అని చెప్పారు. కేసీఆర్ అరెస్టును, ఉద్యమకారులపై ప్రభుత్వ అణచివేతను సహించలేక ఆత్మబలిదానం చేసుకున్న తెలంగాణ అమరుడని తెలిపారు. జోహార్ శ్రీకాంతాచారి అంటూ ట్వీట్ చేశారు. కెసిఆర్ గారి అరెస్టును, ఉద్యమ కారులపై ప్రభుత్వ అణిచివేతను సహించలేక ఆత్మబలిదానం చేసుకున్న తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా నివాళి. 2009, నవంబర్ 29న ఉద్యమ నాయకుడు కేసీఆర్ ఆమరణ దీక్షకు పూనుకున్నారు. కరీంనగర్ నుంచి సిద్దిపేట దీక్ష స్థలికి వెళ్తుండగా పోలీసులు అరెస్టు చేశారు.

# ఏక్‌నాథ్ సిండేకు డిప్యూటీ సీఎంకు పదవి

## 5న ప్రమాణస్వీకారం

**ముంబై, నవంబర్ 3:** మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటు కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీసే ఖాయంగా తెలిసింది. ప్రస్తుతం ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్న ఏక్‌నాథ్ షిండే .. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టబోతున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. డిసెంబర్ 5న ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని సదరు వర్గాలు స్పష్టం చేశాయి. అయితే, కేబినెట్ కూర్పు ఇంకా పూర్తి కాని కారణంగా.. ఆ రోజు సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంలు మాత్రమే ప్రమాణం చేస్తారని సదరు వర్గాలు తెలిపాయి. సీఎంగా ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌ల ప్రమాణ స్వీకారం ఉంటుందని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది. కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. కూటమిలోని బీజేపీకి 132 సీట్లు, షిండే సేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో అత్యధిక సీట్లు సాధించిన బీజేపీనే ఈసారి సీఎం పదవి చేపట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీసే మహా తదుపరి ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. అయితే, ఇందుకు షిండే వర్గం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఈ కారణంగానే మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటులో జాప్యం జరుగుతున్నట్లు కనిపిస్తోంది.

# ఢిల్లీలోని ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

**న్యూఢిల్లీ, నవంబర్ 3 :** దేశ రాజధాని ఢిల్లీలోని ఓ ఫోమ్ ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈశాన్య ఢిల్లీలోని కరవాల్ నగర్ ఏరియాలో ఈ ప్రమాదం జరిగింది. ఫ్యాక్టరీ నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. స్థానికులు సమాచారం మేరకు ఘటనా ప్రాంతానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పుతున్నారు. అగ్నిప్రమాదం జరిగిందన్న సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకుని ఫైరింజన్‌ల సాయంతో మంటలు ఆర్పుతున్నామని, మంటలు ఇంకా పూర్తిగా అదుపులోకి రాలేదని అగ్నిమాపక సిబ్బంది చెప్పారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

# కృష్ణదాస్ బ్రహ్మచారి బెయిల్ పిటీషన్ వాయిదా

**ఢాకా,నవంబర్ 3 :** బంగ్లాదేశ్‌లో అరెస్టు అయిన చిన్మయి కృష్ణదాస్ బ్రహ్మచారి బెయిల్ పిటీషన్ వాయిదా పడింది. ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు డిఫెన్స్ లాయర్ ఎవరు ముందుకు రాలేదు. దీంతో చిట్టగాంగ్ కోర్టు ఆయన బెయిల్ పిటీషన్‌పై విచారణను వచ్చే ఏడాది జనవరి రెండో తేదీకి వాయిదా వేసింది. కోర్టు రూమ్‌కు ఉదయం 11 గంటలకు డిఫెన్స్ లాయర్ హాజరు కాలేదని, దీంతో బెయిల్‌ను వాయిదా వేస్తున్నట్లు చిట్టగాంగ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి సైఫుల్ ఇస్లామ్ ఆదేశాలు ఇచ్చారు. కృష్ణదాస్ తరపున వాదించేందుకు సిద్ధమైన లాయర్‌ను ఇస్లామిస్టులు చితకబాదినట్లు ఇస్కాన్ ఓ ప్రకనటలో తెలిపింది. ఆ లాయర్ ప్రస్తుతం ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఉన్నట్లు పేర్కొన్నది. బెయిల్ విచారణకు హాజరు అవుతారన్న నేపథ్యంలో సుమారు 70 మంది హిందూ లాయర్లపై కేసులు పెట్టినట్లు బంగ్లాదేశ్ సమ్మిళిత సనాతని జాగ్రన్ జోట్ తెలిపింది. కృష్ణదాస్‌ను డిఫెండ్ చేస్తున్న లాయర్లపై దాడి జరుగుతున్నట్లు ఆ సంస్థ ఆరోపించింది.

# అయోధ్యలో జరుగుతున్న పెండింగ్ పనులు

**లక్నో, నవంబర్ 3 :** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో గల రామ మందిరం సముదాయంలో పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న సూర్య మందిరం, గణేష్ మందిరం, శివ మందిరం, దుర్గా మందిరం, అన్నపూర్ణ మందిర్, హనుమాన్ మందిర్‌ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ మేరకు నిర్మాణాలకు సంబంధించిన చిత్రాలను ఆలయ ట్రస్ట్ తాజాగా విడుదల చేసింది. కాగా, ఆలయ నిర్మాణాన్ని 2025 జూన్‌కు పూర్తి చేయాలని ముందుగా నిర్ణయించారు. కానీ, పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలు సెప్టెంబర్ 2025 వరకు పూర్తి కానున్నట్లు కన్‌స్ట్రక్షన్ కమిటీ చైర్మెన్ నృపేంద్ర మిశ్రా ఇప్పటికే వెల్లడించిన విషయం తెలిసిందే. వర్కర్ల కొరత, బండల పని పూర్తి కాని నేపథ్యంలో.. ఆలయ శిఖర నిర్మాణంలో ఆలస్యం అవుతున్నట్లు చెప్పారు. సుమారు 200 మంది కార్మికులు షార్టేజ్ ఉన్నట్లు ఆయన తెలిపారు. కాగా, ఈ ఏడాది జనవరి 22న రామాలయంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ జరిగిన ఏడాది కావొస్తోంది. ఈ నేపథ్యంలో ప్రాణ ప్రతిష్ఠ వార్షికోత్సవాన్ని జరుపుకోవాలని ట్రస్ట్ నిర్ణయించింది. అయితే, పౌష్ శుక్ల ద్వాదశి కారణంగా జనవరి 22న కాకుండా 11న ప్రాణ ప్రతిష్ఠ వార్షికోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పట్టుదలతో దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలి





**ఖమ్మం జిల్లా** ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్పట్టు దలతో ముందడుగు వేసి దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం స్థానిక టి.ఎన్.జి.ఓస్. ఫంక్షన్ హాల్ లో జిల్లా మహిళా, శిశు దివ్యాంగుల, వయో వృద్ధుల, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి, దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం నింపడానికి క్రీడా పోటీలు దోహదపడతాయని, ఎందులోను మేము ఎవరికి తక్కువ కాదని, ఎల్లప్పుడూ అన్ని రకాల ఆటల పోటీలలో పాల్గొంటూ ఉండాలని, చిన్న, పెద్ద కష్టాలైనా ధైర్యంగా ఎదుర్కొనే గుండె ధైర్యం కలిగినవారని, ఏ కష్టం వచ్చినా కలెక్టర్ గా కాకుండా కుటుంబ సభ్యుడిగా నేను మీకు అండగా ఉంటానని, ఎప్పుడైనా తనను కలవచ్చని తెలిపారు. అర్హత మేరకు ప్రతి ప్రభుత్వ పథకం ద్వారా దివ్యాంగులకు లబ్ధి చేకూర్చేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని, పట్టుదలతో ముందడుగు వేసి దివ్యాంగులు అన్నీ రంగాలలో రాణించాలన్నారు.అనంతరం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సర్దార్ పటేల్ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులను, సర్టిఫికేట్లు, ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ ప్రధానం చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, దివ్యాంగులు, స్వచ్ఛంద సేవా సంఘం ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నార్ణు

# మీకు ధమ్ముంటే బంగళా నుండి బయటికొచ్చి గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ విద్యాలయాల్లోకి వెళ్లండి - శిగ వెంకటేష్ గౌడ్



**నేరేడుచర్ల :** స్థానిక నేరేడుచర్ల పట్టణం పరిధిలోని రామాపురం గురుకాలాన్ని బిఆర్ యస్ వి రాష్ట్ర కార్యదర్శి శిగ వెంకటేష్ గౌడ్ సందర్శించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి స్కూళ్లకు తాళాలు వేసుకుంటెనో, పోలీసులతో మమ్ముల అరెస్టు చేయిస్తేనో మా గురుకుల బాట ఆగుతదనుకుంటే మీ అంత మూరు?లు ఇంకొకరుండరు అని మీరు ఎందుకు నిజాలను దాచిపెట్టాలని అనుకుంటున్నారో ప్రజలకు చెప్పండి. మీరు చెప్పకపోతే వాటిని చెప్పాల్సిన బాధ్యత మా పిల్లలకోసం మా %దీ=ూ్ాఖితీఎ% పై ఉంది అని మీ బంగళాలో బతికే నలుగురి కోసం నలభై మంది పనిచేయొచ్చు కానీ, మా పేద పిల్లలు చదువుకునే హయత్ నగర్ ప్రతిభా పాఠశాలలో 600 మంది విద్యార్థుల స్కూల్ ను శుభ్రం చేయడానికి కేవలం ఒకటే ఒక వృద్ధ మహిళ ను ఎట్ల పెడుతరుఅదీ ఆమెకు టైం కు జీతాలు ఇవ్వకుండరాష్ట్రంలో అత్యంత ప్రతిభావంతులైన పేద పిల్లలను ఎంట్రన్స్ ద్వారా సెలక్టు చేసి వాళ్లకు అవసరమైన ఉపాధ్యాయులను ఇవ్వకపోతే వాళ్ల భవిష్యత్ కు భరోసా ఎవ్వరు? బ్లాక్ అయి అత్యంత దుర్గంధం వెదజల్లుతున్న టాయిలెట్లు ఉంటే విద్యార్థులు కాలకృత్యాలు ఎట్ల తీర్చుకుంటరు? విధిలేక రోజూ బహిరంగ మల విసర్జనకు చీకట్లో ఈ పేద బిడ్డలు భయంభయంగా పోతున్నారు! అడవుల్లో వాళ్లకు ఏమైనా పాములు తేళ్లు కరిస్తే వాళ్ల ప్రాణాలకు మీరు గ్యారంటీ ఇవ్వగలర కుళ్లి పోయిన కూరగాయలతో పిల్లలకు వంటలెట్ల చేస్తరుమీ ఇంట్లో అట్లనే తింటారా యూనిఫాంలు, దుప్పట్లు, బెడ్లు, బూట్లు లేకుండా, రోజూ అడవుల్లో ఈగలు దోమల మధ్య చదవడానికి ఈ పిల్లలు ఏమైనా పశువులా? రేవంత్ రెడ్డి నీకు ధమ్ముంటే బంగళా నుండి బయటికొచ్చి గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ విద్యాలయాల్లోకి వెళ్లండి అని దుయ్య బట్టరు ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ వి రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్ కుమార్, జిల్లా డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీధర్, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ జయబాబు,మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు పట్టణ ప్రధాన కార్యదర్శి,చిత్తలూరు సైదులు, అనంతు శ్రీనివాస్ గౌడ్,ఇనపాల పిచ్చిరెడ్డి,జిలకర రామస్వామి,ఇంజమూరి రాజేష్,పల్లెపంగు నాగరాజు,సుందరయ్య, హుస్సేన్, నందిపాటి గురవయ్య,సత్యనారాయణ,వినాయక రావు,అరె సైదులు,బుడిగే సతీష,భరత్ గౌడ్,అశోక్ నాయక్ కత్తి అనిల్ కుమార్ పాల్గొన్నారు

# ఎయిడ్స్ నివారణ ర్యాలీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు







**సిద్దిపేట,** సిద్దిపేట డిస్టిక్ ఎయిడ్స్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎయిడ్స్ ర్యాలీ%ఎ% మరియు అవగాహన సదస్సులో ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్, సిద్దిపేట విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు అభినందన పత్రాలను అందజేయడం జరిగింది ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ధరిపల్లి నగేష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎయిడ్స్ నివారణకు ఎన్నో చర్యలు తీసుకుంటున్నారని ప్రజలలో సుఖ వ్యాధుల గురించి ఇంకా చర్చ జరగాలని ఎయిడ్స్ రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వచ్చిన వారు ఎలాంటి ఆందోళన చెందవద్దని మానసిక ధైర్యంతో ఉంటే ఎన్ని సంవత్సరాలైనా బ్రతకవచ్చని ఎయిడ్స్ డే సందర్భంగా ఈ కార్యక్రమాలు చేయడం ఆనందంగా ఉందని తెలిపారు... తీసుకుంటున్నారని
ఎయిడ్స్ ని నియంత్రించడానికి మేము సైతం అని పాల్గొన్న న్ ఎన్ ఎస్ ఎస్ విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ శ్రీ సత్యనారాయణ రెడ్డి గారు అభినందించారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ ,డాక్టర్స్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ దరిపల్లి నగేష్ మరియు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ 2 ఆఫీసర్ డాక్టర్ శ్రద్ధనందం , మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అధ్యాపకులు ఈ ప్రసాద్ కుమార్, డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

# చెవిరెడ్డి తప్పుపై ఆలోచించండి : ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతి, నవంబర్ 3** చెవిరెడ్డి చేసింది తప్పు కాదా? అని మాత్రమే ఆలోచించండి. మనకి కూడా ఆడబిడ్డలు ఉన్నారు. మీవిజ్ఞతకే వదిలేస్తున్నా' అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని వ్యాఖ్యానించారు. ఎర్రావారిపాళెం మండలం యల్లమంద ఘటనపై బాలిక తండ్రితో కలిసి వైసీపీ నేతలు భూమన కరుణాకరరెడ్డి, నారాయణస్వామి ఆదివారం మీడియాతో మాట్లాడిన వ్యవహారంపై సోమవారం నాని స్పందించారు. యల్లమంద ఘటన సమయంలో రమణతో కలసి ఆయన కోడలు మాట్లాడిన వీడియోలను మీడియాకు చూపించారు. ఫిర్యాదుదారుల గొంతు నొక్కేస్తే సుమోటాగా కూడా తీసుకునే అవకాశం పోక్సో కేసులకు ఉందన్న విషయం వైసీపీ నేతలు గుర్తుపెట్టుకోవాలన్నారు. గత ఐదేళ్లుగా చెవిరెడ్డిపై పోరాటం చేస్తున్నానని, భూమనకు శిష్యుడునని చెప్పుకునే చెవిరెడ్డి ఆయన పట్ల ఎలా నడుచుకుంటున్నారో కూడా అందరికీ తెలుసన్నారు. పోలీసులు కక్షసాధింపుగా కేసులు పెడుతున్నారని చెప్పడం సరికాదన్నారు. ఇంకా వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో అనవసరంగా 37 మంది టీడీపీ నాయకులపై చెవిరెడ్డి కేసులు పెట్టించారని గుర్తుచేశారు. ఆడబిడ్డకు అన్యాయం జరిగిందా? లేదా? అని మాత్రమే ఆ లోచించాలన్నారు. సాక్ష్యాలు అనేవి ఖచ్చితంగా ఉంటాయని, న్యాయవ్యవస్థ ఎవరికి అన్యాయం జరిగిందో వారిని కాపాడి తీరుతుందన్నారు. గత ఐదేళ్లలో తిరుపతి రూరల్లో అభివృద్ధి ఆగిపోయిందని, ఇప్పుడు వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ప్రజలు గుండెలపై చేయి వేసుకుని ప్రశాంతంగా నిద్రపోతున్నారన్నారు.

# అన్యమత ప్రచారంపై ఎస్వీయూనివర్సిటీలో కలకలం

**తిరుపతి, నవంబర్ 3 :** ఎస్వీయూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీలో సోమవారం అన్యమత ప్రచారంపై కలకలం రేగింది. ఈఈఈ విభాగ ప్రొఫెసర్ సీహెచ్ చెంగయ్య మత ప్రచారం చేస్తున్నారంటూ భజరంగ్‌దళ్, ఏబీవీపీ ఆరోపించాయి. యూనివర్సిటీ, కాలేజీ జారీ చేసే సర్క్యులర్‌పైన 'ప్రైజ్ ద లార్డ్' అని రాయడాన్ని వారు తప్పుపట్టారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో భజరంగ్‌దళ్ నాయకులు విష్ణు ప్రతీక్ రెడ్డి, కిరీటి, ఏబీవీపీ నాయకులు పూజారి రాఘవేంద్ర, సురేంద్ర తదితరులు ఇంజినీరింగ్ కాలేజీ వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. ప్రొఫెసర్ చెంగయ్య చాంబరులోకి వెళ్లి వర్సిటీలో మత ప్రచారం ఎలా చేస్తారంటూ నిలదీశారు. ఆయన్ను చొక్కా పట్టుకొని బయటకు తీసుకొచ్చిన వారు.. ఇటుకలతో కారుపై దాడి చేశారు. అనంతరం వారు ఎస్వీయూ ఇన్‌చార్జి వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడికి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారించి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. కాగా, హెడ్ రూములో కుర్చీ వెనుక గల వేంకటేశ్వర స్వామి పటాన్ని తొలగించారని, స్టూడెంట్స్, ఎంప్లాయీస్ ఉన్న వాట్సప్ గ్రూప్‌లలో ఏసు స్తోత్రాలు, వీడియోలు పంపుతున్నారని ప్రొఫెసర్ చెంగయ్యపై ఫిర్యాదులు వచ్చాయి. కాగా, అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, మత వివక్ష చూపుతున్నారని ప్రొఫెసర్ చెంగయ్యపై మహిళా ప్రొఫెసర్ ఉషారెడ్డి వీసీ, రిజిస్ట్రార్‌కు మౌఖిక ఫిర్యాదు చేశారు. కాలేజీ ప్రిన్సిపాల్ ద్వారా ఫిర్యాదు వస్తేనే తాము పరిశీలిస్తామని వారు చెప్పినట్టు తెలిసింది. దీంతో ఎస్వీయూ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాసులుకు ఆమె ఫిర్యాదు చేశారు. వృత్తిపరమైన వేధింపులకు గురి చేస్తున్నారనీ, రాత్రి దాకా తమను విభాగంలోనే ఉండేలా చేసేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీంతో వైస్ ప్రిన్సిపాల్ సుబ్బారావు నేతృత్వంలో ఐదుగురు మహిళా ప్రొఫెసర్లతో ఆయన విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. లేడీ ఫ్యాకల్టీతో పాటు ఈఈఈ విభాగానికి చెందిన విద్యార్థులు, ఉద్యోగులందరిని ఈ కమిటీ విచారిస్తుందని ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. కాలేజీ కౌన్సిల్‌లోనూ దీనిపై చర్చించామని, విచారణలో భాగంగా ప్రొఫెసర్ చెంగయ్యను పిలిచి మాట్లాడినట్లు చెప్పారు. ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారు.

## శ్రీశైలం దేవస్థానం కీలక నిర్ణయం - విఐపీల దర్శనాలు రద్దు

**నంద్యాల,నవంబర్ 3 :** శ్రీశైలం దేవస్థానం సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ ఆలయ ఈవో చంద్రశేఖర్ ఆజాద్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ సెలవులు, భక్తులు రద్దీగా ఉండే శని, ఆది, సోమవారాలలో, వైదిక కమిటీ నిర్ధారించిన రోజుల్లో వీఐపీ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా రోజుల్లో భక్తులందరికీ స్వామివారి అలంకార దర్శనం మాత్రమే ఉంటుందని ఈవో వెల్లడించారు. శని, ఆది, సోమవారాలు, రద్దీ రోజుల్లో ఉదయాస్తమాన, ప్రదోషకాల, ప్రాతకాల, గర్భాలయ, సామూహిక అభిషేకాలు, స్పర్శ దర్శనం, వీఐపీ బ్రేక్ దర్శనాలు నిలుపుదల చేస్తూ ఆలయ ఈవో ఆదేశాలు జారీ చేశారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. వైదిక కమిటీ నిర్ధారించిన రోజుల్లో స్పర్శదర్శనం, అభిషేకాల రద్దు వివరాలను క్యాలెండర్ రూపంలో విడుదల చేయనున్నట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు.

# తిరుపతిలో విరిగిపడ్డ కొండచరియలు

**తిరుపతి, నవంబర్ 3 :** తిరుమలలో కొండ చర్యలు విరిగిపడ్డాయి. మట్టి, బండరాళ్లు రోడ్డుకు అడ్డంగా పడిపోయాయి. రెండో ఘాట్ రోడ్డులోని లింక్ రోడ్డు దగ్గర ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో అటు వైపు వెళ్లే ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వెంటనే సమాచారం అందుకున్న టీటీడీ, ఫారెస్ట్ సిబ్బంది వాటిని తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. చిత్తూరు జిల్లాపై ఫెంగల్ తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఫెంగల్ దెబ్బతో జనజీవనం అతలాకుతలం అవుతోంది. భారీ వర్షాలకు పలు రోడ్డు దెబ్బతిన్నాయి. ఇప్పటికే చాలా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో రవాణా వ్యవస్థ స్తంభించింది. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. వరి, టమాటా, అరటి, కూరగాయ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. దాదాపు 1500 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది.దాదాపు 1500 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. కల్లాల్లో వరి పంట తడిసి మొలకెత్తుతోన్న పరిస్థితి ఏర్పడింది. నష్టపోయిన తమను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ప్రజా పాలన కాదు.. పోలీస్ రాజ్యం : బీఆర్ఎస్ నేత దేవీప్రసాద్

**హైదరాబాద్, డిసెంబర్ 3:** సీఎం రేవంత్ ఏడాది కాలంలో ప్రజలు చూసింది ప్రజా పాలన కాదు.. పోలీసు రాజ్యం నడుస్తుందని బీఆర్ఎస్ నేత దేవీప్రసాద్ అన్నారు. ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని అన్నారు. 317 జీవోను అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో నెరవేరుస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. 317 జీవోపై వేసి కేబినెట్ సబ్ కమిటీ ఆరు నెలల తర్వాత ఇచ్చిన నివేదిక కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉందని అన్నారు. స్థానికత అంశాన్ని సబ్ కమిటీ పూర్తిగా విస్మరించిందని పేర్కొన్నారు.

# హరీశ్‌రావుపై పంజాగుట్టలో కేసు నమోదు

**హైదరాబాద్, డిసెంబర్ 3 :** మాజీ మంత్రి హరీశ్ రావుపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ జూబ్లీహిల్స్ ఏసీపీకి మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావుపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు టాస్క్‌ఫోర్స్‌లో పనిచేసిన రాధాకిషన్ రావుపై కూడా కేసు నమోదైంది. 120 (బీ), 386,409,506 , రెడ్ విత్ 34, ఐటీ యాక్ట్ సెక్షన్ల కింద పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్వస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీ మీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావని మండిపడ్డారు. నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడమని విమర్శించారు. నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని మండిపడ్డారు. నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగనని తెలిపారు.

# నేను ఆరోగ్యంగానే ఉన్నా : ఏక్‌నాథ్ షిండే

**ముంబై, డిసెంబర్ 3 :** తాను ఆరోగ్యంగానే ఉన్నానని, కేవలం వైద్య పరీక్షల కోసమే ఆస్పత్రికి వెళ్లానని మహారాష్ట్ర కేర్ టేకర్ సీఎం ఏక్‌నాథ్ షిండే వెల్లడించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడి 10 రోజులవుతున్నా కొత్త సీఎం ఎంపికపై ఇంకా సస్పెన్షన్ కొనసాగుతున్న వేళ ఆయన ఆస్పత్రిలో చేరడం పలు అనుమానాలకు తావిచ్చింది. సీఎం పదవిని బీజేపీకి వదులుకోవడం ఇష్టం లేకనే షిండే డ్రామాలు ఆడుతున్నారని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో ఆయన ఆస్పత్రి నుంచి బయటకు రాగానే తాను ఆరోగ్యంగానే ఉన్నానంటూ ప్రకటన చేశారు. కేవలం వైద్య పరీక్షల కోసమే ఆస్పత్రిలో చేరానని చెప్పారు. కాగా మహారాష్ట్ర సీఎం ఎంపికపై ఇంకా సస్పెన్షన్ కొనసాగుతోంది. కూటమిలో అతిపెద్ద పార్టీ అయిన బీజేపీకే ఈసారి సీఎం పదవి దక్కుతుందని, సీఎంగా ఫడ్నవీస్ పేరును బీజేపీ ఖాయం చేసిందని వార్తలు వినిపిస్తున్నా.. ఈ వార్తలపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే కూటమిలో ఎలాంటి విభేదాలు లేవని, సీఎం పదవిపై బీజేపీ హైకమాండ్ తీసుకునే నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని ఇటీవల ఏక్‌నాథ్ షిండే ప్రకటించడంతో ఫడ్నవీస్‌కు సీఎం పదవి పక్కా అనేది తేలిపోయింది. దీనిపై బుధవారం అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. బుధవారం మహారాష్ట్ర బీజేపీ శాసనసభా పక్షం సమావేశమై సీఎంను ఎన్నుకోనుంది. ఈ సమావేశానికి గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ బీజేపీ కేంద్ర పరిశీలకులుగా హాజరుకానున్నారు.

# భారత్,చైనాల మధ్య సంబంధాలు బలోపేతం

**సరిహద్దుల్లో కలసి నడుస్తున్న ఇరు దేశాలు**
**లోక్‌సభకు వెల్లడించిన విదేశాంగ మంత్రి జైశంకర్**

**న్యూఢిల్లీ,డిసెంబర్3:**గతంలో కొంత మందగించినప్పటికీ, భారత్–చైనా సంబంధాలు ఇటీవల కొంత మెరుగయ్యాయని విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. చైనా చర్యల కారణంగా 2020లో సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతతకు భంగం వాటిల్లిందని, అప్పటినుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయన్నారు. సరిహద్దులో శాంతి, స్థిరత్వం లేకుండా ఇరు దేశాల సంబంధాలు సాధారణంగా ఉండలేవని మన ప్రభుత్వం స్పష్టంగా పేర్కొందన్నారు. వీటికి సంబంధించి భారత్‌కు స్పష్టమైన వైఖరి ఉందన్న ఆయన.. న్యాయమైన, సహేతుక, పరస్పర ఆమోదయోగ్య పరిష్కారం కోసం చైనాతో చర్చలు జరిపేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు.లాజిస్టికల్ సవాళ్లు, కొవిడ్ పరిస్థితులు ఉన్నప్పటికీ.. మన బలగాలు చైనాను కట్టడి చేశాయని చెప్పారు. అయితే, నిరంతర దౌత్య చర్చల ఫలితంగా ఇరుదేశాల మధ్య సంబంధాల్లో ఇటీవల కొంత మెరుగుదల కనిపించిందని లోక్‌సభలో వివరించారు. 'ఏప్రిల్–మే 2020లో తూర్పు లద్దాఖ్‌లోని అనేక ప్రాంతాల్లో చైనా భారీ సంఖ్యలో బలగాలను మోహరించడం తీవ్ర ఘర్షణకు దారితీసింది. గల్వాన్ లోయలో ఘర్షణల అనంతరం సరిహద్దు గస్తీ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. లాజిస్టికల్ సవాళ్లు, కొవిడ్ పరిస్థితులు ఉన్నప్పటికీ.. మన బలగాలు వేగంగా, సమర్థవంతంగా స్పందించి చైనాను కట్టడి చేశాయి. ఇలా తమ సామర్థ్యాలతో ఓ వైపు దీటుగా ప్రతిస్పందిస్తూనే, ఉద్రిక్తతలు తగ్గించడం కోసం పొరుగు దేశంతో దౌత్యపరమైన చర్చలకు ప్రయత్నాలు చేశాం' అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# గతంకన్నా ఘనంగా ధాన్యం సేకరణ

**అమరావతి,డిసెంబర్3:**గత జగన్ పాలనలో ఈ సమయానికి సేకరించిన ధాన్యం 4.43 మెట్రిక్ టన్నులని.. బాధ్యతతో కూటమి ప్రభుత్వం సేకరించిన ధాన్యం 9.14 మెట్రిక్ టన్నులని పౌరసరఫరాల శాక మంత్రి నాదెండ్ల మనోహన్ అన్నారు. వాస్తవ లెక్కలు చూస్తే జగన్ నిర్వాకం తెలుస్తోందని విమర్శించారు. సేకరించిన 24 గంటల్లో రైతు ఖాతాల్లోకి డబ్బులు వేస్తున్నామన్నారు. రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. ఈ మేరకు జిల్లాల వారీగా వివరాలను మంత్రి నాదెండ్ల 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు.

# రెండింటిలో ఒకే లేటెస్ట్ పవర్ ఫుల్ చిప్ సెట్‌బీ కానీ.. ఏ స్మార్ట్ ఫోన్ కొనడం బెటర్?

రియల్మీ జీటీ 7 ప్రో తర్వాత దేశంలో స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ చిప్ సెట్ తో వస్తున్న రెండో స్మార్ట్ ఫోన్ గా ఐక్యూ 13 నిలిచింది. ఈ రెండు చైనీస్ ఫోన్ లు ప్రస్తుతం భారతదేశంలో కొనుగోలు చేయగల అత్యంత శక్తివంతమైన పరికరాలు. కానీ, ఈ రెండు పవర్ ఫుల్ స్మార్ట్ ఫోన్స్ లో ఏ ఫోన్ కొనాలో ఇక్కడ సమగ్రమైన కంపేరిజన్ ఉంది. చూడండి..ఐక్యూ 13 స్పెసిఫికేషన్లు8.13 ఎంఎం మందం, 213 గ్రాముల బరువుతో ఐక్యూ 13 భారత మార్కెట్లోకి వచ్చింది. కెమెరా ఐలండ్ అంచుల చుట్టూ ఆర్జీబి హాలో లైట్ ఉంటుంది. ఇది ఛార్జింగ్, నోటిఫికేషన్లు, కాల్స్, సంగీతం వినడంతో సహా వివిధ సందర్భాలకు పర్సనలైజ్ చేసుకునే వీలు కల్పిస్తుంది. ఇందులో 4,500 నిట్స్ (హై బ్రైట్నెస్ మోడ్లో 1800 నిట్స్) లోకల్ పీక్ బ్రైట్నెస్, 144 హెర్ట్జ్ వరకు రిఫ్రెష్ రేట్ కలిగి ఉన్న 6.82 అంగుళాల 8టీ ఎల్టీపీవో 2.0 అమోఎల్ఈడీ డిస్ప్లే ఉంది. ఇది వాటర్ అండ్ డస్ట్ నిరోధకత కోసం ఐపి 68 ం ఐపి 69 రేటింగ్ తో వస్తుంది. ఇందులో 3 డి అల్ట్రాసోనిక్ ఫింగర్ ప్రింట్ సెన్సార్ ను కూడా కలిగి ఉంది. ఇంతకు ముందు చెప్పినట్లుగా, ఐక్యూ 13 తాజా క్వాల్ కాం స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ ఎస్ ఒసితో పనిచేస్తుంది మరియు అడ్రినో 830 జిపియుతో జతచేయబడింది. ఐక్యూఓ తన స్వంత సూపర్ కంప్యూటింగ్ చిప్ క్యూ 2 చిప్ సెట్ తో ఫ్లాగ్ షిప్ డివైజ్ ను బండిల్ చేసింది.కెమెరా సిస్టమ్ఐక్యూ 13 లో 50 మెగాపిక్సెల్ సోనీ ఐఎంఎక్స్ 921 ప్రైమరీ సెన్సార్, 50 మెగాపిక్సెల్ అల్ట్రా వైడ్



యాంగిల్ లెన్స్, 50 మెగాపిక్సెల్ సోనీ ఐఎంఎక్స్ 816 టెలిఫోటో లెన్స్ ట్రిపుల్ కెమెరా సెటప్ ఉంటుంది. ముందువైపు సెల్ఫీలు, వీడియో కాలింగ్ అవసరాలను తీర్చే 32 మెగాపిక్సెల్ కెమెరా ఉంది. ఐక్యూ 13 స్మార్ట్ఫోన్ లో 6,000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. దీనిని 120 వాట్ ఫాస్ట్ ఛార్జర్తో కేవలం 30 నిమిషాల్లో 1-100 శాతం వరకు చార్జ్ చేయవచ్చు. ఆండ్రాయిడ్ 15 ఆధారిత లేటెస్ట్ ఫన్ టచ్ ఓఎస్ 15 ఆపరేటింగ్ సిస్టంపై పనిచేసే ఈ ఫోన్ లో 4 ఏళ్ల ఓఎస్ అప్ డేట్స్, 5 ఏళ్ల సెక్యూరిటీ ప్యాచ్ లను ఐక్యూ అందిస్తోంది. రియల్మీ జీటీ 7 ప్రో స్పెసిఫికేషన్లురియల్మీ జీటీ 7 ప్రో 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్ తో 6.78 అంగుళాల ఫుల్ హెచ్డీం అమోఎల్ ఈడీ డిస్ప్లే, ఉంది. దీనికి హెచ్డీఆర్ 10ం, డాల్బీ విజన్ సపోర్ట్ ఉన్నాయి. ఈ ఫోన్ 6,500 నిట్స్ (హై బ్రైట్ నెస్ మోడ్ లో 2,000 నిట్స్, స్టాండర్డ్ మోడ్ లో 1,000 నిట్స్) గరిష్ట బ్రైట్ నెస్ ను సపోర్ట్ చేస్తుంది. ఈ రియల్మీ ఫ్లాగ్ షిప్ స్మార్ట్ ఫోన్ ఐపీ 68 ం ఐపీ 69 వాటర్ అండ్ డస్ట్ నిరోధకత రేటింగ్ ఉంది. రియల్మీ జిటి 7 ప్రో 5,800 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఇది కూడా 120 వాట్ ఫాస్ట్ ఛార్జింగ్ కు మద్దతు ఇస్తుంది. ఇది కూడా కేవలం 30 నిమిషాల్లో ఫోన్ ఛార్జింగ్ ను 0-100 శాతం వరకు తీసుకువెళుతుంది.కెమెరా సెటప్రియల్మీజిటి 7 ప్రో ట్రిపుల్ కెమెరా సెటప్ తో వస్తుంది, 50 మెగాపిక్సెల్ ప్రైమరీ సెన్సార్ విత్ ఓఐఎస్, 8 మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్ యాంగిల్ లెన్స్, 3ఎక్స్ ఆప్టికల్ జూమ్ తో 50 మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్ ఉన్నాయి. ముందువైపు సెల్ఫీలు దిగేందుకు, వీడియో కాల్స్ కోసం 16 మెగాపిక్సెల్ కెమెరాను అందించారు.ఐక్యూ 13 వర్సెస్ రియల్ మీ జీటీ 7 ప్రోఐక్యూ 13 స్మార్ట్ ఫోన్ 12 జీబీ/256 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.54,999 కాగా, 16 జీబీ/512 జీబీ వేరియంట్ ధర రూ.59,999 గా ఉంది. ఎస్బీఐ, హెచ్డీఎఫ్సీ కార్డులపై రూ.3,000 ఇన్స్టంట్ డిస్కౌంట్ లభిస్తుంది. రియల్మీ జీటీ 7 ప్రో 12 జీబీ ర్యామ్ / 256 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ .59,999, 16 జీబీ ర్యామ్ / 512 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ .65,999.ఐక్యూ 13 వర్సెస్ రియల్ మీ జీటీ 7 ప్రో: ఏది బెటర్ ఫోన్ఐక్యూ 13 రియల్ మీ జీటీ 7 ప్రో.. ఈ రెండు ఫోన్లు చాలా సారూప్యతలను పంచుకున్నప్పటికీ, ఐక్యూ 13 కొంచెం పెద్ద బ్యాటరీ, అధిక రిజల్యూషన్ అల్ట్రా-వైడ్ యాంగిల్ కెమెరా, లాంగ్ అప్ డేట్ పాలసీ, వస్తుంది.

# బౌలర్లకు చుక్కలు చూపించిన శివమ్ దూబె, సూర్యకుమార్.. సిక్సర్ల మోత మోగించిన ముంబై బ్యాటర్లు

శివమ్ దూబె మరోసారి మెరుపులు మెరిపించాడు. గత నాలుగైదు నెలలుగా టీ20 క్రికెట్ కు దూరంగా ఉన్న అతడు.. సయ్యాద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా ముంబై తరఫున బరిలోకి దిగాడు. హైదరాబాద్ లో సర్వీసెస్ తో మ్యాచ్ లో అతడు ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. అతనికితోడు టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా రెచ్చిపోవడంతో ముంబై భారీ స్కోరు చేసింది.

శివమ్ దూబె మెరుపులుఈ ఏడాది జులై నుంచి శివమ్ దూబె టీ20 క్రికెట్ కు దూరంగా ఉన్నాడు. మొత్తానికి ఇన్ని నెలల తర్వాత సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ కోసం బరిలోకి దిగాడు. సర్వీసెస్ తో మ్యాచ్ లో ముంబై 3 వికెట్లకు 60 పరుగుల దగ్గర ఉన్నప్పుడు బరిలోకి దిగిన దూబె.. తనదైన స్టైల్లో విరుచుకుపడ్డాడు. కేవలం 35 బంతుల్లోనే 71 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్ లో ఏకంగా ఏడు సిక్స్ లు ఉండటం విశేషం. రెండు ఫోర్లు కూడా కొట్టాడు. 197 స్ట్రైక్ రేట్ తో దూబె పరుగులు సాధించాడు.సూర్యకుమార్ తో కలిసి నాలుగో వికెట్ కు కేవలం 11 ఓవర్లలోనే 130 పరుగులు జోడించాడు. అటు



సూర్యకుమార్ కూడా 46 బంతుల్లో 70 రన్స్ చేశాడు. అతని ఇన్నింగ్స్ లో 7 ఫోర్లు, 4 సిక్స్ లు ఉన్నాయి. దీంతో ముంబై టీమ్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 193 రన్స్ చేసింది. ఈ ఇద్దరి విధ్వంసకర ఇన్నింగ్స్ కు సంబంధించిన వీడియోను బీసీసీఐ షేర్ చేసింది. సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో భాగంగా ముంబై ఆడబోయే చివరి రెండు మ్యాచ్ లలోనూ బరిలోకి దిగాలని దూబె, సూర్య నిర్ణయించుకున్నారు.శివమ్ దూబె కమ్‌బ్యాక్టీమిండియాలో ఆల్ రౌండర్ గా నిలదొక్కుకుంటున్న వేళ దులీప్ ట్రోఫీలో ఆడుతూ శివమ్ దూబె గాయపడ్డాడు. దీంతో అతన్ని బంగ్లాదేశ్, సౌతాఫ్రికా టీ20 సిరీస్ లకు ఎంపిక చేయలేదు. నాలుగు నెలల తర్వాత ఇప్పుడు మళ్లీ బరిలోకి దిగిన అతడు.. వచ్చీ రాగానే సత్తా చాటాడు. ఈ ఇన్నింగ్స్ తో అతడు మరోసారి టీమిండియా సెలక్టర్ల దృష్టిలో పడినట్లే. అందులోనూ కెప్టెన్ సూర్యకుమార్ ముందే ఇలా చెలరేగడంతో అతడు మరోసారి టీమిండియా తలుపు తట్టడం ఖాయం.ఇక ఐపీఎల్లో దూబె విషయానికి వస్తే అతన్ని చెన్నై సూపర్ కింగ్స్ రూ.12 కోట్లకు రిటెయిన్ చేసుకుంది. ఆ టీమ్ తరఫున దూబె అద్భుతంగా రాణిస్తున్నాడు. తొలి సీజన్ లోనే 289 రన్స్ చేశాడు. ఆ తర్వాత 2023లో 158.33 స్ట్రైక్ రేట్ తో 418 రన్స్, 2024లో 162.3 స్ట్రైక్ రేట్ తో 396 రన్స్ చేశాడు. దీంతో టీమిండియా తరఫున టీ20 వరల్డ్ కప్ కు కూడా ఎంపికయ్యాడు. గాయం కారణంగా నాలుగు నెలలు దూరంగా ఉన్న దూబె.. ఇప్పుడు మళ్లీ సత్తా చాటడం విశేషం.

# ఆస్ట్రేలియాతో అడిలైడ్ టెస్టులో బ్రాడ్‌మన్, సచిన్ టెండూల్కర్ రికార్డులపై కన్నేసిన విరాట్ కోహ్లీ

ఆస్ట్రేలియాతో అడిలైడ్ వేదికగా జరగనున్న డే/నైట్ టెస్టులో విరాట్ కోహ్లీ అరుదైన రికార్డులపై కన్నేశాడు. పెర్త్ వేదికగా ఇటీవల ఆస్ట్రేలియాతో ముగిసిన తొలి టెస్టులో విరాట్ కోహ్లీ సెంచరీ బాదిన విషయం తెలిసిందే. అడిలైడ్ వేదికగా డిసెంబరు 6 నుంచి భారత్, ఆస్ట్రేలియా మధ్య రెండో టెస్టు మ్యాచ్ జరగనుంది.ఆస్ట్రేలియాపై పెర్త్ టెస్టులో 295 పరుగుల తేడాతో విజయం సాధించిన టీమిండియా.. ఐదు టెస్టుల బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీలో 1-0తో ఆధిక్యంలో కొనసాగుతోంది. దాంతో ఇదే ఊపులో అడిలైడ్ టెస్టులోనూ గెలవాలని టీమిండియా ఆశిస్తుండగా.. చాలా రోజుల తర్వాత సెంచరీ సాధించిన విరాట్ కోహ్లీ కూడా అడిలైడ్ టెస్టులో శతకం బాదాలని ఉవ్విళ్లూరుతున్నాడు.సచిన్ రికార్డ్‌కి ఒక్క సెంచరీ దూరంలో సుదీర్ఘ టెస్టు కెరీర్‌లో ఇప్పటి వరకు 119 మ్యాచ్‌లు ఆడిన విరాట్ కోహ్లీ.. 30 సెంచరీలు నమోదు చేశాడు. దాంతో అడిలైడ్ టెస్టులో శతకం బాదితే.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అత్యధిక సెంచరీలు నమోదు చేసిన



బ్యాటర్‌గా విరాట్ కోహ్లీ నిలవనున్నాడు. ఈ ట్రోఫీలో 9 సెంచరీలు బాదిన సచిన్ టెండూల్కర్ టాప్‌లో ఉండగా.. విరాట్ కోహ్లీ కూడా 9 సెంచరీలతో సంయుక్తంగా సచిన్‌తో కలిసి నెం.1 స్థానంలో ఉన్నాడు. దాంతో ఒక్క సెంచరీ సాధిస్తే.. 10 శతకాలతో సచిన్ రికార్డ్ బ్రేక్‌కానుంది. ఈ రికార్డ్‌లో రికీ పాంటింగ్, స్టీవ్ స్మిత్ 8 శతకాల చొప్పున ఉండగా.. మైకేల్ క్లార్క్ 7 సెంచరీలతో టాప్-5లో ఉన్నారు.బ్రాడమన్ రికార్డ్ ముంగిటఅడిలైడ్ టెస్టులో విరాట్ కోహ్లీ సెంచరీ సాధిస్తే.. దిగ్గజ క్రికెటర్ బ్రాడ్‌మన్ రికార్డ్ సమం అవుతుంది. ఒక అంతర్జాతీయ జట్టుపై అత్యధిక సెంచరీలు సాధించిన రికార్డ్‌లో ప్రస్తుతం బ్రాడ్‌మన్ 11 సెంచరీలతో టాప్‌లో ఉండగా.. విరాట్ కోహ్లీ 10 సెంచరీలతో రెండో స్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌పై బ్రాడ్‌మన్ 11 సెంచరీలు నమోదు చేయగా.. ఆస్ట్రేలియాపై కోహ్లీ 10 సెంచరీలు చేశాడు. ఈ రికార్డ్‌లో సచిన్ టెండూల్కర్ 9 సెంచరీలతో మూడో స్థానంలో ఉన్నాడు. శ్రీలంకపై సచిన్ 9 సెంచరీలు నమోదు చేశాడు.మ్యాచ్ టైమింగ్స్భారత్, ఆస్ట్రేలియా మధ్య డిసెంబరు 6 నుంచి 10 వరకు అడిలైడ్ వేదికగా రెండో టెస్టు మ్యాచ్ జరగనుంది. డే/నైట్ టెస్టు కావడంతో.. భారత కాలమాన గంటలకి ప్రారంభంకానుంది.

# ప్రపంచంలోనే రిచెస్ట్ క్రికెటర్ ఇతడు.. 22 ఏళ్లకే రిటైర్మెంట్.. సంపద రూ.70 వేల కోట్లు



ప్రపంచంలోనే రిచెస్ట్ క్రికెటర్ ఎవరు? విరాట్ కోహ్లి, సచిన్ టెండూల్కర్, ధోనీలాంటి వాళ్ల పేర్లు గుర్తుకు వస్తాయి కానీ.. వీళ్లెవరూ కాదు. ఆ క్రికెటర్ ఇప్పుడు 22 ఏళ్ల వయసులోనే క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. అతని పేరు ఆర్యమాన్ బిర్లా. బిలియనీర్ కుమార మంగళం బిర్లా తనయుడు అతడు. ఆర్యమాన్ క్రికెట్ జర్నీ ఇంట్రెస్టింగా ఉంటుంది.ఎవరీ ఆర్యమాన్ బిర్లా?దేశంలోనే అత్యంత సంపద కలిగిన వ్యాపారవేత్తల్లో ఒకరు కుమార మంగళం బిర్లా. సాధారణంగా అలాంటి వాళ్ల వారసులు కూడా వ్యాపారాల్లోనే కొనసాగుతారు. కానీ ఆర్యమాన్ బిర్లా మాత్రం క్రికెట్ ను కెరీర్ గా ఎంచుకోవడం విశేషం. అయితే గతేడాది అతన్ని ఆదిత్య బిర్లా గ్రూప్ లోని ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటెయిల్ లిమిటెడ్ కు డైరెక్టర్ ను చేశారు.అంతేకాదు ఆదిత్య బిర్లా మేనేజ్‌మెంట్ కార్పొరేషన్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్ కు కూడా అతడే డైరెక్టర్. ఈ బాధ్యతలు రావడంతో అతడు కేవలం 22 ఏళ్ల వయసులోనే క్రికెట్ కు గుడ్ బై చెప్పాడు.రంజీ కెరీర్ ఇలా..ఆర్యమాన్ 1997లో ముంబైలో జన్మించాడు. ఆ తర్వాత మధ్యప్రదేశ్ లోని రేవాకు వెళ్లాడు. అక్కడే ఆదిత్య బిర్లా గ్రూపు సిమెంట్ యూనిట్ ఉంటుంది.

# మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు.. ఇద్దరు మాజీ క్రికెటర్లు అరెస్ట్



మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణల్లో ఇద్దరు దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్లు అరెస్టయ్యారు. మాజీ టెస్ట్ క్రికెటర్లు థామీలే సొత్సోలేకిలే, లోన్వాబో సొత్సోబే 2015లో దేశవాళీ టోర్నీలో మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డారని ఆరోపణలున్నాయి. వీరిద్దరిపై ఆరోపణలు రుజువైతే భారీ శిక్షను విధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఫిక్స్ నేపథ్యంలో క్రికెట్ ఆడకుండా నిషేధం విధించిన విషయం తెలిసిందే. మాజీ టెస్ట్ క్రికెటర్లు ఇద్దరినీ గత నెలలో అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రిటోరియాలోని ప్రత్యేక వాణిజ్య నేరాల కోర్టులో హాజరుపరిచిన తర్వాత దక్షిణాఫ్రికా అవినీతి నిరోధక చట్టం కింద మాజీ ఆటగాళ్లపై ఐదు అభియోగాలు మోపారు.చట్టంలోని కొన్ని కేసుల్లో 18 సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుంది. 20 సంవత్సరాల కిందట దక్షిణాఫ్రికా తరఫున టెస్టులు ఆడిన 44 సంవత్సరాల థామీ 2016లో ఈ కేసులో 12 ఏళ్లపాటు నిషేధానికి గురయ్యాడు.

2009 నుంచి 2014 వరకు 89 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 131 వికెట్లు పడగొట్టిన సొత్సోబే 2017లో ఎనిమిదేళ్ల నిషేధానికి గుర య్యాడు. వీరిద్దరితో పాటు మరో దేశవాళీ క్రికెట్ ఎథి మ్బలాటి సైతం ఇదే ఫిక్సింగ్ కేసులో అరెస్ట్ అయ్యారు. ఈ క్రికెటర్లు రామ్‌స్లామ్ టీ20 టోర్నమెంట్‌లో దక్షిణాఫ్రికా మాజీ బ్యాట్స్‌మెన్ గులాం బోడి కారణంగా మ్యాచ్ ఫిక్సింగ్ ఉచ్చులో చిక్కుకున్నారు. ఈ కేసులో బోడికి ఐదేళ్ల శిక్ష పడింది.

# సింధుకు కాబోయే భర్త ఎవరు..? ఐపీఎల్‌తో అనుబంధం.. ఆసక్తికర విషయాలు మీకోసం

భారత బ్యాడ్మింటన్ స్టార్, డబుల్ ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు త్వరలో పెళ్లి కూతురు కాబోతోంది. హైదరాబాద్‌కు చెందిన 29 ఏళ్ల వెంకట దత్త సాయి సింధు మనువాడనుంది. వీరి వివాహం ఈనెల 22న ఉదయ్‌పూర్‌లో అంగరంగా వైభవంగా జరగనుంది. ఈ విషయాన్ని సింధు తండ్రి పీవీ రమణ వెల్లడించారు.కాగా, సింధు పెళ్లి చేసుకునే వెంకట దత్త సాయి.. పోసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ రెండు కుటుంబాలకు ఎప్పటినుంచో పరిచయం ఉంది. ఆ పరిచయం కాస్తా ఇప్పుడు బంధుత్వంగా మారబోతోంది. ‘మా రెండు కుటుంబాలకు ఎప్పటి నుంచో పరిచయం ఉంది. కానీ నెల క్రితమే పెళ్లి ఖాయమైంది. జనవరి నుంచి సింధు వరుస టోర్నీలు ఆడబోతోంది. అందుకే సాధ్యమైనంత తొందరగా పెళ్లి చేయాలని భావించాం. డిసెంబర్ 22న పెళ్లి వేడుక జరిపించేయాలని ఇరు కుటుంబాలు నిర్ణయించుకుని ముహూర్తం పెట్టించాం. 24న హైదరాబాద్‌లో రిసెప్షన్ ఉంటుంది. వచ్చే సీజన్ చాలా ముఖ్యమైనది కాబట్టి సింధు త్వరలోనే ప్రాక్టీస్ కూడా మొదలుపెడుతుంది’ అని ఆమె తండ్రి పీవీ రమణ తెలిపారు. ఇక డిసెంబర్ 20న



సింధు పెళ్లి వేడుకలు మొదలు కానున్నాయి.వెంటక దత్త సాయి గురించి..సింధు పెళ్లి ప్రకటనతో ఆమెకు కాబోయే భర్త గురించి నెటిజన్లు తెగ వెతికేస్తున్నారు. ఆయన ఎవరు, ఏం చదువుకున్నారు..? వంటి వివరాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో వెంటక దత్త సాయి గురించి ఆసక్తికర విషయాలు మీకోసం.. హైదరాబాద్‌కు చెందిన వెంకట దత్త సాయి ఫౌండేషన్ ఆఫ్ లిబరల్ అండ్ మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ నుండి లిబరల్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్‌లో డిప్లొమా పొందారు. 2018లో గ్యాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఫ్లేమ్ యూనివర్సిటీ నుంచి అకౌంటింగ్, ఫైనాన్స్‌లో బీబీఏ పట్టా అందుకున్నారు.

ఇక బెంగళూరులోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో డాటా సైన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ కూడా పూర్తి చేశారు.ఒడియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)తోనూ అతడికి అనుబంధం ఉన్నట్లు తెలిసింది. ఇప్పటి వరకూ అందుబాటులో ఉన్న సమాచారం మేరకు.. జేఎస్‌డబ్ల్యూలో (జిందాల్ సౌత్ వెస్ట్) వెంటక దత్త సాయి తన కెరీర్‌ను మొదలు పెట్టినట్లు తెలిసింది. అక్కడ అతను సమ్మర్ ఇంటర్న్‌గా, ఇన్-హౌస్ కన్సల్టెంట్‌గా పనిచేశారు. తన విధుల్లో భాగంగా జేఎస్‌డబ్ల్యూ యాజమాన్యంలోని ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతోనూ కలిసి పనిచేసినట్లు తెలిసింది.

# శుభ్‌మన్ గిల్‌ను కొట్టిన రోహిత్.. తర్వాత ఏం జరిగిందంటే?



**కాన్‌బెర్రా:** ఆస్ట్రేలియా టూర్‌లో ఉన్న టీమ్‌ఇండియా అడిలైడ్‌లో డే అండ్ నైట్ టెస్టుకు సిద్ధమవుతున్నది. ఇందులో భాగంగా ప్రైమ్ మినిస్టర్ లెవెన్‌తో కాన్‌బెర్రాలో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ సందర్భంగా కెప్టెన్ రోహిత్ శర్మ యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌కు మధ్య సరదా ఘటన చోటుచేసుకున్నది. మొదట బ్యాటింగ్ చేసిన పీఎం ఎలెవన్ 43.2 ఓవర్లలో 240 రన్స్ చేసిన విషయం తెలిసిందే. ఆతిథ్య జట్టు బ్యాటింగ్ సందర్భంగా డగౌట్‌లో కూర్చుకున్న రోహిత్, శుభ్‌మన్ గిల్, హర్షిత్ రాణా, అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ సరదాగా ముచ్చట్లు పెట్టుకుంటున్నారు. ఈ సందర్భంగా గిల్, రాణా నవ్వుకుంటూ రోహిత్‌ను ఏదో అన్నారు. దీంతో తన హిట్‌మ్యాన్ తన కుడి మోచేతితో పక్కనే ఉన్న గిల్ ఛాతీపై గుద్దాడు. అనంతరం అంతా నవ్వుల్లో మునిగిపోయారు. ఇదంతా కెమెరాల్లో రికార్డయ్యింది. ఇప్పుడీ వీడియో సోషల్ మీడియాలో తెగ చెక్కర్లు కొడుతున్నది.కాగా, అడిలైడ్‌లో డే అండ్ నైట్ టెస్టుకు సిద్ధమవుతున్న భారత జట్టుకు ఆ మ్యాచ్ ఆరంభానికి ముందు మరో విజయం దక్కింది. ప్రైమ్ మినిస్టర్ లెవెన్‌తో కాన్‌బెర్రాలో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. రెండు రోజుల ఆటలో భాగంగా తొలి రోజు వర్షార్పణమవగా రెండో రోజూ వరుణుడి అంతరాయంతో మ్యాచ్‌ను 46 ఓవర్లకు కుదించారు. మొదట బ్యాటింగ్ చేసిన పీఎం ఎలెవెన్.. 43.2 ఓవర్లలో 240 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ జట్టు ఓపెనర్ సామ్ కొన్సస్ (97 బంతుల్లో 107, 14 ఫోర్లు, 1 సిక్స్), హన్నో జాకబ్స్ (61) రాణించారు.భారత బౌలర్లలో హర్షిత్ రాణా (4/44), ఆకాశ్ దీప్ (2/58) మెరిశారు. అనంతరం భారత్.. 46 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 257 పరుగులు చేసింది. నిర్ణీత ఓవర్ల కంటే ముందే టీమ్‌ఇండియా మ్యాచ్ గెలిచినా ప్రాక్టీస్ మ్యాచ్ కావడంతో పూర్తి ఓవర్ల పాటు ఆడించారు. పెర్త్ టెస్టుకు ముందు వేలిగాయంతో దూరమైన శుభ్‌మన్ గిల్ (62 బంతుల్లో 50 రిటైర్డ్ హర్ట్, 7 ఫోర్లు) ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్‌కు వచ్చి అడిలైడ్ టెస్టుకు తాను సిద్ధమేనని చెప్పకనే చెప్పాడు. యశస్వీ జైస్వాల్ (45), నితీశ్ రెడ్డి (42), వాషింగ్టన్ సుందర్ (42 నాటౌట్) భారత విజయంలో కీలకపాత్ర పోషించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పుష్ప 3 కూడా వచ్చేస్తుంది.. అల్లు అర్జున్ టీం అఫీషియల్ టైటిల్ ఇదే

పాన్ ఇండియా మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేసిన తెలుగు ప్రాజెక్టుల్లో టాప్‌లో ఉంటుంది అల్లు అర్జున్ నటించిన పుష్ప ఈ చిత్రం సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో ఫ్రాంఛైజీగా వస్తోండగా.. ఇప్పటికే పుష్ప ది రైజ్ బాక్సాఫీస్ వద్ద రికార్డుల మోత మోగించింది. తాజాగా పుష్ప 2 ది రూల్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.ఇదిలా ఉంటే సీక్వెల్ విడుదలకు ముందే పుష్ప 3పై ఇప్పటికే నెట్టింట వార్తలు రౌండప్ చేస్తున్న విషయం తెలిసిందే. మీరు మీ




హీరోను నాకోసం ఇంకో మూడేళ్లు ఇవ్వగలిగే అవకాశముందా..? అని అడగండి. ఉందంటే ఆ తర్వాత పుష్ప 3 చేస్తానంటూ ఇప్పటికే ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కామెంట్స్ చేశాడు సుకుమార్.ఇదిలా ఉంటే ఎవరూ ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చింది బన్నీ టీం. త్రీక్వెల్ పుష్ప 3 ది ర్యాంపేజ్ టైటిల్‌తో రాబోతుంది. మ్యూజిక్ సిట్టింగ్స్ స్టూడియోలో సుకుమార్ టీం బ్యాక్ డ్రాప్‌లో స్క్రీన్‌పై టైటిల్ లుక్ ఉన్న ఫొటోను షేర్ చేశారు. సీక్వెల్ ఎండింగ్‌లో పుష్ప 3 టీజర్ కూడా ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్.

# మీసం మెలేస్తున్న హరిహరవీరమల్లు.. పవన్ కల్యాణ్ నయా ఫొటోషూట్ చాలా స్పెషల్

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ అభిమానులకు ఇచ్చిన మాట ప్రకారం ఓ వైపు ఏపీ డిప్యూటీ సీఎంగా విధులు నిర్వర్తిస్తూనే.. మరోవైపు సినిమాల షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నాడు. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి జ్యోతి కృష్ణ డైరెక్షన్‌లో వస్తున్న పీరియాడిక్ డ్రామా హరి హర వీరమల్లు రాజకీయపరమైన బిజీ షెడ్యూల్ మధ్య లాంగ్ టైం పెండింగ్ వర్క్ కోసం కొన్ని గంటలు.. అంటూ సోషల్ మీడియా ద్వారా ఫొటోషూట్‌లో పాల్గొన్న విషయాన్ని షేర్ చేశాడు పవన్ కల్యాణ్. ఇప్పటిదాకా చేసిన వాటి కంటే ఈ ఫొటోషూట్ చాలా ప్రత్యేకం. ఎందుకంటే తాజా షూట్ కోసం భారతీయ తొలి ఫొటోమెట్రిక్ 3 డీ స్కానింగ్ టెక్నాలజీ వినియోగించారు. షూట్‌కు ముందు ఓ సెల్ఫీ కూడా దిగాడు పవన్ కల్యాణ్. రౌండప్ చేసిన లైట్లు, కెమెరాల మధ్య మీసం మెలేస్తున్న హరిహరవీరమల్లు విజువల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. పవన్ కల్యాణ్ త్వరలోనే కొత్త షెడ్యూల్‌లో పాల్గొనబోతున్నాడు.ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి లెజెండరీ




మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# ఇళయరాజాతో రజినీకాంత్.. జైలర్ 2 వర్క్‌మోడ్




తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి కోలీవుడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ చేయబోతున్న సీక్వెల్ ప్రాజెక్ట్ జైలర్ 2 ఇప్పటికే కూలీ షూటింగ్‌లో బిజీగా ఉన్న తలైవా ఇక జైలర్ 2 చిత్రీకరణలో కూడా పాల్గొనబోతున్నాడు. తలైవా పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 12న జైలర్ 2 ప్రోమో రాబోతుందని తెలిసిందే.

ఈ నేపథ్యంలో రజినీకాంత్ ఇళయరాజాతో కలిసి దిగిన ఫొటో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తలైవా ప్రోమో షూట్ కోసం ఈవీపీ ఫిలిం సిటీకి వెళ్తుండగా ఈ ఫొటో దిగారు. బర్త్ డేన కూలీ న్యూ లుక్ పోస్టర్ కూడా విడుదల చేసేందుకు రెడీ అవుతున్నట్టు ఇన్‌సైడ్ టాక్.

జైలర్ 2 స్క్రిప్ట్ వర్క్ పూర్తయిందని నెల్సన్ దిలీప్ కుమార్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చాడు. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి , మోహన్ లాల్,రావాల్సి ఉంది.

# కొండగట్టు అంజన్న సన్నిధిలో మెగా హీరో వరుణ్ తేజ్

కొండగట్టు అంజన్న ఆలయాన్ని మెగా హీరో వరుణ్ తేజ్ సందర్శించారు. మంగళవారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న వరుణ్ తేజ్‌కు అర్చకులు, అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో వరుణ్ తేజ్ ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంజన్నను దర్శించుకోవడం ఆనందంగా ఉందని వరుణ్ తేజ్ తెలిపారు.కాగా, వరుణ్ తేజ్ కాంపౌండ్ నుంచి పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన చిత్రం



మట్కా (%మీఫ్‌స్ఖు%). పలాస 1978 ఫేం డైరెక్టర్ కరుణకుమార్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటించారు. తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో భారీ అంచనాల మధ్య నవంబర్ 14న గ్రాండ్‌గా రిలీజైన ఈ చిత్రం డిజాస్టర్‌గా నిలిచింది. వరుణ్ తేజ్ పర్‌ఫార్మెన్స్ పరంగా అదరగొట్టినా.. కథనం బెడిసి కొట్టడంతో బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. థియేటర్స్‌లోకి వచ్చి నెలరోజులు కూడా కాకుండానే ఓటీటీ రిలీజ్‌కు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా డిసెంబర్ 05 స్ట్రీమింగ్ కానుంది.

# ఐదేళ్ల నుంచి ఒకే హీరోయిన్ : పుష్ప 2 ది రూల్ ఈవెంట్‌లో అల్లు అర్జున్



టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ డైరెక్టర్ సుకుమార్ కాంపౌండ్ నుంచి వస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ ఏర్పాటు చేశారు మేకర్స్.ఈవెంట్‌లో అల్లు అర్జున్ శ్రీవల్లిగా నటించిన రష్మిక మందన్నా గురించి మాట్లాడిన మాటలు నెట్టింట రౌండప్ చేస్తున్నాయి. ఈ సినిమా గురించి చెప్పాలంటే శ్రీవల్లి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిందే. గత ఐదేళ్ల నుంచి నేను పనిచేస్తున్న ఒకే ఒక హీరోయిన్ రష్మిక మందన్నా. నాకు ఈ అమ్మాయి తప్ప వేరే హీరోయిన్‌తో పనిచేసే అవకాశం లేకుండా పోయింది. అమ్మాయిలకు ప్రాముఖ్యత ఇవ్వడం చాలా ముఖ్యం.. మీతో ఓ విషయం చెప్పాలనుకుంటున్నా. రెండు రోజులు పీలింగ్స్ సాంగ్ షూట్ చేస్తున్నాం. మీరు నమ్మరు. దాదాపు రాత్రి 2 గంటలకు ప్యాకప్ అయితే.. మళ్లీ ఉదయాన్ని 8 గంటలకు సెట్‌కు రావాలి. నేనన్నా 8:50కి సెట్స్‌కు వచ్చా.. కానీ రష్మిక మాత్రం 8:30 గంటలకే సెట్‌కు వచ్చేసింది.రెండు రోజులు కంటిన్యూగా షూట్ చేస్తే.. మూడో రోజు చెన్నై ఫంక్షన్‌లో ఆగి చూసినప్పుడు తన కండ్లంతా ఎర్రగా అయి పడుకోలేదు. వ్యక్తిగతంగా ఫీలయితే తప్ప ఏ ప్రొఫెషనల్ కూడా డే అండ్ నైట్ అంతలా కష్టపడరు. సినిమా కోసం రష్మిక ఐదేళ్లు పడ్డ కష్టం ఒక ఎత్తు.. చివరి 30 రోజులు మరొక ఎత్తు.

# పుష్ప-2 సినిమా టికెట్ల ధరల పెంపుపై హైకోర్టులో విచారణ.. కీలక వ్యాఖ్యలు చేసిన న్యాయమూర్తి..!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ కాంబోలో వస్తున్న మూవీ పుష్ప-2. ఈ నెల 5న విడుదల కానున్నది. ఈ క్రమంలో సినిమా టికెట్ల ధరలను నిర్మాతలు భారీగా పెంచారు. పుష్ప-2 మూవీ సినిమా టికెట్ల ధరల పెంపును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలవగా.. న్యాయస్థానం విచారణ జరిపింది. బెనిఫిట్ షో పేరుతో ఒక్కో టికెట్‌కు రూ.800 వసూలు చేస్తున్నారన్న పిటిషనర్ కోర్టుకు తెలిపారు. మొదటి 15 రోజులు సైతం అధికంగా ధరలు వసూలు చేస్తున్నారన్నారు. అయితే, భారీ బడ్జెట్ వల్ల టికెట్ ధరలు పెంచాల్సి వచ్చిందన్న నిర్మాత తరఫు లాయ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వమే ధరల పెంపునకు అనుమతించింది కదా? అని పిటిషనర్‌ను న్యాయమూర్తి ప్రశ్నించారు. టికెట్ల రేట్ల పెంపుతో అభిమానులపై భారం పడుతుందన్న పిటిషనర్ తరఫు న్యాయవాది.. పెంచిన రేట్లను ఛారిటీలకు, సీఎం, పీఎం సహాయ నిధికి వెళ్లట్లేదన్నారు.పెంచిన రేట్లతో నిర్మాత లబ్ధి పొందుతున్నాడని పిటిషనర్ పేర్కొన్నారు. థియేటర్లలో టికెట్ ధరల కంటే తినుబండారాలు అధికంగా విక్రయిస్తున్నారనరి న్యాయమూర్తి పేర్కొన్నారు. పాప్‌కార్న్, నీళ్లు బాటిళ్లనే అధిక ధరలకు విక్రయిస్తున్నారని న్యాయమూర్తి గుర్తు చేశారు. బెనిఫిట్ షో, అభిమాన సంఘాలకేనన్న నిర్మాతల తరఫు న్యాయవాది.. అభిమాన సంఘాలకు రేట్లు పెంచినట్లుగా వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కోరిన నిర్మాత తరఫు న్యాయవాది కోరారు.

# శివాజీ మహారాజ్‌గా కాంతార హీరో.. రిషబ్ శెట్టి స్టన్నింగ్ లుక్ వైరల్




కాంతార సినిమాతో కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు హీరో రిషబ్ శెట్టి ఈ స్టార్ యాక్టర్ ఇప్పటికే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో జై హనుమాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో క్రేజీ బయోపిక్‌తో అందరినీ సర్‌ప్రైజ్ చేస్తున్నాడు. రిషబ్ శెట్టి నటిస్తోన్న బయోపిక్ శివాజీ మహారాజ్. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్.ఖడ్గం చేత బట్టిన శివాజీ మహారాజ్‌గా వీరత్వం ఉట్టిపడే లుక్‌లో క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు రిషబ్ శెట్టి. లెజెండరీ మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత కథ నేపథ్యంలో హిస్టారికల్ డ్రామాగా రాబోతున్న ఈ మూవీని సందీప్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నాడు. అంతేకాదు ఈ చిత్రాన్ని 2027 జనవరి 1న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఇది సినిమా కంటే ఎక్కువగా ఉండబోతుంది.అపారమైన అసమానతలను అధిగమించి.. మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి శాశ్వతమైన వారసత్వాన్ని సృష్టించిన యోధుడికి నివాళిగా వస్తోందని మేకర్స్ తెలియజేశారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలపై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861